తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam


25-2-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 25 పేజీలు: 8+4 వెల: 6.50














జార్ఖండ్ చత్రా జిల్లాలోని సిమారియా సమీపంలో కూలిపోయిన ఎయిర్ అంబులెన్స్ శిథిలాలను తొలగిస్తున్న సిబ్బంది

## గ్రూప్-1 వ్యవహారంలో సిఎస్‌పై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులు ఎందుకు అమలు చేయలేదంటూ ప్రశ్నించింది. బుధవారం 10గంటల 30నిమిషాలకు న్యాయస్థానానికి హాజరు కావాలని ఆదేశించింది. గ్రూప్-1 మూల్యాంకనకు సంబంధించిన కేసుపై ఏపీ హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది.ఈ వ్యవహారంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అలసత్వంపై అసహనం వ్యక్తం చేసింది.గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారించాలని వ్యాఖ్యానించింది.ఎవరైతే ఆ నోటిషికేషన్‌లో అర్హత సాధించి ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారో వారిని ప్రాధాన్యత లేని పోస్టులకు పంపాలని సీఎస్‌ను ఆదేశించింది.ఇప్పటి వరకు సీఎస్ ఆ ఆదేశాలను అమలు చేయకపోవడంపై హైకోర్టు ప్రశ్నించింది.ఇందుకు బదులు సీఎస్ స్వయంగా ఇవ్వాలని కోరింది

## ఇండియా - పోలండ్ పార్లమెంటరీ గ్రూప్‌లో ఏలూరు ఎంపి పి మహేష్

>> భారతదేశంతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తారు. భారత ప్రయోజనాలకు అనుగుణంగా వాణిజ్యం,సంస్కృతి, సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలపై చర్చలు చేపట్టి పరస్పర విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి, ఆ తర్వాత పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రపంచవ్యాప్త వ్యాప్తంగా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని, భారతదేశ జాతీయ ప్రయోజనాలను, విధానాన్ని వ్యక్తీకరించడానికి అప్పట్లో 33 దేశాల రాజధానులకు ఏడు పార్లమెంటరీ ప్రతినిధుల బృందాలను పంపారు. రాజకీయ పార్టీల సైద్ధాంతిక విభేదాలకు అతీతంగా, పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క వైఖరిని ఈ ప్రతినిధులు విజయవంతంగా తెలియజేశారు. ఈ చర్య మంచి ఫలితాలను ఇవ్వడంతో ప్రధాని నరేంద్ర మోదీ సూచనలతో 18వ లోక్‌సభ కాలానికి పూర్తి స్థాయిలో పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాలను ఏర్పాటు చేస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోమవారం కమిటీలను ప్రకటించారు. ఇందులో భాగంగా ఇండియా పోలాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యునిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను నామినేట్ చేశారు. అదే విధంగా క్యూబా బృందానికి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాల్దీవుల బృందానికి లావు కృష్ణ దేవరాయలు నాయకత్వం వహిస్తారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతపై గత నవంబర్ లో నార్వే లో పర్యటించిన భారత ఎంపీల బృందంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నార్వే పార్లమెంట్ తో పాటు, వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను సందర్శించి పరిశీలన చేసి వచ్చిన విషయం తెలిసిందే.

## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు 'ఫ్రీ'

>> మంత్రి మండలి సమావేశంలో పలు ప్రతిపాదనలపై సమగ్ర చర్చ అనంతరం విశాఖ, తిరుపతి, కాకినాడ, సత్యసాయి జిల్లా, చీరాల, రాజమహేంద్రవరంలో పర్యాటక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 55 అజెండా అంశాలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 160 మెగావాట్లు, 125 మెగావాట్లు ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

నెల్లూరు జిల్లా శ్రీనగరాజుపురంలో మహిళల కోసం కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల పునర్వ్యవస్థీకరణకు నిర్ణయం తీసుకున్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నియోనాటాలజీ విభాగానికి 3 బోధనా పోస్టులు సృష్టించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖలో 2,387 కోట్ల రూపాయల పెట్టుబడితో సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్ట్ ఫెసిలిటీ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులకు నిర్ణయం తీసుకున్నారు. సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్" పేరుతో కొత్త శాఖ ఏర్పాటుకు నిర్ణయించారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపారు. కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల ఖరారుపై కేంద్రానికి పంపే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చర్చల్లో మంత్రులు బాగా ప్రిపేర్ అయి మాట్లాడాలి: రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్న సీఎం చంద్రబాబు ఇలాంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ పునరావృతం కాకుండని స్పష్టం చేసారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రత్యర్థి పక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అసెంబ్లీ జరిగినన్ని రోజులు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 వరకూ ఒక్కో అంశంపై లఘు చర్చ చేపడదామని సీఎం సూచించారు. ఇందుకు తగ్గట్టుగా అంశాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అసెంబ్లీ వేదికగా ప్రజల్లోకి బాగా వెళ్లాలని చంద్రబాబు తేల్చి చెప్పారు. సందర్భాన్ని బట్టి తానూ, పవన్ కల్యాణ్ చర్చల్లో పాల్గొంటామని స్పష్టం చేశారు. శాఖల వారీ పద్దులపై జరిగే చర్చల్లో మంత్రులు బాగా ప్రిపేర్ అయి మాట్లాడాలని సీఎం తెలిపారు. మంత్రి సబ్జెక్ట్ మాట్లాడినప్పుడు అనుబంధంగా మాట్లాడేవారూ కంటెంట్ ప్రిపేర్ అయ్యేలా చూడాలని సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతిఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## పాక్సో కేసులో నిందితుడికి 20 యేళ్ల జైలుశిక్ష

**గుంటూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మైనర్ బాలికను మోసగించి అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో న్యాయస్థానం తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెళితే 2021వ సంవత్సరంలో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, పోలకంపాడు గ్రామానికి చెందిన బాధితురాలు బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఈ క్రమంలో ఆమెకు దగ్గర నివాసి, అదే పోలకంపాడు గ్రామానికి చెందిన ఆరోగ్యస్వామి అజయ్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేధించడంతో పాటు బలవంతంగా ఆమె మెడలో తాళి కట్టాడు.అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని ఆమె తన కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గుంటూరు మహిళా పోలీస్‌స్టేషన్ లో బాలికపై లైంగిక దాడి, బాల్య వివాహానికి సంబంధించి కేసు నమొదయ్యింది. అప్పటి మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రవికుమార్ కేసు దర్యాప్తు చేసి ఆధారాలను న్యాయస్థానానికి నివేదించారు. ప్రభుత్వ న్యాయవాది టి.దుర్గా ప్రసాద్ ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు.కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి మహమ్మద్ పర్వీన్ సుల్తానా బేగం నిందితుడిని దోషిగా తేల్చి శిక్షలు ఖరారు చేశారు. మహిళలు, చిన్నారుల రక్షణ,భద్రతకు గుంటూరు జిల్లా పోలీస్‌శాఖ విశేష కృషి చేస్తుందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమపై జరిగిన, జరుగుతున్న నేరాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## 'సుప్రీం'లో షాక్

>> విధించింది. చట్టం ముందు లొంగిపోయిన తర్వాతే నిబంధనల ప్రకారం సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ కేసు మూలాలు అంతర్జాతీయంగా విస్తరించాయని సుప్రీంకోర్టు గతంలోనే అనుమానం వ్యక్తం చేసింది. లిక్కర్ స్కామ్ ద్వారా అక్రమంగా ఆర్జించిన కోట్లాది రూపాయలను అవినాశ్ రెడ్డి ద్వారా రాజ్ కెసిరెడ్డి విదేశాల్లో దాచారనే ఆరోపణలపై ధర్మాసనం దృష్టిసారించింది. స్కామ్ వెలుగులోకి వచ్చినప్పటి నుంచి అవినాశ్ రెడ్డి శ్రీలంకలో తలదాచుకున్నట్లు దర్యాప్తులో తేలింది. సుప్రీంకోర్టులో బెయిల్ దక్కకపోవడంతో, ఇప్పుడు అవినాశ్ రెడ్డి లొంగిపోవడం మినహా మరో మార్గం లేదు. ఆయన లొంగిపోయిన తర్వాత జరిపే విచారణలో మరికొంత మంది రాజకీయ ప్రముఖుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

## వారం - వర్జ్యం

25-02-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
నవమి రా.2.41
రోహిణి మ.1.38
వర్జ్యం : సా.6.54-8.24
దు. ఉ.11.58-మ.12.45
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** గృహములోని ఖర్చులను తగ్గించు టకు చేసే యత్నములు అనుకూలించవు. మిత్రులను కలుస్తారు.శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** మీతో విభేదించిన సోదర, సోదరీ వర్గీయుల నుండి, సన్నిహితుల నుండి వినూత్న రీతిలో రాజీ యత్నములు వస్తాయి.

**మిథునం:** సంతానము మీ అభిప్రాయములతో ఏకీభవించడం మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. వాహనయోగం.

**కర్కాటకం :** ఇతరులు మీకు ఇచ్చిన మాటను నిలుపుకోరు. అవకాశవాదులుగా ప్రవర్తిస్తారు.ఆత్మీయుల నుండి శుభవార్తలు.

**సింహం:** మీ కార్యక్రమములకు, సంతానము యొక్క అభివృద్ధికి ఆటంకములను కల్పించే యత్నములు జరుగుతాయి.

**కన్య :** ముఖ్యముగా మీ ప్రతిష్ఠను దెబ్బతీసే యత్నములు అధికము కావచ్చును. ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది.

**తుల :** ప్రయోజనములు తాత్కాలికముగా మీ చేతికి అందకపోయినా ఉనికికి మాత్రం ముప్పు లేదు.నూతన విద్యావకాశాలు కలవు.

**వృశ్చికం:** శుభకార్యాలు పురోభివృద్ధి దిశలో ఉంటాయి. కోర్టు వివాదాలు వాయిదా పడుతాయి. శ్రేయోభిలాషులను కలుస్తారు.

**ధనుస్సు:** విద్యా వాణిజ్య రంగములో, ఆర్థిక విషయములలో ప్రోత్సాహకర వాతావరణము సమకూరుతుంది.

**మకరం:** విరాళములు, చందాలు, ఋణములు వీటి విషయములలో ఒత్తిడి రావచ్చు. కొనుగోళ్ల విషయంలో జాగ్రత్త.

**కుంభం:** సమాచారము తెలుసుకుంటారు. వత్తిడి వలన కొన్ని విషయాలు మరుపునకు లోనవుతాయి.శుభవార్తలు అందుకుంటారు.

**మీనం :** ఇ-మెయిల్స్‌లను సకాలంలో చూసుకోవడం మరువకండి. ఉన్నత ఉద్యోగ అవకాశం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మావోయిస్టులకు గట్టి దెబ్బ

>> సమస్యలపై పోరాటం చేస్తానని తెలపగా ప్ర జల కోసం నిరంతరం పనిచేస్తానని, అయితే మా వోయిజం ఎప్పటికీ అంతరించదని రాజిరెడ్డి వెల్లడించారు. తెలంగాణాలో మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతూనేవున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 31 మంది లొంగిపోగా తాజాగా నలుగురు అగ్రనేతలు లొంగిపోయారు. వీరిలో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ప్రచారం జరిగిన సెంట్రల్ మిలటరీ కమిషన్ అధినేత తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, ఊరఫ్ రమేష్, ఊరఫ్ సంజీవ్, ఊరప్ చేతన్ వున్నారు. మావోయిస్టు ఉద్యమంలో నాలుగున్నర దశాబ్దాలుగా వున్న దేవ్ జీ స్వగ్రామం జగిత్యాల జిల్లా కోరుట్ల. విద్యార్థి దశలో రాడికల్ విద్యార్థి విభాగంలో చేరిన దేవ్ జీ 1982లో పీపుల్స్ వార్‌లో చేరారు. 1984లో గణ పతి సూచనల మేరకు రాజిరెడ్డితో కలిసి సాయుధ దళంలో పనిచేసేందుకు దండకారణ్యంలో వెళ్లారు. 1984 నుంచి 1987 వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని సిరోంచా సాయుధ బలగం కమాండర్‌గా, 1987 నుంచి 1989 వరకు పెరిమిలి దళ కమాండర్‌గా పనిచేశాక గడ్చిరోలి డివిజనల్ కమిటీలో చేరారు . 1993 నుంచి 1995 వరకు అదే కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం స్పెషల్ జోనలఖ కమిటీ సభ్యుడుగా పదోన్నతి ఇచ్చి బండారా డివిజన్‌కు ఇంఛార్జిగా నియమించారు. 2001లో పార్టీ సెంట్రల్ మిలటరీ కమిషన్ సభ్యుడుగా నియమితులువగా 2017 వరకు అందులో కొనసా గి అనంతరం పోలిట్ బ్యూరో సభ్యుడుగా పదోన్నతి పొందారు. మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగిపోయాక కొంతకాలం అధికార ప్రతినిధిగా పని చేసి, అనంతరం మిలటరీ కమిషన్ అధిపతిగా ఎంపికయ్యారు. పార్టీ చీఫ్ నంబాల కేశవ రావు అలియాస్ బసవరాజ్ పోలీసు కాల్పుల్లో చనిపోయాక ఆ స్థానంలో దేవ్‌జీ ఎంపిక కావాల్సి వుండగా కేంద్ర కమిటీ సమావేశం జరగలేదు. దేవ్‌జీతో పాటు లొంగిపోయిన రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం మంథని స్వగ్రామం. ఐదు దశాబ్దాలకు పైగా మావోయిస్టు పార్టీ ఉద్యమంలో వున్న రాజిరెడ్డి 1971లో ఆర్‌ఎస్‌యులో చేరారు. ఈ క్రమంలో 1976లో అరెస్టు చేయగా ఏడాది తరువాత విడుదలై బొగ్గగనుల ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1981లో గడ్చిరోలి డివిజన్ కార్యద ర్శిగా, 1985లో అక్కడే పదోన్నతి పొందారు. 1987లో రాష్ట్ర కమిటీ సభ్యుడుగా పదోన్నతి ఇచ్చి అటవీ శాఖ కార్యదర్శిగా, దండకారణ్య కమిటీ కార్యదర్శిగా నియమించారు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడుగా దండకారణ్య కమిటీకి మార్గనిర్దేశకుడిగా నియమించారు. 2001లో సౌత్, వెస్ట్ రీజనల్ బ్యూరో అధిపతిగా, 2007లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడుగా 2010 నుంచి 2016 వరకు ఛత్తీస్‌ఘడ్, ఒడిషా స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా 2022లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధిపతిగా నియమించారు. బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ములుగు జిల్లా తాడ్వాయి స్వగ్రామం. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా వున్నారు. మూడున్నర దశాబ్దాలుగా పార్టీలో వున్న దామోదర్ 1991 నుంచి పార్టీలో చురుకైన కార్యకర్తగా వున్నారు. అనేక హోదాలో పనిచేశాక 2000లో ఏటూరు నాగారం డిప్యూటీ కమాండర్‌గా 2001లో కొత్తగూడెం, పాల్వంచ దళం కమాండర్‌గా, 2005లో ఏటూరు నాగారం, మహాదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా నియమించారు. ఆ తరువాత మరికొన్ని చోట్ల పని చేశాక 2019లో రాష్ట్ర కమిటీ ఇంఛార్జిగా నియమించారు. 2025లో పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించారు. నూనె నరసింహా రెడ్డి అలియాస్ గం గన్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఒకటవ బెటాలియన్ కమిటీ సభ్యుడుగా వున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన గంగన్న 1994 నుంచి పార్టీ లో అనేక హోదాలో పనిచేశారు. 2025 నుంచి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా వున్నారు. కాగా లొంగిపోయిన నలుగురు అగ్ర నేతలకు పున రావాసం కింద వున్న రివార్డులను డిజిపి శివధర్ రెడ్డి అందించారు. సందర్భంగా దేవ్‌జీ మాట్లాడుతూ అనారోగ్య కారణాల వల్ల తాను లొంగిపోయానని, అజ్ఞాత జీవితం వదిలి జనజీవన స్రవ తిలోకి వచ్చానని తెలిపారు. తన తదుపరి లక్ష్యం రాజకీయాల్లో రావవమేనని ఆయన తెలిపారు. ఆయనతో పాటు లొంగిపోయిన రాజిరెడ్డి మాట్లాడుతూ మావోయిజం ఎప్పటికీ అంతరించదని పేర్కొన్నారు.

**మిగిలిన వారు కూడా లొంగిపోవాలి: డిజిపి శివధర్ రెడ్డి**

మావోయిస్టులకి సాయుధ పోరాటానికి కాలం చెల్లిందని డిజిపి శివధర్‌రెడ్డి తెలిపారు.ఆపార్టీకి ప్రస్తుతం నాయకుడు అంటూ ఎవరూ లేరని అన్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజిపి మ హేష్ భగవత్, ఇంటెలిజెన్స్ అదనపు డిజి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నేపాల్‌లో మకాం?

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి (76) ఆచూకీ పోలీసులకు లభ్య మయ్యింది. ఆయన కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ నేపాల్‌లో తలదాచుకున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. గణపతి కోసం పోలీసులు చాలా కాలంగా గాలిస్తుండడం తెలిసిందే. అయితే ఆయన ఆచూకీఇప్పటివరకు లభించలేదు.మావోయిస్టు ఉద్యమం దేశ వ్యాప్తంగా వున్న సమయంలో ఆయన ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్ కోట అబూజ్ మడ్‌లో తలదాచుని వున్నట్లు పోలీసులకు సమాచారం వున్నా దీనిని ఎవరూ నిర్ధారించలేదు. అయితే మావోయిస్టుల ఏరివేతకు ఈ ఏడాది మార్చి నెలాఖరుకు డెడ్‌లైన్ విధించిన కేంద్రం ఆపరేషన్ కగార్ పేరిట వేల స ంఖ్యలో పారా మిలటరీ బలగాలను రంగంలో దించి ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలలో గాలిస్తుండడం తెలిసిందే. ఈ గాలింపు ఏడాదిగా సాగుతుండగా ఈ క్రమంలో వెయ్యి మందికి పైగా నక్సలైట్లు మరణించగా ఐదు వేల మందికి పైగా లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేతలు అనేక మ ంది వున్నారు. గణపతి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తుండగా నేపాల్‌లో అక్కడి మావోయిస్టుల కోట వున్న ఒక రహస్య ప్రాంతంలో సురక్షితంగా వున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై నేపాల్ సర్కారుకు కేంద్రం లేఖ రాయడంతో పాటు ఆ యన ఎక్కడ తలదాచుకున్నారనే దానిపై వివరాలు అందించినట్లు తెలిసింది.



గువహతిలో రాజ్ భవన్ ముందు 'ఛత్ర హుంకార్' పేరుతో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## కల్తీ కేటుగాడు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,పిబ్రవరి24,ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో కల్తీ పాలు సరఫరా చేసి ఐదుగురు మృతికి కారణమైన కల్తీ కేటుగాడిని మంగళవారం రాత్రి పోలీసుల అరెస్ట్ చేశారు రాజమహేంద్రంలోని చౌడేశ్వరి నగర్ స్వరూప నగర్ లో పలు కుటుంబాలకు కోరుకొండ మండలం లక్ష్మీ ్మపురం గ్రామానికి చెందిన అడపా గణేష్ కల్తీ పాలు సరఫరా చే సాడు ఈ నేపథ్యంలో కల్తీ పాలు సేవించి ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందగా మరో 15 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేసిన త్రీటౌన్ పోలీసులు కల్తీ ఘటనకు కా రకడుగా అడపా గణేష్ అని గుర్తించారు రాజమండ్రి త్రీటౌన్ సీఐ అప్పారావు నిందితుడిని అరెస్ట్ చేసి రాజమండ్రి కల్తీ కోర్టులో హాజరు పరిచారు.

## శ్రీకాకుళంలో డయేరియా..

>> రాత్రి కలెక్టర్, కమిషనర్ ఆ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిబ్బంది వెంటనే చెత్తను తొలగించారు. అలాగే ఆ ప్రాంతంలో ఓ వ్యక్తి తన ఇంటిలోనే వాటర్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నాడు. చెత్తా చెదారం కలిసిన నీటిని ఆ ఏరియాలో అందరికీ విక్రయిస్తున్నాడు. అతడి వద్ద కొనుగోలు చేసిన నీటిని తాగడం వల్లే అతిసారం ప్రబలిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నివారణకు పూర్తి స్థాయి చర్యలు : ఎమ్మెల్యే గొండు శంకర్**

శ్రీకాకుళం నగరంలోని గోల్కొండ రేవు, దమ్మల వీధి తదితర ప్రాంతాల్లో ఒక్కసారిగా అతిసార (డయేరియా) వ్యాధి ప్రబలడం పట్ల స్థానిక ఎమ్మెల్యేగా నేను పరిస్థితులను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాను. ఈ ఊహించని పరిణామంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికార యంత్రాంగానికి తక్షణ దిశానిర్దేశం చేశారు. మంత్రులిద్దరి మార్గదర్శకత్వంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగరపాలక సంస్థ కమిషనర్ కూర్మనాథ్‌తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అధికారులను అప్రమత్తం చేసి నివారణా చర్యలను వేగవంతం చేసినట్లు తెలిపారు.

**అతిసారంపై అప్రమత్తం... అందుబాటులో కంట్రోల్ రూమ్:**

నగరంలోని పలు వీధుల్లో అతిసారం ప్రబలిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.

## దోషులకు కఠిన శిక్షలు పడాల్సిందే

>> తన బాధ్యత నిర్వహణలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఈ వ్యవహారంలో తప్పు జరిగిందని ఒప్పుకుని బాధ్యులపై చర్య తీసుకుంటే సరిపోయేదని స్పష్టం చేశారు. అలాంటిది పాత టీటీడీ బోర్డును ఎందుకు వెనకేసుకొస్తున్నారంటూ పవన్ ప్రశ్నించారు.గత ప్రభుత్వాధినేత నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ తేల్చి చెప్పారు. తప్పు జరిగిందని ఒప్పుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చెబితే సరిపోయేదని వివరించారు. అసలు నెయ్యిలో కల్తీయే జరగలేదని వైఎస్సార్సీపీ నేతలు చెప్పడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు పథకం ప్రకారం కుట్ర జరిగిందని సిట్ ఇప్పటికే తేల్చిందని అన్నారు. నచ్చిన వారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకే గతంలో నిబంధనలను సడలించారని పేర్కొన్నారు. సుమారు 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో తయారయ్యాయని తేలిందని తెలియజేశారు. కల్తీ నెయ్యితో తయారైన లక్ష లడ్డూలు అయోధ్యకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే అసెంబ్లీ వేదికగా నిజానిజాలు అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఈ లఘు చర్చను ఏర్పాటు చేశామని తెలిపారు.టీటీడీ పాత బోర్డును వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగం ఉన్నట్టేకదా? అని డిప్యూటీ సీఎం వైఎస్సార్సీపీకి చురకలంటించారు. అంతేకాకుండా కల్తీ నెయ్యి కేసులో దోషులు ఎవరైనా సరే నిష్పక్షపాతంగా శిక్ష పడాల్సిందేనని పవన్ వివరించారు. కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు ఉన్నాయో ఆ పెరుమాళ్లకే తెలియాలని తెలియజేశారు.

**ఇది ధర్మానికి సంబంధించిన అంశం. క్షమించరాని మహాపాపం**

జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ ఇప్పటికే రిపోర్టు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. ఆ నెయ్యి నెయ్యే కాదని సీబీఐ స్పష్టంగా రిపోర్టులో చెప్పిందని గుర్తు చేశారు. ఇది ధర్మానికి సంబంధించిన అంశమని పవన్ అన్నారు. అయితే వెంకటేశ్వరుడికి కాకుండా వేరే ఏ మతానికో ఇది జరిగి ఉంటే దేశం గగ్గోలు అయ్యేదని పవన్ తెలిపారు. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి అని కొనియాడారు. ఒకవేళ వేరే మతాలకు గానీ ఇలా జరిగితే వైఎస్సార్సీపీ వాళ్లు మొన్నటిలా పటాలు తీసుకుని వచ్చేవారు కాదని పవన్ కల్యాణ్ చెప్పారు. ప్రతి హిందువు ధర్మ రక్షణకు బాధ్యత తీసుకోవాలని పవన్ పిలుపునిచ్చారు. మిగతా మతాలను చూసి హిందువులు నేర్చుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు.

## కల్తీ లడ్డూలు 20 కోట్లు

>> మా దృష్టికి వచ్చాక సిట్ వేయాలని ఆలోచించాంఅన్నారు.దానిపైనా ఛాలెంజ్ చేసి సుప్రీం కోర్టుకు వెళ్లారుఅన్నారుఇందులో రాజకీయ ప్రమేయం ఉండదకూదని సిట్ వేసి సీబీఐ ఆధ్వర్యంలో విచారణ చేయాలని కోర్టు చెప్పిందిఅన్నారు సుప్రీం కోర్టుకు కూడా వెళ్లింది వైసీపీ వాళ్లే. తప్పు చేసిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని సీబీఐ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. టీటీడీలో కొన్ని కరెక్షన్ చేయాలని చెప్పారు...ఆ నివేదికను కూడా టీటీడీకి పంపాంఅన్నారు.ఏకసభ్య కమిషన్‌పై మళ్లీ సుబ్రహ్మణ్యస్వామితో పిటిషన్ వేయించారు...దాన్ని కోర్టు కొట్టేసింది. అన్నారు.

2022లోనే కల్తీ అని తేలినప్పుడే చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదిఅన్నారు కానీ వాళ్ల చర్యలు తీసుకోలేదుఅన్నారు. మేం అధికారంలోకి వచ్చాక టీటీడీలో ప్రక్షాళన చర్యలు తీసుకున్నాంఅన్నారు.ఈవో నెయ్యి శాంపిల్స్ తీసుకుని పరీక్షలకు పంపారు. జులై 23, 2024లో ఎన్డీడీబీ రిపోర్టులో యానిమల్ ఫ్యాట్ ఉందని చెప్పారు.ఈ రిపోర్ట్ ఆధారంగానే నేను కల్తీ నెయ్యి విషయంపై మాట్లాడాను. కల్తీ జరిగిందని నివేదికలే చాలా క్లియరుగా చెప్పాయి. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. నాటి టీటీడీ బోర్డ్ ఛైర్మన్ పీఏ చిన్న అప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న 4.5 కోట్ల రూపాయల లంచం తీసుకున్నారని సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో స్పష్టం చేసారు.నకిలీ సర్టిఫికెట్లను సమర్పించి టెండర్లు దక్కించుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేశారు. కల్తీ నెయ్యికి తయారికి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు తేలింది.భగవంతుడి కోసం తయారు చేసే ప్రసాదాన్ని పూర్తి నాణ్యమైన పదార్థాలతోనే చేస్తాంఅలాంటిది శ్రీవారి ప్రసాదాన్ని కలుషితం చేసి ఘోర అపచారం చేశారుటీటీడీలోని సాంకేతిక నిపుణులకు కూడా ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీ నెయ్యికి గేట్లు తెరిచారు.. మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్ లాంటి ద్రమ్ములను, లంచాల వివరాలతో కూడిన డైరీని కూడా సిట్ స్వాధీనం చేసుకుంది.ఈ కుట్రకు పాల్పడిన నిందితులపై సిట్ అభియోగాలు కూడా మోపింది. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.తప్పు చేసిన వ్యక్తులు ఇప్పుడు బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. నెయ్యి కల్తీని, అవినీతి వ్యవహారం సిట్ దర్యాప్తులో నిగ్గతేలింది. ఏఆర్ డైరీ నుంచి ఈ కల్తీ నెయ్యి సరఫరా చేసినట్టు వెల్లడైంది రాజకీయ పునరావాసంగా టీటీడీని మార్చేశారు అన్నారు. 85 మంది సభ్యులతో టీటీడీ పాలక మండలి వేశారు.అన్నారు. హైకోర్టు తప్పు పట్టటంతో అప్పటి పాలకులు ఆ జీవోను వెనక్కు తీసుకుందిఅన్నారు.అలాగే పరకామణిలో చోరీ జరిగితే దానిని సెటిల్ చేసేందుకు ప్రయత్నం చేశారుఅన్నారు. రాజీ ప్రయత్నాలుతో పాటు ఆ చోరీని సమర్థించేలా చులకనగా మాట్లాడారు.


కెనరా బ్యాంక్ Canara Bank — Together Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695, ఇ-మెయిల్ : armvij@canarabank.com

### స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.16.03.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు ఆకట్టు ఋణభారాలు లేవు స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.16.03.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 16.03.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 16.03.2026, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
| --- | --- | --- | --- |
| ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ<br>మెస్సర్స్ గ్రీన్ రాయల్ అకాడమీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ & సైన్స్ (GRAPES)- రామచంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ (GRAPES కాలేజ్) వారు నిర్వహిస్తున్నారు, బకాయి మొత్తం : తేది.31.01.2026 నాటికి రూ.2,12,44,918.92 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | పశ్చిమగోదావరి జిల్లా, కొయ్యలగూడెం మండలం, పొంగుటూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 264/2 లోని 12100 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం (GRAPES కాలేజ్ భవనములు) యావత్తు ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 346.50 లక్షలు | రూ. 34.65 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.10.03.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb" , హెల్ప్ డెస్క్ : 7046612345/6354910172/8291220220/ 9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 23-02-2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
25-2-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 25 పేజీలు: 8+4 వెల: 6.50


గ్రూప్-1 వ్యవహారంలో సిఎస్‌పై హైకోర్టు ఆగ్రహం 2
లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దుతాం: మంత్రి నిమ్మల 6

# కల్తీ లడ్డూలు 20 కోట్లు

గత ప్రభుత్వంలో జరిగిన లడ్డూ కల్తీపై 'మహాపాపం' పేరిట అసెంబ్లీలో సిఎం చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

ఆలయాలపై దాడులను ప్రశ్నిస్తే వేధించిన గత ప్రభుత్వం

కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారు: సిఎం చంద్రబాబు



## వెంకటేశ్వర స్వామికి తీరని అపచారం

### సుబ్బారెడ్డి పిఎ చిన్నప్పన్న చేతి వాటం రూ. 4.5 కోట్లు

### టిటిడిని రాజకీయ పునరావాసంగా మార్చారు..

**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని అన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసన సభలో నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడుతూ "మహాపాపం" పేరిట గత ప్రభుత్వం లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరికి ఏ బాధవచ్చినా వేంకటేశ్వర స్వామిని మొక్కుకుని ఆయనతో చెప్పుకుంటాం. 201924 మధ్య చాలా సార్లు వేంకటేశ్వర స్వామికి జరిగిన అపచారం పట్ల ఆవేదన చెందాం అన్నారు. ఈ ఘటనపై బాధపడ్డాం..ఎన్నో ఆందోళనలు కూడా చేశామని అన్నారు. వేంకటేశ్వరస్వామికి అన్యాయం జరుగుతోంది, దేవాలయాలపై దాడులు జురుగునత్నాయని పోరాడితే కేసులు పెట్టి వేధించారని అన్నారు. అందులో నేనూ బాధితున్నేఅన్నారు. రామతీర్థంలో రాముడి తల నరికారని అక్కడికి వెళ్తే నాపైనా కేసుల పెట్టారని అన్నారు. నేను సీఎం అయ్యాక మొదటి సంతకం ప్రిన్సిపల్ సెక్రటరీ నియామకం కోసం..రెండోది టీటీడీ ఈవో నియామక దస్త్రంపై చేశానని అన్నారు. నాకు నెయ్యి అంశంపై ఎన్డీడీబీ రిపోర్టు నుంచి వచ్చినదాన్ని బట్టే ఎన్డీయే సమావేశంలో నేను చెప్పానని తెలిపారు. 45 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నాను. నేను ఎప్పుడూ వేంకటేశ్వరస్వామి మా ఇంటి దైవంగాచూస్తా. ఏ కష్టం, బాధ వచ్చినా ఆయన్ను తలుచుకుని ముందుకెళ్లడం తప్ప మరో మార్గం లేదన్నారు. ప్రతి రోజూ రెండు నిమిషాలు వేంకటేశ్వరస్వామిని తలచుకుని మంచి పని చేయడానికి ఆశీర్వాదం ఇవ్వండని కోరుకుంటాను, అదే నా శక్తి అని అన్నారు. నాపై 23 క్లేమోర్ మైన్స్ బ్లాస్ట్ చేస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా క్యూలో వెళ్లే దర్శించుకున్నాఅన్నారు. ఆయన సేవలో ఉంటే రాష్ట్రానికి, మనకు మంచి జరుగుతందని అన్నారు. బ్రిటిష్ వాళ్లు పాలించే రోజుల్లో కూడా వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లలేదుఅన్నారు కానీ గత పాలనలో వారు ఏం చేశారో చూస్తేబాధ, ఆవేదన కలుగుతాయని అన్నారు. ఒక కుట్ర ప్రకారమే సిండికేట్ గా ఏర్పడి కల్తీ నెయ్యి కుట్ర చేశారుఅన్నారు 59.71 లక్షల కల్తీ నెయ్యి సరఫరా చేశారు. ఇందుకు రూ.234కోట్ల ఖర్చు చేశారు. ల్యాబ్‌ల కన్నుగప్పి టెండర్లు దక్కించుకున్నారఇ అన్నారు. 20.01కోట్ల లడ్డులు కల్తీ నెయ్యితో చేసి విక్రయించారని అన్నారు. ఈ అంశం >>2

## దోషులకు కఠిన శిక్షలు పడాల్సిందే

గత ప్రభుత్వాధినేత నియమించిన బోర్డు హయాంలోనే అంతా జరిగింది..

### ఆలయాల పరిరక్షణకు సనాతన బోర్డు ఉండాలి: డి.సిఎం పవన్



**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్షపడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ రోజు అసెంబ్లీలో లఘు చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కల్యాణ్ దేవాలయాల పరిరక్షణకు సనాతన బోర్డు ఉండాలని తాను కొంతకాలంగా చెబుతున్నానని గుర్తు చేశారు. గత పాలకులు నెయ్యే లేకుండా రసాయనాల మిశ్రమాన్ని తిరుమలకు సరఫరా చేశారని అన్నారు. రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని వెల్లడించారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేతే ఈ కల్తీ చేశా డని నేను ఎక్కడా చెప్పలేదని పవన్ స్పష్టంచేశారు. కానీ అసలు లడ్డూలో కల్తీయే జరగలేదని వైఎస్సార్సీపీ నేతలు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అప్పటి టీటీడీ పాలక మండలి >>2



## ఇండియా - పోలండ్ పార్లమెంటరీ గ్రూప్‌లో ఏలూరు ఎంపి పి మహేష్

### 64 దేశాలకు పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాలు ప్రకటించిన లోక్‌సభ స్పీకర్

**విజయవాడ, ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇతర దేశాల పార్లమెంటు సభ్యులతో మెరుగైన సంబంధాలను ఏర్పరచుకునే లక్ష్యంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోమవారం 64 దేశాలకు పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాల (Parliamentary Friendship Groups)ను ప్రకటించారు. ఇందులో భాగంగా ఇండియా పోలాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యునిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను ఎంపిక చేశారు. భారత పార్లమెంటు సభ్యులు ఇతర దేశాల పార్లమెంటు సభ్యుల మధ్య వ్యక్తిగత సత్సంబంధాలను ప్రోత్సహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య శాంతి, సామరస్యం, మధ్యవర్తిత్వం, సహకారాన్ని నెలకొల్పడానికి కృషి చేసేందుకుగాను ఈ బృందాలను ఏర్పాటు చేశారు. ఎంపీలు తాము నామినేట్ చేయబడిన దేశ చట్టసభల సభ్యులతో నేరుగా మాట్లాడుతూ, అవసరమైన సందర్భాలలో పర్యటనలు చేస్తూ, >>2

## మావోయిస్టులకు గట్టి దెబ్బ

### అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, చొక్కారావు, నర్సింహా రెడ్డి లొంగుబాటు



మంగళవారం హైదరాబాద్‌లో డిజిపి ఎదుట లొంగిపోయిన దేవ్‌జీ, రాజిరెడ్డి, చొక్కారావు, నర్సింహా రెడ్డి తదితరులు

### గణపతి సహా లొంగు'బాట'లో మరికొందరు?

### ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామాలు

### దాదాపు ఉనికిని కోల్పోయిన మావోయిస్టు పార్టీ

### రాజకీయాల్లోకి వస్తా: దేవ్‌జీ.. మావోయిజం అంతరించదు: రాజిరెడ్డి

### మిగిలిన అతికొద్ది మంది కూడా లొంగిపోవాలి: తెలంగాణ డిజిపి శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ అగ్రనేతలు తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, (62), మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం (76), బడె చొక్కారావు అలియాస్ దామోదర్ (47), నూనె నర్సింహారెడ్డి (62) అలియాస్ గంగన్నలు మంగళవారం డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వారంరోజులుగా వీరు లొంగిపోతున్నట్లు వస్తున్న వార్తలను నిజం చేస్తూ బంజా రాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో నలుగురి లొంగుబాటు కార్యక్రమాన్ని పోలీసుశాఖ ఘనంగా నిర్వహించింది. కాగా వారం రోజుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన మరికొందరు అగ్రనేతలు లొంగిపోనున్నట్లు తెలిసింది. వీరిలో పార్టీ అగ్రనేత ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గ ణపతి కూడా వున్నారని ప్రచారం జరుగుతోంది. కాగా మావో యిస్టు పార్టీకి చెందిన నలుగురు అగ్రనేతల లొంగుబాటుపై డిజిపి శివధర్ రెడ్డి మాట్లా డుతూ నక్సలిజానికి కాలం చెల్లిందని, అజ్ఞాతంలో వున్న వారు వెంటనే లొంగిపోవడం మంచిదని, పార్టీ అగ్రనేత గణపతి కూడా లొంగిపోతే మంచిదని అన్నారు.లొంగిపోయిన సందర్భంగా దేవ్‌జీ మాట్లాడుతూ తాను రాజకీయాల్లో వస్తానని, ప్రజా >>2

గణపతి నేపాల్‌లో మకాం? 2



## అవినాశ్ రెడ్డికి 'సుప్రీం'లో షాక్

### లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ.ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ 7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది.. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. చట్టం నుంచి తప్పించుకుని విదేశాల్లో తలదాచుకున్నా ప్రయోజనం లేదని, తక్షణమే విచారణకు సహకరించాలని కోర్టు స్పష్టం చేసింది. ఈరోజు జరిగిన విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ముప్పిడి అవినాశ్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పడమే కాకుండా, ఈ నెల 26వ తేదీ లోపు సంబంధిత విచారణాధికారి ముందు స్వయంగా హాజరై లొంగిపోవాలని డెడ్ లైన్ >>2

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 యేళ్ల జైలుశిక్ష 2

## శ్రీకాకుళంలో డయేరియా..

### ఒకరు మృతి

### కలుషిత నీరే కారణం?

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళంలోని దమ్మలవీధి, గోల్కొండరేవు రోడ్డు, మంగువారితోట, కాకివీధి, తదితర ప్రాంతాల్లో సోమవారం ఒక్కరోజే 30కి పైగా డయేరియా కేసులు నమోదయ్యాయి. స్థానికంగా ఉన్న వైద్యులు వండాన శిమ్మన్న చాలా మందికి హుటాహుటిన ప్రథమ చికిత్స అందించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో సోమవారం సాయంత్రం కలెక్టర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు అతిసారం ప్రబలిన ప్రాంతంలో పర్యటించారు. అక్కడ అస్థవ్యస్థంగా ఉన్న పారిశుద్ధ్యాన్ని ఆగమేఘాల మీద చక్కదిద్దారు. ట్యాంకర్లతో మంచినీటిని రప్పించి వాటినే తాగాలని సూచించారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో అతిసారం ప్రబలిన నేపథ్యంలో మంగువారితోటకు చెందిన వ్యక్తి (42) అతిసారంతో రిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం కన్నుమూశాడు. అతిసారం ప్రబలిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అత్యంత అధ్వాన్నంగా ఉంది. ముఖ్యంగా గోల్కొండరేవు ప్రాంతంలో ప్రధాన రహదారిపైనే చెత్త నిత్యం కనిపిస్తూ ఉంటుంది. స్థానికులు చాలాసార్లు దీనిపై అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. సోమవారం >>2



మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలిసమావేశం

## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు 'ఫ్రీ'

### మంత్రులు స్పష్టమైన సమాచారంతో రండి

### కేబినెట్ భేటీలో 54 అంశాలపై చర్చ, ఆమోదం

### విశాఖ, తిరుపతి, కాకినాడ, చీరాల, రాజమండ్రి, సత్యసాయి జిల్లాల్లో పర్యాటక ప్రాజెక్టులు

### మార్చి సామాజిక పెన్షన్లు ఈ నెలఖరులోగా పంపిణి

**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అసెంబ్లీలో జరిగే చర్చల్లో మంత్రులు స్పష్టమైన సమాచారంతో పాల్గొనాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు.ప్రత్యర్థి పక్షం అసత్యాలు ప్రచారం చేస్తోందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు..ఆయన అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో 54దాకా అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు.ఈ సందర్భంగా ప్రత్యర్ధి రాజకీయ పార్టీ వ్యవహార సరళి,అసత్య ప్రచారాలను బలీయంగా తిప్పికొట్టాలన్నారు. సభకురాకున్నా మండలిలో ప్రత్యర్థిపక్షానికి తగినరీతిలో బదులు ఇవ్వాలన్నారు. >>2

## కష్టాలు వింటూ.. ఊరడిస్తూ!

### పులివెందుల క్యాంప్ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలతో జగన్ మమేకం



మంగళవారం పులివెందులలో అభిమానులకు అభివాదం చేస్తున్న జగన్

**పులివెందుల ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు చేరుకున్నారు. పులివెందుల చేరుకున్న ఆయన భాకరాపురం క్యాంపు కార్యాలయంలో తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ మమేకం అయ్యారు. ప్రధానంగా కార్యకర్తల కష్టసుఖాలు అడుగుతూ కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు, మంచి రోజులు ముందున్నాయని, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని ధైర్యమిచ్చారు. టీడీపీ నేతల అరాచకాలతో ఇబ్బందులు పడిన బాధితుల వెతలు వింటూ నేనున్నానని మీకేం కాదని భరోసా ఇచ్చారు. ప్రధానంగా కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ కష్టాలు అడిగి తెలుసుకు న్నారు. కొన్నింటికి సంబం ధించి ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డితో మాట్లాడి పరిష్కారం చూపాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వైయస్ జగన్ గుర్తు చేశారు. టీడీపీ కూటమి సర్కార్ ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, సమస్యల పరిష్కారం కోసం వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. తెలిసిన ప్రతి ఒక్క కార్యకర్తను పేరు పేరునా పలకరించడమే కాకుండా కష్ట, సుఖాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేనున్నానని ఏదైనా సమస్యలున్నా పార్టీ అండగా ఉంటుందని వివరించారు. కొంతమంది యువత ఆయనను అభిమానంగా వచ్చి కలుసుకున్నారు.

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# 'మాఫియా'కు చావుదెబ్బ


చెడునడత కలవారికి స్థానం లేదు. కాస్త ఆలస్యంగానైనా మానవ సమాజంలో ఈ విషయం ధృవపడే సత్యం. కానీ ఉత్తర అమెరికాలోని 'మెక్సికో'లో మాదక ద్రవ్య వ్యాపారం. పేరు పడిన ఎల్‌మెంచో ఆదివారం మెక్సికో సైన్యం చేతిలో హతమయ్యాడు. అమెరికాకు, మెక్సికోకు అతను 'మోస్ట్ వాంటెడ్ క్రిమినల్' అతన్ని పట్టుకుంటే 136 కోట్ల నజరానా ఉంది. కానీ అతని ప్రియురాలి వద్ద ఉన్న అతన్ని మెక్సికో పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. ప్రముఖ డ్రగ్స్ ముఠానేత నెమెసియో ఒసెగువెరా సర్వెంటెస్ ఎలియాస్ ఎల్‌మెంచోను చుట్టుముట్టారు. ఈ సందర్భంలో మెక్సికో అనుచరులు దాడులకు దిగి, 25 మంది నేషనల్ గార్డ్ సభ్యులను హత్యచేశారు. మెంచోను అతని స్వరాష్ట్రం హాలిస్కోతోని తపాల్పాలో మెక్సికో సైన్యం ఆదివారం నాడు భారీ ఆపరేషన్ చేపట్టి అదుపులోకి తీసుకుంది. ఆ సమయంలో అతడి అనుచరులు కాల్పులు జరుపగా సైన్యం ఎదురు కాల్పులకు దిగింది. దాదాపు 62 మంది డ్రగ్స్ ముఠా సభ్యులు హతమయ్యారు. అతను అంతర్జాతీయ నేరస్తుడైనా, పలు డ్రగ్స్ కేసుల్లో నిందితుడైనా మెక్సికోలోని పలు పట్టణాల్లో అతని అనుచరులు చేపట్టిన హింసాత్మకదాడులు కారణంగా మెక్సికో అట్టుడికిపోయింది. ఇలాంటి నేరస్తునికి కూడా ఇంత పెద్ద విస్తృత అనుచర వర్గం ఉందంటే విశేషమే. ఎల్‌మెంచోను పట్టుకోవడంలో మెక్సికో సైన్యానికి తాము కూడా నిఘా సహాయ హస్తమందించినందునే మెక్సికో ఆపరేషన్ సాధ్యమైందని అమెరికా గర్వంగా ప్రకటించింది. ఒక నేరస్తునికి అందున మాదక ద్రవ్య వ్యాపారికి ఇంత పెద్ద ఎత్తున నెట్‌వర్క్ ఉంటుందని నమ్మలేం. వ్యాపారానికి నెట్‌వర్క్ సహజమే. కానీ అతని హత్యను జీర్ణించుకోలేక తిరుగబడే భక్తులుంటారా! అనే భావన కలుగుతోంది. అతడి అనుచరులు వాహనాలను తగలబెట్టి విధ్వంసకాండకు శ్రీకారం చుట్టారు. ఆపై అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని భారత్‌తో సహా పలు దేశాలు మెక్సికోలో ఉన్న తమ పౌరులకు అడ్వైజరీ జారీ చేసి అప్రమత్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడ జీవిస్తున్నా తమ దేశ పౌరులు ఇతర ప్రాంతాల్లో ఇబ్బంది పడ్తున్నట్లుగా ఉంటే వారిని కుశలాలడిగి భద్రత కల్పించడం బాధ్యతగా తీసుకునే లక్షణం భారతదేశానిది. అందుకే ఎక్కడెక్కడ జీవనోపాధిలో ఉన్నా భారతదేశస్థులను అప్రమత్తం చేసారు. ఎల్‌మెంచ్ హతమయ్యాక మెక్సికోలో జరిగిన విధ్వంసకాండ ఇంతా అంతా కాదు. అంటే అతని మాదకద్రవ్య సామ్రాజ్యం ఆ ప్రాంతంలో ఎంతగా వేళ్లూనుకుందో తెలుసుకోవచ్చు. ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో ఇలాంటి ముఠాలున్నా వాటిని మట్టుబెట్టడం ఎంతో ముఖ్యం. కరుడుగట్టిన నేరగాడిగా తయారయ్యేందుకు ఎల్‌మెంచోకు ఎన్ని కారణాలున్నా అతనో నేర సామ్రాజ్యానికి అధిపతిగా ఉంది. మాదకద్రవ్య వ్యాపారంలో ప్రపంచాన్ని శాసిస్తున్నాడు. అదే అతను చేసిన తప్పిదం. మెక్సికో, వెనెజులా వంటిదేశాల్లో ఎంతగా మాదకద్రవ్య సంస్కృతి పెరిగిపోయిందో ఆ మధ్య అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ప్రపంచానికి చాటి చెప్పారు. 'న్యూ జనరేషన్‌కు కార్టెల్' అనే క్రిమినల్ సంస్థకు మెంచో 'డాన్'. అలాంటి వారిని ఇంతకాలం ప్రజల్లో ఉంచడమే మెక్సికో చేసిన తప్పిదమయి ఉండొచ్చు. లేదా అక్కడి పాలకులకన్నా మెంచో బలవంతుడై ఉండాలి. ఏమయినా తోటకూరనాడే మెంచో తోక కట్ చేసి ఉంటే తొండ ముదిరి ఊసరవెల్లి అయిందన్న చందాన అలా తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకుని ఉండేవాడు కాదు. 1980లో ఎల్‌మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అనుభవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరిపోయాడు. ఎల్‌మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీనపరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధికారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. సైర్యానికి చెందిన హెలికాప్టర్లపైనా దాడి చేసి కూల్చివేసిన ఉదంతాలున్నాయి. విచిత్రమేమిటంటే మాఫియా డాన్ మెంచోను హతం చేసింది తామంటే తామని అమెరికా, మెక్సికో దేశాలు వాదించుకుంటున్నాయి. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. గత ఫిబ్రవరిలో అమెరికా మెంచో సంస్థను విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. భారత కరెన్సీలో అతనిపై రూ. 136 కోట్ల రివార్డు కూడా ఉంది. అమెరికాలో డ్రగ్స్ సరఫరాలో శిక్ష అనుభవించిన మెంచోను మెక్సికోలో పోలీసు ఉద్యోగం ఇవ్వడమే వారి ఆలోచనారహిత విధానానికి కారణం. అదే అతడిని డాన్‌ను చేసింది.మెక్సికో ఆపరేషన్‌లో మెంచోతోపాటు అతని అనుచరులు మరో ఆరుగురు కూడా మరణించారు. మెంచో ప్రధానంగా ఫెంటానిల్, మెథా ఫెటమైన్,కొకైన్‌లను అక్రమ రవాణా చేస్తుంటాడు. అదీ అమెరికాకు కావడంతో ఆ దేశం కూడా ఇతన్ని నార్కో టెర్రరిస్ట్‌గా ప్రకటించి పట్టుకోవాలని ఎన్నోసార్లు ప్రయత్నించింది. చివరకు మెంచోకు చావు తప్పలేదు. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించకూడదన్న హితవు ఇందులోనే ఉంది.

ఎక్కువ,తక్కువలు, కులమత భేదాలు ఉండటం మానవజాతికి అవమానకరం.



మహాత్మాగాంధీ

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.



జాన్ స్టూవర్డ్ మిల్

# ప్రజావాక్కు



## చట్టం అందరికీ సమానమే!

చట్టం అందరికీ సమానమేనని రాజ్యాంగం చెపుతోంది. కానీ ఆచరణలో మాత్రం డబ్బున్నవాడికి ఒకరకంగానూ, డబ్బుల్లేనివాడికి ఒకరకంగా జరుగుతుందని ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఇల్లూ వాకిలి లేని ఒక పేదవాడు ప్రభుత్వ స్థలంలో ఒక చిన్నగుడిసె వేసుకుంటే, మరుక్షణమే బుల్‌డోజర్‌తో కూల్చివేసేఅధికారులు,దొంగబాబాలు కోట్లాది రూపాయలవిలువచేసే ప్రభుత్వభూములుఆక్రమించి ఆశ్రమాల పేరుతో మోసం చేస్తుంటే అధికారులు ఎందుకు గమ్మున ఉంటున్నారు? చెరొక న్యాయమని ఇక్కడనే కనిపిస్తుంది. ఇంకా ఎన్నాళ్లు ఇలా అధికారులు నాటకాలు ఆడతారు?బాబాలు స్వామీలు గడ్డాలు పెంచుకొని, కాషాయగుడ్డలువేసుకొని,ముఖంపై బూడిదపూసుకున్న వారిని ప్రశ్నిస్తే శాపంపెడతారని, అధికారులకు భయమా?

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## ప్రయాణ సమయంలో నిషేధ వస్తువులు

ఏపి రాష్ట్రంలో ఇటీవల ప్రైవేట్ ట్రావెల్ బస్సులు అనుసరిస్తున్న అనధికార వస్తువుల రవాణా విషయంలో జిల్లా రవాణా అధికారులు వాటిని తనిఖీలో చూసివారిపై కేసులురాసి అపరాధరుసుం లక్షల్లో వసూలుచేశారు. రవాణా నియమాలలో అది చట్ట విరుద్ధం కావున రుసుము చెల్లించారు. ఇదివారికి కట్టడి చేసేందుకు ప్రభుత్వ చర్య. గానీ కొన్నినెలల ముందు ట్రావెల్‌బస్ కాలినదుర్ఘటనలో కొన్ని వస్తువులు ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఘోర ప్రమాదం, మరణాలకు ఏదైనా వస్తువు ఇతర ఇబ్బందివల్ల యాంత్రికంగా అగ్నిని తద్వారా మనిషిప్రాణాన్ని తీస్తుంది. కావున ఈ నివేదికలు రాష్ట్రకమిషనర్,వారి మంత్రిత్వశాఖలకు నివేదిస్తే దానిపై తదుపరి ప్రత్యేక ఆదేశాలు పూర్తి కట్టడికి పరిష్కారం లభించగలదు.

- బొల్లోజు మేఘానాదం, విశాఖపట్నం

## గురుకులాలలో క్రమశిక్షణ

గురుకులాలలో ఇటీవల కాలంలో ప్రవేశపరీక్ష నిర్వహించడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల క్రమశిక్షణ, నైతిక విలువలు,క్రీడలు, ఆరోగ్యం,ఔటింగ్ సెలవులు వంటి విషయాల బాధ్యతలను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌లకు, ఫిజికల్ డైరెక్టర్ (పి.డి)లకు సైనిక్ స్కూల్‌లో రిటైర్ మిలిటరీ సిబ్బందికీ అప్పగించాలి.

- రాపాక రవీందర్, జనగాం

## పోస్టల్ శాఖ వింత నిబంధనలు

పోస్టల్ సేవింగ్స్,రిక్కరింగ్ వంటిఖాతాలేమైనా రద్దు చేసుకోవాలంటే మదుపరులను పోస్టల్ శాఖవారు కాలం చెల్లిన నిబంధనలతో ఇబ్బంది పెడుతున్నారు. ఖాతాదారులు తమ ఖాతా తెరిచేవేళ జీవితభాగస్వామినైనా పిల్లలైనా నామినీగా తెలుపుతారు. ఒకవేళ ఖాతా తెరిచిన వ్యక్తి మధ్యలో చనిపోతే ఆ డిపాజిట్ సొమ్ము నామినీకి చెల్లించాలి. సందేహం వస్తే మిగతా వారసుల నుండి అంగీకార పత్రంతీసుకోవాలి. వీటిల్లో అక్రమాలకు ఆస్కారంవుండదు. ఏమైనా తేడా వస్తే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. కానిచనిపోయిన వ్యక్తి నామినీకి డిపాజిట్ సొమ్ము చెల్లించకుండా, పోస్టల్ అధికారులు నామినీకి తెలిసిన ఇద్దరు వ్యక్తులు ఆధార్, పాన్ జిరాక్స్ కాపీలతో సంబంధిత పోస్టాఫీసుకి వచ్చి సంతకం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పనులుమానుకొని ఆఫీసులచుట్టూ తిరగాలంటేఎంతో ఇబ్బంది.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

నేటి భారతంలో తక్కువ డబ్బులతో అధిక డబ్బులు సంపాదించొచ్చు అనే ఆశతో ఆస్తులు పోగొట్టుకుంటున్న నిరు పేదవాళ్లు ఎందరో. అయినా మనగురించి, మనకు డబ్బుల అవసరం గురించి వాడికేందుకు అని ఆలోచించడు పేదవాడు ఎందుకో మరి. బెట్టింగ్‌ల పేరిట ఈ కేవైసీ అప్డేట్‌ల పేరిట రైతుల, పేదవాళ్ళ రక్తం నెత్తుటి చుక్కను మింగుతున్న సైబర్ నేరగాళ్లు ఎందరో. అందుకే సోదర ఎవరు మనకు డబ్బులు ఊరికే ఇవ్వరు అనేది ఆలోచించాలి. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్త వహిద్దం. పదిమందికి అవగాహన కల్పిద్దాం.

- మోటె శివకుమార్, హైదరాబాద్

## ఛార్జింగ్ పాయింట్లను నెలకొల్పాలి

భారతదేశం స్వచ్ఛమైన, సుస్థిరమైన, స్వయం సమృద్ధి కలిగిన రవాణా వ్యవస్థ వైపు తన ప్రయాణాన్ని అత్యంత దృఢంగా కొనసాగిస్తోంది.పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన దిగుమతుల భారాన్ని తగ్గించుకోవాలనే లక్ష్యంతో ఎలక్ట్రిక్ వాహనాల రంగాన్ని ప్రభుత్వం పెద్దపీటవేస్తోంది. అయితే,ఈరంగం ఆశించిన స్థాయిలో వృద్ధి చెందడానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న ఛార్జింగ్ పాయింట్ల కొరతను ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తున్నారు. ఛార్జింగ్ మౌలికసదుపాయాలు మెరుగుపడుతుండటంతో, సామాన్య ప్రజల్లో కూడా ఎలక్ట్రిక్ వాహనాలపై నమ్మకం గణనీయంగా పెరిగింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

# జనాభా సరే.. ఆర్థిక అభివృద్ధి సాధించామా?

***ఇప్పుడు జనాభా నియంత్రణ నుంచిజనాభా నినాదానికి మార్చుకుంటున్నారు. మతానికి బలం చేకూర్చేందుకు పిల్లలు అవసరమైతే కనాలనే చెబుతున్నారు. మరి ఆర్థిక బలం సంగతేంటి? జనాభా తగ్గితే అభివృద్ధికి మూలం అన్నారు. ఇప్పుడేమో జనాభా పెరగాలంటున్నారు. ఇప్పటివరకు ఆర్థిక బలమూలేదు, అభివృద్ధి లేదు. కేవలం మతోన్మాద బలమే సాధించినట్లా? ఇతర ముస్లిం, క్రైస్తవ దేశాల్లో సంతానోత్పత్తితో సమానంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే చర్యలు పాటించినాయి. ఎంత పెద్ద కుటుంబమైనా, ఎంత మంది పిల్లలు ఉన్నా ఆర్థికభరోసాను బాధ్యతగా తీసుకున్నాయే తప్పఎలాంటి కట్టడిచర్యలు తీసుకోలేదు. మరిమనదేశంలో జరుగుతున్నదేంటి? పిల్లలను కనాలని చెబుతున్న కేంద్రప్రభుత్వం ఆర్థిక బాగోగులకోసం ఏంచేస్తుంది.***



పట్ట హరిప్రసాద్

ఇటీవల ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మరో కొత్త నినాదాన్ని అందించారు. అదే ప్రతొక్కరూ ముగ్గురు పిల్లలు కనాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేశంలో కొన్ని నివేదికలు కూడా జనాభా విషయంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది అవస రమని స్పష్టం చేశాయి. దీని ఆధారంగా దేశాన్ని దృష్టిలో ఉంచుకొని చెబుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో సరిపడే జనాభా ఉండాలి, లేకుంటే దేశంలోని కాలానుగు ణంగా సమస్యలను ఎదుర్కోలేం, అందుకే ప్రతొక్కరూ ముగ్గురు మాత్రమే ఎక్కువ ఉండకూడదనేది అందరూ అంగీకరించాల్సిందేనని తెలిపారు. హిందూ సమాజాన్ని ఐక్యం చేసి సాధికారత కల్పించాలన్నారు. హిందూ కుటుం బాలు ముగ్గురు పిల్లలను కనాలి,అలాగే చొరబాటుదారులు, మతం మారినోళ్లను గుర్తించాలి, ఉద్యోగాల్లో ఉంటే వారిని బహిష్కరించాలి. ఇదే హిందూ సమాజానికి కీలక మందు. తగ్గుతున్న హిందూ జనాభాను చూస్తే ఆందోళనకరంగా ఉందని మోహన్ భగవత్ అన్నారు. ఇప్పటికే హిందూ కుటుంబాలు సగటు కంటే తక్కువగా సంతానోత్పత్తి ఉన్న సమాజాలు భవిష్యత్తులో నిర్వీర్యమవుతాయని, ప్రస్తుతం ముందున్న పరిష్కారం కొత్త జనరేషన్ కు ముగ్గురు పిల్లల అవగాహన కల్పించాల్సిందే, సృష్టిని ముందుకు తీసుకెళ్లడమే మన లక్ష్యం. పౌర సమాజమంతా ఒకే దేశం, ఒకే జన్మభూమిపై పట్టు బిగించాలి. కాలాను గుణంగా సనాతన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని దేశానికి ఆయన పిలుపునిచ్చారు. మన దేశ సాంప్రదాయం మహిళలకు గౌరవప్రదమైన స్థానం ఇస్తుంది, యావత్తు ప్రపంచంలోని సమస్యలకు పరిష్కార మార్గాలు మన దేశ నాగరికతలో ఉన్నాయి. అందుకోసం బలహీన వర్గాలకు మద్దతుగా నిలిచి సామాజిక సామరస్యాన్ని పెంపొందించాలని, పరోక్షంగా అమెరికా, చైనాలో కొన్ని శక్తులుదేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కెరీర్ అంటే కేవలం ఎక్కువ సంపాదించడం లేదా వినియోగించడం కాదు. ఇతరులను పంచుకోవడం, సేవ చేయడమనేది పిల్లలకు నేర్పించాలి. ముఖ్యంగా దేశానికి అన్నిటికంటే ఉన్నత విలువలు ఉన్న కుటుంబాలను అందించాలి. సమాజానికి వ్యక్తి కాదు, కుటుంబమే ప్రాథమిక యూనిట్ అని, సామాజిక ప్రవర్తన దానిలోనే రూపుదిద్దుకుంటుందని భగవత్ అన్నారు. 1990లో దేశ జనాభా విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో యావత్ దేశం ఆందోళనలో పడింది. అప్పట్లో జనాభా నియంత్రణ కోసం అందుబాటులో ఉన్న అవకాశాలన్నీ ఉపయోగించేశారు. ముగ్గురు వద్దు, ఇద్దరు ముద్దు అనే నినాదాన్ని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ఉద్యమంలా ప్రచారాలు చేశాయి. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే పథకాలు రావని, అనర్థంగా పరిగణించి కట్టడి చర్యలు తీసుకున్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు కూడా ఇద్దరు పిల్లల నిబంధన గ్రామ, పట్టణ అమలు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నిబంధనలతో చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. జనాభా పెరగడం వల్ల వచ్చే అనర్థాలను కళ్లకు గట్టినట్లు చెప్తూ ప్రచారం చేసేవారు. అయితే కాలం మారే కొద్దీ ఇద్దరు బిడ్డల నినాదం మరింత బలంగా మారి ఆర్థికఅవకాశాలకు తలొగ్గి ఒక్కరికే పరిమితమైన కుటుంబాలు పెరిగాయి. అధిక సంతానం వల్ల వారిని పోషించడంలో భారం, చదువు వ్యయం భరించలేమన్న భయం బాగా ఫలించింది.



కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. సరికొత్త నినాదం అమల్లోకి వచ్చింది. ఎక్కువ మందిని పిల్లలు ఉంటేనే జాతి నిర్వీర్యాన్ని అడ్డుకోగలమని ముందున్న లక్ష్యంగా మారింది. ఒకప్పుడు స్థానిక సంస్థలు, సర్పంచ్ ఎన్నికల్లోనూ ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులుగా ప్రకటించారు. సమాజంలో ఇద్దరు పిల్లలు నినాదాన్ని బలేపేతం చేసేందుకే ఆ నిబంధనను అనుచరించారు. తాజాగా మరిన పరిస్థితుల దృష్ట్యా నిబంధను కూడా ఎత్తివేసే పరిస్థితి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిబంధన ఎత్తివేయడంపై చర్చనీయంగా మారింది. మొన్నటి వరకు పాత నిబంధననే అమలులో ఉంచారు. కొత్త చట్టాన్ని రూపొందించినప్పుడు ప్రభుత్వాలు మార్చుకోలేదు. పలు రాజకీయ పక్షాలతో పాటు ప్రముఖులు నిబంధన ఎత్తివేయాలని కోరడంతో ఇద్దరు పిల్లల నిబంధనకు చెక్ పడింది. తెలంగాణలో ఆమోదానికి రాలేదు కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చంద్రబాబు పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉన్నా పోటీ చేసుకునేలా వెసులుబాటు కల్పించింది. మోహన్ భగవంత్ సంఘ్ సభలో ప్రకటించిన నినాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇప్పుడిప్పుడే చెబుతున్నది కాదు ఎంతో కాలం నుంచి జనాభా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, జనాభా పెరగాలని, చెప్పుకుంటూ వస్తున్నారు. అయితే అది ఒక వర్గానికి అనుసరించినదే. ఎన్నికల సమయంలో చంద్రబాబు కూడా ఇదేవిషయాన్ని నొక్కి చెప్పారు. అయితే ఒక బ్రహ్మచారి కుటుంబ విలువలు, భావనల కోసం చెప్పడం హాస్యాస్పదంగా ఉందనేది పలువురి ప్రముఖుల మాట. అన్ని మతాలను విమర్శించకుండా పిల్లలను కనాలని చెప్పడం వెనుక స్వార్థపూరితమైన లక్ష్యంకనబడుతోంది.ఎక్కువ మంది పిల్లలతో జిందగీని సాగించే వాళ్లకు తెలుస్తుంది నొప్పేంటోనని, సనాతన ధర్మాన్ని అడ్డు పెట్టుకొని స్వార్థ భావనలు ప్రచారం చేసిన వారికి కుటుంబ బతుకులంటే తెలియని బ్రహ్మచారులు, సాధువులు, మునులకు ఎలా తెలుస్తుంది?. ముందుగా ముగ్గురు పిల్లలను వర్గంలో ఎంతమంది కంటున్నారు, వాళ్లకు బతుకు భరోసా ఎలా ఉందో, జనాభా పెరగాలన్నే లక్ష్యానికి ఎంతమంది కట్టుబడి ఉన్నారో అనేది ఆచరణలో చూపించాలి. జనాభా రేటు తగ్గడమనేది నిరంతరంగా జరుగుతున్న ప్రక్రియనే. అయితే హిందూ సమాజం తగ్గుతోందనడం సరైనదికాదు. ఓట్ల కోసమే బలం మాటున భావనను ప్రదర్శిస్తున్నారనేది కనబడుతోంది. దేశంలో ముస్లిం, ఇతర మతాలు రాకముందు ఉన్న మతమేంటి? దానితో మనకు ఒరిగిందేమిటి? జనాభా పేరుతో హిందువులు తగ్గుతున్నారనేదే ముఖ్యమైన అంశం.ప్రస్తుతం హిందువుల మనుగడ పుట్టే పిల్లలపై ఆధారపడి ఉందనేది తెలుస్తుంది. మరోవర్గం ముస్లింలను అడ్డుకొనే శక్తి కోసమే పిల్లలు కనాలనేది కనబడుతోంది. హిందూ సమాజం నిర్వీర్యం అయితే ఏంజరుగుతుంది. ఇతర దేశాల్లోనూ మన దేశ సంతతివాళ్లు ఉన్నారు. మరి అక్కడ దేశ సంస్కృతులు పాటించకుండా ఉండలేరేమో కాదా? మన దేశంలో హిందు మాటున ఉన్న హింసాత్మక వ్యక్తుల మనుగడ కోసం నినాదాలను తీసుకొస్తున్నారు. దేశ ఆర్థిక బలం కోసం, మానవాభివృద్ధి పేరుతో సంతానోత్పత్తిని తగ్గించే చర్యలు కొనసాగుతున్నప్పుడూ జనాభాలో తగ్గుముఖంపడుతూనే వస్తోంది. అప్పటికి ఆర్థికబలమే నిజమైన నినాదం. మూలాలు అంటూ హిందు సమాజానికి పిలుపునిచ్చి ముందుకు తీసుకెళ్లారు. మరో పక్క ముస్లిం వర్గంలో మాత్రం పిల్లలు భవిష్యత్తు దేవుళ్లగా పరిగణించి ముందుకెళ్తున్నా వాళ్లనూ జనాభా సమతూకంలో ఉండాలని కట్టడి చర్యలకు గురి చేశారు. అయినా వాళ్లు పరోక్షంగా పిల్లల భవిష్యత్తేనే కొనసాగించారు.ఇప్పుడు జనాభా నియంత్రణ నుంచిజనాభా నినాదానికి మార్చుకుంటున్నారు. మతానికి బలం చేకూర్చేందుకు పిల్లలు అవసరమైతే కనాలనే చెబుతున్నారు.మరి ఆర్థిక బలం సంగతేంటి?జనాభా తగ్గితే అభివృద్ధికి మూలం అన్నారు. ఇప్పుడేమో జనాభా పెరగాలంటున్నారు. ఇప్పటివరకు ఆర్థిక బలమూలేదు, అభివృద్ధి లేదు. కేవలం మతోన్మాద బలమే సాధించినట్లా? ఇతర ముస్లిం, క్రైస్తవ దేశాల్లో సంతానోత్పత్తితో సమానంగా అభివృద్ధిని ముందుకుతీసుకెళ్లే చర్యలు పాటించినాయి.ఎంత పెద్ద కుటుంబమైనా, ఎంత మంది పిల్లలు ఉన్నా ఆర్థికభరోసాను బాధ్యతగా తీసుకున్నాయే తప్పఎలాంటి కట్టడిచర్యలు తీసుకోలేదు. మరిమనదేశంలో జరుగుతున్నదేంటి? పిల్లలను కనాలని చెబుతున్నకేంద్ర ప్రభుత్వం ఆర్థిక బాగోగుల కోసం ఏం చేస్తుంది. ●

# ఆరోగ్యాన్ని హరిస్తున్న కల్తీపాలు

ఈ. శ్రీనివాస్ రావు

పాలు ఆరోగ్యానికి పోషకాహారం. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాలు తాగుతుంటారు. టీ, కాఫీ, వంటల్లో ఇలా నిత్యం పాలను వాడుతూనే ఉంటాం. ఎముకల బలం కోసం చిన్నపిల్లలకు ఆ పాలను మరగించి ఇస్తాం. కానీ అదేపాలు ఈరోజు విషంగా మారుతున్నాయంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థం చేసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ పాలదందా ఒక చీకటి పరిశ్రమగా విస్తరించింది. డిమాండ్ పెరిగిన చోట దందా పుట్టడం కొత్తేమీ కాదు. కానీ ఆహారంలో, ముఖ్యంగా పాలలో కల్తీ చేయడం మానవత్వాన్ని మించి లాభం చూసే దురాశకు ఉదాహరణ. చిక్కదనం కోసం పామాయిల్, ఉప్పు, మాల్టో డెక్సిన్,వెన్నశాతం పెరిగిందని చూపించేందుకు యూరియా నిల్వకాలం పెంచేందుకు బోరిక్ యాసిడ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, క్లోరిన్, అమ్మోనియం సల్ఫేట్ ఇలా రసాయనాల మిశ్రమంతో కెమికల్ కాక్‌టెయిల్ తయారు చేసి పాల పేరుతో విక్రయిస్తున్నారు. 100 లీటర్ల పాలలో100 లీటర్ల నీరు కలిపి, తెల్లటి నురగ కోసం యూరియా వేయడం వంటి వార్తలు వినిపిస్తున్నాయి. ఇవి వదంతులు కావొచ్చు, వాస్తవాలు కావొచ్చు. కానీ ఇలాంటి సంఘటనలు వెలుగులోకి రావడం కూడా పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఇలాంటి కల్తీ పాలు తాగడం వల్ల వచ్చే ఆరోగ్యప్రమాదాలు భయానకమైనవి. మూత్రపిండాల పనితీరు దెబ్బతినడం, జీర్ణాశయ సమస్యలు, అతిసారం, అల్సర్లు, కొలెస్ట్రాల్ పెరుగుదల, దీర్ఘకాలంలో క్యాన్సర్ ముప్పు. ఇవి కేవలం వైద్యపుస్తకాలలో ఉండే పదాలు కాదు మన ఇళ్లలోకి చొరబడే వాస్తవాలు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల దెబ్బతినే ప్రమాదం మరింత ఆందోళనకరం. కల్తీపాల ఉత్పత్తుల్లో ఈకోలై, సాల్మనెల్లా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా, రోటా వైరస్ వంటి సూక్ష్మజీవులు పెరుగుతాయి. ఒక్కగ్లాసు పాలు ఆరోగ్యం ఇవ్వాల్సింది పోయి ఆసుపత్రి బెడ్‌కు చేర్చే పరిస్థితి రావడం దురదృష్టకరం. ఇక్కడ ప్రధాన ప్రశ్న నియంత్రణ వ్యవస్థ ఎక్కడ విఫలమవుతోంది? ఫుడ్ సేఫ్టీ




విభాగాలు, స్థానిక అధికారులు, పోలీసులు కల్తీ దందాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడప్పుడు దాడులు, అరెస్టులు, ట్యాంకుల స్వాధీనం వంటి వార్తలు వస్తున్నాయి. కానీ అవి తాత్కాలిక చర్యలుగానే మిగిలిపోతున్నాయా? కల్తీ మాఫియా కొత్త పేర్లు, కొత్త బ్రాండ్లు, కొత్త మార్గాలతో మళ్లీ పుట్టుకొస్తోంది. కేవలం జరిమానాలు సరిపోవు, కఠిన శిక్షలు, లైసెన్సుల రద్దు, నిరంతర తనిఖీలు, ప్రజలకు పారదర్శక సమాచారంఇవన్నీ సమాంతరంగా జరగాలి. ప్రజల బాధ్యత కూడా అంతే ముఖ్యమైనది. తక్కువ ధరకు ఎక్కువ లాభం అనేది అనుమానానికి కారణం కావాలి. వాసన, రుచి, మరిగించినప్పుడు ఏర్పడే పొర, నేలపై చుక్క వేసినప్పుడు కదలిక – ఇవి ప్రాథమిక పరీక్షలు మాత్రమే.కానీ శాస్త్రీయంగా పరీక్షించిన, నమ్మకమైన వనరుల నుంచి పాలు కొనడం ఉత్తమం.స్థానిక రైతుల నుంచి నేరుగా సరఫరా అయ్యే పాలు, విశ్వసనీయ డెయిరీలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్రాండ్లను మాత్రమే ఎంచుకోవడం అవసరం. అనుమానం ఉన్నపుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి కర్తవ్యం. కల్తీ పాలు కేవలం ఆర్థిక నేరం కాదు, ఇది నైతిక పతనం. సమాజం విశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కొల్లగొట్టే దురాగతం. పాలపై నమ్మకం కోల్పోతే అది కేవలం ఒక ఉత్పత్తిపై కాదు ఆహార వ్యవస్థపై, మార్కెట్‌పై, నియంత్రణ వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. అందుకే ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రభుత్వం కఠిన చట్టాలతో ముందుకు రావాలి. గ్రామస్థాయిలో పరీక్షా కేంద్రాలు, మొబైల్ టెస్టింగ్ యూనిట్లు, హాట్‌లైన్ నంబర్లు, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవి అమలు కావాలి. పాలు సరఫరా గొలుసును డిజిటల్‌గా ట్రాక్ చేయడం, ఉత్పత్తి నుంచి వినియోగదారుని దాకా పారదర్శక వ్యవస్థ తీసుకురావడం అవసరం. రైతులకు న్యాయమైన ధరలు అందిస్తే మధ్యవర్తుల దందా తగ్గుతుంది. పాలు పోషకాహారం కావాలి. విషం కాదు. ప్రతి ఇంటి గ్లాసులో ఆరోగ్యం నిండాలి – రసాయనాలు కాదు. కల్తీ పాల మాఫియాపై సమాజం, ప్రభుత్వం, వినియోగదారులు కలిసికట్టుగా పోరాడాలి. లేదంటే మన నిరక్ష్యం ప్రతి గ్లాసును మృత్యు సందేశంగా మార్చే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండటం మాత్రమే కాదు – చైతన్యంగా స్పందించడం సమాజ ధర్మం. ●

# భవిష్యత్తు తరగతి గదుల్లోనా, బడ్జెట్ అంకెల్లోనా?

తిప్పర్తి శ్రీనివాస్

దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే రూపుదిద్దుకుంటుంది అన్నది కేవలం భావోద్వేగ నినాదం కాదు, నిర్ధారిత సత్యం. కానీ ఆ సత్యాన్ని మన పాలక వ్యవస్థలు ఎంత వరకు గుర్తిస్తున్నాయో ప్రతి ఏటా ప్రవేశపెట్టే బడ్జెట్‌నే అద్దంలా చూపిస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం 53.47 లక్షల కోట్ల రూపాయలు. అయితే ఈ మహత్తర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన మొత్తం కేవలం 1,39,289 కోట్ల రూపాయలు మాత్రమే. శాతాల పరంగా ఇది దాదాపు 2.6 శాతం మాత్రమే. ఈ సంఖ్యలు చూస్తే దేశాభివృద్ధిలో విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత ఎంత పరిమితమో స్పష్టంగా అర్థమవుతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతి ప్రభుత్వం విద్యను జాతి నిర్మాణానికి పునాదిగా అభివర్ణిస్తూ వచ్చింది. కానీ ఆ మాటలకు ఆర్థిక ప్రాధాన్యత ఇచ్చే విషయంలో మాత్రం ప్రభుత్వాలు వరుసగా విఫలమవుతున్నాయి. ముఖ్యంగా 1964-66 మధ్యకాలంలో పనిచేసిన కొఠారి కమిషన్ దేశ విద్యావ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి, జాతీయ ఆదాయంలో కనీసం 6 శాతం విద్యకు కేటాయించాలి అని స్పష్టంగా సిఫారసు చేసింది. ఆ సిఫారసుకు దాదాపు అరవై ఏళ్ల గడిచినా, ఇప్పటికీ 3 శాతం దాటని కేటాయింపులు కొనసాగుతుండటం దేశ పాలనా వైఫల్యానికి నిదర్శనం. విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల అనేక మౌలిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా తరగతి గదులు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ వసతుల లేమి వంటి సమస్యలు విద్యా నాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. అనేక గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా తాగునీరు, మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఉండటంమనకు సిగ్గు కలిగించే వాస్తవం. ఉన్నత విద్య రంగంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. విశ్వవిద్యాలయాలు నిధుల కొరతతో పరిశోధన కార్యక్రమాలను కుదించుకుంటున్నాయి. అధ్యాపక నియామకాలు నిలిచిపోవడం, ప్రయోగశాలల అభివృద్ధి జరగకపోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే స్థితి మన విద్యాసంస్థలకు లేకుండాపోతోంది.



ఫలితంగా ప్రతిభావంతులైన యువత చదువు, ఉద్యోగాల కోసం విదేశాల వైపు వెళ్లడం పెరుగుతోంది. ఇది కేవలం వ్యక్తిగత నష్టమే కాదు, దేశ మేధోసంపత్తి కోల్పోయే పరిస్థితి. ప్రభుత్వం తరచూ నూతన విద్యా విధానం – 2020 గురించి గొప్పగా ప్రచారం చేస్తోంది. కానీ విధానాలు అమలు కావాలంటే మాటలు సరిపోవు, నిధులు కావాలి. బహుభాషా విద్య, ఉపాధ్యాయుల శిక్షణ, నూతన పాఠ్యాంశాలు, డిజిటల్ బోధన, పరిశోధన ప్రోత్సాహం ఇవన్నీ అమలు చేయాలంటే భారీ పెట్టుబడులు అవసరం. కానీ 2.6 శాతం బడ్జెట్ కేటాయింపుతో ఈ లక్ష్యాలన్నీ సాధిస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఇంకా విచారకరమైన విషయం ఏమిటంటే, విద్యను ఖర్చుగా చూడటం తప్ప పెట్టుబడిగా చూడని దృష్టికోణం ఇప్పటికీ పాలకుల్లో కొనసాగుతోంది. రహదారులు, వంతెనలు, భవనాలు అవసరమే. కానీ వాటిని నిర్మించి నిర్వహించేది చదువుకున్న, నైపుణ్యం కలిగిన పౌరులే అన్న సత్యాన్ని విస్మరించలేం. విద్యలో పెట్టుబడి పెట్టడమే దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధికి, సామాజిక సమానత్వానికి పునాది. విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోతే సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయి. పేద, వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన విద్య అందని పరిస్థితి కొనసాగితే నిరుద్యోగం, అసంతృప్తి, సామాజిక అశాంతి పెరిగే ప్రమాదం ఉంది. ఇవన్నీ ప్రజాస్వామ్యానికి, దేశ ఐక్యతకు ప్రమాదకర పరిణామాలను తెస్తాయి. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. దేశ అభివృద్ధికి విద్య ముఖ్యమైన పునాది. పేదరిక నిర్మూలనకు విద్య ఒక శక్తివంతమైన సాధనం. శాస్త్ర, సాంకేతిక, పరిశోధన రంగాల అభివృద్ధి.సమాన విద్యావకాశాలు అందరికీ కల్పించడం, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి 6శాతం నిధులు అవసరమని కొఠారి కమిషన్ భావించింది. కమిషన్ సూచించిన 6శాతం లక్ష్యం అసాధ్యమైనది కాదు.రాజకీయ సంకల్పం ఉంటే అది సాధ్యమే. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చే బడ్జెట్‌నే నిజమైన అభివృద్ధి బడ్జెట్‌గా పరిగణించాలి. లేకపోతే వికసిత భారత్ వంటి నినాదాలు కేవలం ప్రచార వాక్యాలుగానే మిగిలిపోతాయి. దేశభవిష్యత్తును అంధకారంలోకి నెట్టకుండా ఉండాలంటే, విద్యారంగానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని వెంటనే సరిచేయాలి. బడ్జెట్ పుస్తకాలలో మాత్రమే కాదు, తరగతి గదుల్లోనూ మార్పుకనిపించాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (నియమం 8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.
దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22660001088497, పఠాన్ మహబూబ్ బాషా, పటాన్ షేకున్ బీ | 29-ఏప్రిల్-25 8,57,252/- రూపాయలు ఎనిమిది లక్షల యాభై ఏడు వేల రెండు వందల యాభై రెండు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(రిజిస్ట్రేషన్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 2827/2019 తేదీ 27-09-2019 ప్రకారం) ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్ మరియు డాక్యుమెంట్ H.నెం. 10-2 ప్రకారం మొదటి అంతస్తు సర్వే నంబర్ 348-A వార్డ్ నెం. 10లో నిర్మించబడింది హుస్సేనపురం గ్రామం ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు సబ్-రిజిస్ట్రేషన్ కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా కింది వివరాలను కలిగి ఉంది. గ్రౌండ్ ఫ్లోర్, డాక్యుమెంట్ల ప్రకారం మొదటి అంతస్తు H-నెం. 10-2 సర్వే నంబర్ 348-A మొత్తం విస్తీర్ణం 50.91 చదరపు గజాలు. కొలతలు ఇంటి ఆస్తి (గ్రౌండ్ & మొదటి) కొలతలు. తూర్పు వైపు 19 1/2 అడుగులు. పశ్చిమ వైపు 19 1/2 అడుగులు. ఉత్తరం వైపు 23 1/2 అడుగులు. దక్షిణం వైపు 23 1/2 అడుగులు. మొత్తం వైశాల్యం ఎక. 50.91 చదరపు గజాలు. తూర్పు: రాస్తా, పడమర: రాస్తా, ఉత్తరం: కాశి లక్ష్మన్న ఇల్లు, దక్షిణం: రాస్తా

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002068246, కె. రమణమ్మ, కె. ధనుంజయ | 29 మార్చి-25 15,57,052/- రూపాయలు పదిహేను లక్షల యాభై ఏడు వేల యాభై రెండు మాత్రమే 26-మార్చి-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
H నెం 2-40 అసెస్‌మెంట్ నెం 217 సర్వే నెం 31 సల్కాపురం గ్రామం మరియు GP కల్లూరు మండలం కర్నూలు జిల్లా ఆం.ప్ర. 518467 కల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా కింది మొత్తం విస్తీర్ణం కలిగి ఉన్న 85.33 చదరపు గజాలు సర్వే నెం 31లో మరియు నిర్మాణ ప్రాంతం 768 చదరపు అడుగులు తూర్పు వైపున 16 అడుగులు పడమర వైపున 16 అడుగులు ఉత్తరం వైపున 48 అడుగులు దక్షిణం వైపున 48 అడుగులు తూర్పున: ఖాళీ స్థలం, పశ్చిమం: వెంకట రాముడు ఇల్లు, ఉత్తరం: కె నాగేంద్ర ఇల్లు, దక్షిణం: రోడ్డు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001479680, ముల్లా ఇమామ్ బాషా, ముల్లా షఖున్ బీ | 21-ఆగస్టు-24 5,75,820/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే 13-ఆగస్టు-24 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి నెం.8-85 (పాతది) 8-95 (కొత్తది) (అసెస్‌మెంట్ నెం. 1311), కొలత 38.33 చదరపు గజాలు, ఎస్ నం.642 పైకి, వార్డ్ నెం.8 వెల్దుర్తి గ్రామం & మండలం యొక్క కర్నూల్ జిల్లా ఎస్ఆర్ఓ డోన్ మరియు R.O కర్నూల్ తూర్పు: నాగ మల్లయ్య ఇల్లు, పశ్చిమం: సందు రాస్తా, ఉత్తరం: పబ్లిక్ రోడ్, దక్షిణం: ఖలీల్ ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000066326, చాకలి బద్రి, చాకలి లక్ష్మి | 27-ఆగస్టు-25 14,17,597/- రూ. పద్నాలుగు లక్షల పదిహేడు వేల ఐదు వందల తొంభై ఏడు మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
రిజిస్ట్రేషన్ సేల్ డీడ్, డాక్యుమెంట్ నం. 1633/2020. తేదీ. 07-03-2020 (ప్రకారం) కోడుమూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు జిల్లా, విస్తీర్ణం: 57.00 చదరపు గజాలు, వార్డ్ నం. 6, B.C. కాలనీ, కోడుమూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లా విస్తీర్ణంలో ఉన్న ఇంటి నం. 6-230/8 యొక్క మొత్తం అది అంతా. విస్తీర్ణం: 57 చదరపు అడుగులు. కోడుమూరులోని ఇ.నెం. 6-230/8, వార్డ్ నంబర్ 06 లోని (కొత్త నిర్మాణ ప్రాంతం (గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు: 912 అడుగులు తూర్పు: కె. నాగరాజు ఇల్లు, పశ్చిమం: రాస్తా & చాకలి మాదన్న ఇల్లు, ఉత్తరం: బి. గిడ్డయ్య ఇల్లు, దక్షిణం: నేసే పెద్దయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000983860, ఆర్. చంద్రన్న, రేవల్లె మార్తమ్మ | 06 ఆగస్టు-25 5,35,021/- రూపాయలు ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఇరవై ఒక్కటి మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్ డాక్యుమెంట్స్ ప్రకారం ఇ. నెం 3-54 కొత్త ఇ.నం. 3-201-2 సర్వే నంబర్ 80/2 లో నిర్మించబడిన ప్లాట్ నెం 8 వామసముద్రం గ్రామం తడకనపల్లి జీపీ కల్లూరు మండలం కర్నూలు జిల్లా AP 518218 కల్లూరు సబ్ రిజిస్ట్రేషన్. కల్లూరు కర్నూలు రిజిస్ట్రీ డిస్ట్రిక్ట్ కింది వివరాలను కలిగి ఉంది గ్రౌండ్ ఫ్లోర్ డాక్యుమెంట్ ప్రకారం ఇ.నెం 3-54 కొత్త ఇ.నెం 3-201-2 సర్వే నంబర్ 80/2 మొత్తం విస్తీర్ణం 145.2 చదరపు గజాలు తూర్పున రేపల్లె దానులు ఇంటి ప్లాట్ నెం 9 లో బోధించబడిన సుంకన్న ఇంటి పశ్చిమాన ఉన్న ఇల్లు, ఉత్తరం: రోడ్డు దక్షిణాన ఉన్న మాల బజారి ఇంటి కొలతలు తూర్పు వైపున 16 అడుగులు పడమర వైపు 16 అడుగులు ఉత్తరం వైపు 19 అడుగులు దక్షిణం వైపు 19 అడుగులు తూర్పున: తూర్పున రేపల్లె దానులు ఇంటి ప్లాట్ నెం 9 లో, పశ్చిమాన: పశ్చిమాన బోధించబడిన సుంకన్న ఇంటి, ఉత్తరం: ఉత్తర రోడ్డు, దక్షిణం: దక్షిణాన ఉన్న మాల బజారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000748442, మాసపోగు రమేష్, మాసపోగు సువర్ణమ్మ | 08-జూలై-25 5,18,499/- రూపాయలు ఐదు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే 08-జూలై-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గ్రౌండ్ ఫ్లోర్ సర్వే నం 27-4-44-ఎ మరియు 45-1 డాక్యుమెంట్ ప్రకారం ఇ. నం 3-5-1 పాత 3-6 కొత్త అసెస్‌మెంట్ నం 288 వార్డ్ నం 3 పె ద్ద టేకూర్ గ్రామం కల్లూర్ మండలం కర్నూలు నగరం కర్నూలు జిల్లా AP 518218 కల్లూర్ సబ్ రిజిస్ట్రేషన్ కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా కింది వివరాలను కలిగి ఉన్న మొత్తం విస్తీర్ణం 72.00 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం 612 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 72.00 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం 612 చదరపు అడుగులు తూర్పు వైపున 36.00 అడుగులు పశ్చిమ వైపున 36.00 అడుగులు ఉత్తరం వైపున 18.00 అడుగులు దక్షిణం వైపున 18.00 అడుగులు మొత్తం విస్తీర్ణం 72.00 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం 612 చదరపు అడుగులు తూర్పు: శేఖర్ ఇల్లు, పశ్చిమం: చిన్న శామ్యూల్ బహిరంగ స్థలం, ఉత్తరం: ప్లాన్ పేర్కొన్న రహదారి, దక్షిణం: చిన్న పెద్దయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000364103, కరేకల వేణుగోపాల్, కరేకల మద్దిలేటి, పి శశి రేఖ | 29-ఏప్రిల్-25 9,69,040/- రూపాయలు తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేల నలభై మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి, (గ్రౌండ్ ఫ్లోర్, డాక్యుమెంట్ ప్రకారం, రిజిస్ట్రేషన్ జిల్లా- కర్నూల్, సబ్-డివిజన్- కర్నూలు, ఎస్ఆర్ఓ- కల్లూర్, సర్వే నం: 133/1ఎ1, డాక్యుమెంట్ల ప్రకారం, ఇంటి నం. 4-20/3, అసెస్‌మెంట్ నం: 1406, పెద్దపాడు గ్రామం, కల్లూర్ మండలం, కుమూల్ జిల్లా. AP-518003., కింది వివరాలను కలిగి ఉన్న మొత్తం విస్తీర్ణం 108.75 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం: 978.75 చదరపు అడుగులు కొలతలు ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) తూర్పు వైపున కొలతలు: 45.00 అడుగులు: ఉత్తరం వైపున 45.00 అడుగులు: పశ్చిమ వైపున 21.75 అడుగులు: దక్షిణం వైపున 21,75 అడుగులు మొత్తం విస్తీర్ణం 108.75 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం: 978.75 చదరపు అడుగులు. తూర్పు: రాస్తా., పడమర: జి.ఎద్దన్న ఇల్లు., ఉత్తరం: మాల బెస్తన్న స్థలం., దక్షిణం: మాల ఓబులేసు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001397523, షేక్ మహబూబ్ బాషా, షేక్ నజీమున్నీసా | 08-మే-25 16,56,279/- రూపాయలు పదహారు లక్షల యాభై ఆరు వేల రెండు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే 08-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(రిజిస్ట్రేషన్ గిఫ్ట్ డీడ్, డాక్యుమెంట్ నం.2256/2023. తేదీ 26-05-2023 ప్రకారం. ఇంటి ఆస్తి, (గ్రౌండ్ ఫ్లోర్, డాక్యుమెంట్ ఇ నం: 3-118-47 ప్రకారం, అసెస్‌మెంట్ నం:301 నన్నూర్ (గ్రామం & పోస్ట్), ఓర్వకల్ మండలం, కర్నూలు నగరం & కర్నూలు జిల్లా., AP 518002 ఓర్వకల్ సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా.., కింది వివరాలను కలిగి ఉన్న మొత్తం విస్తీర్ణం)-146.66 చదరపు గజాలు సై నెం: 310/బి పైకి మరియు నిర్మాణ (ప్రాంతం: 1320 చదరపు అడుగులు. మొత్తం విస్తీర్ణం 146.66 చదరపు గజాలు తూర్పు: గౌండ అబ్దుల్లా ఇల్లు 40 అడుగులు, పశ్చిమం: గుత్తవందు అక్బర్వాలి ఇల్లు 40 అడుగులు, ఉత్తరం: ఎస్. నిస్సార్ అహ్మద్ ఇల్లు 33 అడుగులు, దక్షిణం: రాస్తా 33 అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000311393, షేక్ నయూమ్ బాషా, షేక్ అఫ్రీన్ | 24-అక్టోబర్-26 10,67,616/- రూ. పది లక్షల అరవై ఏడు వేల ఆరు వందల పదహారు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(రిజిస్ట్రేషన్, గిఫ్ట్ డీడ్, డాక్యుమెంట్ నం. 15864/2023, తేదీ: 21-12-2023 ప్రకారం) ఇంటి ఆస్తి, (గ్రౌండ్ ఫ్లోర్ ఇ.నం.1-130-1. (అసెస్‌మెంట్ నం.228) వార్డ్ నెం.1, సర్వే నెం.-328లో 90.05 చదరపు గజాల విస్తీర్ణం, పైకి, పెద్దకొట్టాల గ్రామం, లక్ష్మీపురం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా, కర్నూలు జిల్లా, AP-518218. కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా.., కింది వివరాలను కలిగి ఉంది: మొత్తం విస్తీర్ణం 90.05 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం 810.5 చదరపు అడుగులు. తూర్పు వైపు: 42.5 అడుగులు 8", పడమర వైపు: 42.5' అడుగులు 8", ఉత్తరం వైపు: 17 అడుగులు 11", దక్షిణం వైపు: 17 అడుగులు 11". మొత్తం విస్తీర్ణం 90.05 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం 810.5 చదరపు అడుగులు తూర్పు: సి.సి. రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: కమ్మరి రజాక్ ఇల్లు, దక్షిణం: లడ్డు ఖాజా ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001308723, సెలం శివ ప్రసాద్, సీలం సుబరత్నమ్మ | 18-ఆగస్టు-25 9,19,719/- రూ. తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల పంతొమ్మిది మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఇందుకూరుపేట మండలం దేవీస్వేట గ్రామం ఫీల్డ్ ఎకరా 0.17 1/4 సెంట్లు పై ఉన్న సర్వే నెం. 805 లో 0.17 1/4 విస్తీర్ణాన్ని పొందింది. ఇందులో దరఖాస్తుదారుడు ఎస్. సుబ్బరత్నమ్మ షెడ్యూల్ ఆస్తిలోని భాగాన్ని 44.13 అంకణం లేదా 353.04 ఎకరాల విస్తీర్ణానికి టి అన్నపూర్ణ మరియు మరొకరికి 05.02.2014న విక్రయించారు. డాక్యుమెంట్ నం. 126/2014 చూడండి, కాబట్టి బ్రాంచ్ 59.87 అంకణం లేదా 478.94 చదరపు గజాల విస్తీర్ణాన్ని మాత్రమే పరిగణించాలి. గ్రామ రెవెన్యూ అధికారి ఇందుకూరుపేట జారీ చేసిన స్వాధీన ధృవీకరణ పత్రం ప్రకారం తూర్పు: 1) టి బాబు స్థలం 2) మహాలక్ష్మమ్మ ఆలయం, పశ్చిమం: 1) జగదేవపేట మరియు రోడ్డు 2) రోడ్డు, ఉత్తరం: 1) టి బాబు స్థలం 2) టి బాబు స్థలం, దక్షిణం: 1) నెల్లూరు మైపాడు మరియు ఆర్ అండ్ బి రోడ్డు 2) రోడ్డు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001816607, సుదేపల్లి వెంకటేశ్వర్లు, సదేవల్లి ప్రసన్న | 08-జూలై-25 10,48,278/- రూపాయలు పది లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 08-జూలై-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా ఇందుకూర్పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇందుకూర్పేట మండలం రాముడుపాలెం గ్రామపంచాయతీ గంగపట్నం మజారా రాముడుపాలెం గ్రామం సైట్ నం. 609 లో 18 అంకణం లేదా 144 చదరపు గజాల సైట్ అసెస్‌మెంట్ నం. 198 ఆర్‌సిసి పై కప్పు ఇల్లు వగైరా ఈ సరిహద్దుల లోపల సరిహద్దులు 18 అంకణం లేదా 144 చదరపు గజాల స్థలం ఇందులో 504 చదరపు అడుగుల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు ఈ ఇంటికి స్థిర తలుపులు తలుపు ఫ్రేమ్‌లు విండోస్ సీలింగ్ మెటీరియల్స్ ఒక అడుగు సైట్ (ప్రస్తుత కరెంట్ సర్వీస్ నం. 3531433001621 మొదలైనవి మరియు దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: సాదేపల్లి మధు ఇల్లు, ఉత్తరం: బండిలా బాబు ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660001915379, ఎంజపల్లి వాణి, ఎంజపల్లి సంగీతా రావు | 01-సెప్టెంబర్-25 8,79,034/- రూ. ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ముప్పై నాలుగు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా బాపట్ల రోడ్డు మార్టూరు Sd మార్టూరు మండలం మార్టూరు గ్రామ పంచాయతీ ప్రాంతం మార్టూరు గ్రామం ఎస్.నం 546/ఏ విస్తీర్ణంలో 0-31 సెంట్లు డోర్ నెం 1-25-జె ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల 108.7 చదరపు గజాలు లేదా 90.87 చదరపు మీటర్ల స్థలంలో 532 చదరపు అడుగుల RCC ఇల్లు మరియు 80 చదరపు అడుగుల బాత్రూమ్ అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: ఖాళీగా ఉన్న అట్లూరి దేవిడ్ స్థలం ఈ వైపు 16.3 అడుగులు, పశ్చిమం: ఈ వైపు పంచాయతీ బజార్ 16.3 అడుగులు, ఉత్తరం: ఈ వైపు అట్లూరి సుధాకర్ ఎసిసి ఇల్లు 60 అడుగులు, దక్షిణం: ఈ వైపు గొల్లపూడి సరోజిని ఇల్లు ఈ వైపు 60 అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000002594, సురభి సుధాకర్, సురభి మరియమ్మ | 22-ఆగస్టు-25 7,74,742/- రూ. ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల ఏడు వందల నలభై రెండు మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా మార్కాపురం Rd ప్రస్తుతం బాపట్ల జిల్లా అద్దంకి Sr అద్దంకి మండలం కలవకూరు గ్రామ పంచాయతీ పరిధి కలవకూర్ గ్రామం ఎస్.నెం 321/2 అసెస్‌మెంట్ నెం 317 డోర్ నెం 6-35 Rcc 250 చదరపు అడుగుల ఇల్లు మరియు స్థలం 242 చ.గజాల విస్తీర్ణంలో 250 చదరపు అడుగుల సరిహద్దులుగా ఉంది. అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్యం హక్కులతో కూడిన ఆర్‌సిసి బిల్డింగ్. తూర్పు: మందా యేసోబు ఇల్లు, పశ్చిమం: బజార్, ఉత్తరం: బజార్, దక్షిణం: నాగిపోగు అంజయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660001360465, ఇండ్ల వెంకటేశ్వర్లు, ఇండ్ల గీతాంజలి | 06 ఆగస్టు-25 5,91,245/- రూపాయలు ఐదు లక్షల తొంభై ఒక్క వేల రెండు వందల నలభై ఐదు మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల RD అద్దంకి SD అద్దంకి మండలం H/O కలవకూరు సింగరకొండ పాలెం గ్రామం, కలవకూరు గ్రామం D.నం. 619 విస్తీర్ణం Ac. 2-94 సెంట్లు ఆస్తి. సరిహద్దుల లోపల విస్తీర్ణం Ac. 0-01 1/2 సెంట్లు లేదా 72.6 చదరపు గజాల లేదా 60.69 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: ఇండ్ల రామాంజనేయులు ఆస్తి, ఉత్తరం: ఇండ్ల అంజయ్య ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000818412, షేక్ మొహమ్మద్ ఇస్మాయేల్ బుఖారీ, షాల్క్ ఫాతిమా | 06 ఆగస్టు-25 3,53,193/- రూపాయలు మూడు లక్షల యాభై మూడు వేల నూట తొంభై మూడు మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రస్తుతం బాపట్ల జిల్లా-ఒంగోలు ఆర్.డి.-మార్టూర్ ఎస్.డి.-మార్టూర్ మండలం-మార్టూర్ గ్రామ పంచాయతీ డి.నం. 565/A2-అసెస్‌మెంట్ నెం. 5592-డోర్ నెం. 13-289/1-ఇల్లు మరియు స్థలం సరిహద్దు. సరిహద్దుల లోపల 96.8 చదరపు గజాలు లేదా 80.93 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 200 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: షేక్ కాలేషా వలి ఆస్తి, పశ్చిమం: షేక్ నబీ ఆస్తి, ఉత్తరం: షేక్ అహమద్ ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000019036, కటారు వెంకట రామయ్య, కటారు ఆదిలక్ష్మి | 25-జూలై-25 13,46,555/- రూపాయలు పదమూడు లక్షల నలభై ఆరు వేల ఐదు వందల యాభై ఐదు మాత్రమే 25-జూలై-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నరసరావుపేట Rd నరసరావుపేట Rd సంతమాగులూరు మండలం కుందూరు గ్రామ పంచాయతీ పశ్చిమ కుందుర్రు గ్రామం గ్రామకంఠం డి. నెం 689 డోర్ నెం 1-154 ఇల్లు మరియు స్థలం సరిహద్దులలో సరిహద్దులుగా ఉన్న ఇక్కడ 0-05 సెంట్లు లేదా 242 చ.గజాలు లేదా 202.33 చ.మీటర్ల స్థలం యొక్క దానిలో 1300 అడుగుల ఆర్‌సిసి భవనంతో అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్యం హక్కులతో కూడిన భవనం తూర్పు: కొంత వరకు రహదారి మరియు సిఖకొల్లి వెంకటేశ్వర్లు కాశీవిశ్వనాధం ఇల్లు, పశ్చిమం: షేక్ గోకనకొండ దాదాబదే ఇల్లు, ఉత్తరం: కుందుర్తి సురేష్ కృష్ణ షేక్ ఆదమ్ వలి ఇల్లు, దక్షిణం: పాసం రాజకిషోర్ స్థలం

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000011801, మేడ బ్రహ్మయ్య, మోడ నాగేశ్వరమ్మ | 01-జూలై -25 9,29,465/- రూపాయలు తొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల అరవై ఐదు మాత్రమే 30-జూన్-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి కలిగినది. గుంటూరు జిల్లా - నరసరావుపేట R.D -నరసరావుపేట S.D -సంతమాగులు మండలం -వెల్లలచెరువు -H/O అదవిపాలెం గ్రామ పంచాయతీ -వెల్లలచెరువు గ్రామం D.No.351/1 - అసెస్‌మెంట్ నెం. 149-ఆస్తి ఆధారంగా, సరిహద్దుల్లో 121 చ.గజాలు లేదా 5101.156 చదరపు మీటర్ల స్థలం తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: చిరుమామిళ్ల చలపతి రావు ఇల్లు, ఉత్తరం: మేడ ఏడుకొండలు ఆస్తి, దక్షిణం: మొగలి కోటయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000389638 & 23660001283378, పాలపర్తి సాంబశివరావు, కట్టా అనూష | 29 -ఏప్రిల్-25 11,37,389/- రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల ఎనభై తొమ్మిది మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నరసరావుపేట ఆర్డీ నరసరావుపేట ఎస్‌డి ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం కూకట్లపల్లి గ్రామ పంచాయతీ కూకట్లపల్లి గ్రామకంఠం డి నెం.208/ఏ ఆస్తి. సరిహద్దుల పరిధిలో 256 చ.మీ. గజాలు లేదా 214.016 చ.మీటర్‌లో 200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన ఆర్‌సిసి భవనం. తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం; పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కంచెర్ల ఆంజనేయులు ఇల్లు, దక్షిణం: విప్పర్ల నాగయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000041373, మెరుగ అజయ్‌పాల్, మెరుగ సుకన్య | 01-జూలై-25 8,68,611/- రూపాయలు ఎనిమిది లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల పదకొండు మాత్రమే 30-జూన్-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఐటమ్: 1) గుంటూరు జిల్లా వినుకొండ Rd వినుకొండ SD శావల్యపురం మండలం కారుమంచి గ్రామ పంచాయతీ కారుమంచి గ్రామం D No 284/A AC 0-06 1/2 సెంట్లు లేదా 314.6 చదరపు గజాల స్థలం ఎక. 0.06 1/2 పరిధిలో ఉన్న అన్ని పాసేజ్ మరియు సౌలభ్యం హక్కులతో ఐటమ్: 2) గుంటూరు జిల్లా నరసరావుపేట Rd నరసరావుపేట SD శావల్యపురం మండలం కారుమంచి గ్రామ పంచాయతీ కారుమంచి గ్రామం D నెం 284/A AC 0-06 1/2 సెంట్లు లేదా 314.6 చదరపు గజాల స్థలంలో 314.6 చదరపు గజాలు. 1/2 సెంట్లు లేదా 314.6 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో, తూర్పు: 1) జెట్టి సైట్ వీరయ్య 2) మేరుగ అజయ్ పాల్ యొక్క స్థలం, పడమర: 1) మేరుగ అజయ్ పాల్ యొక్క ఆస్తి 2) కందుల కృష్ణలతో కూడిన ఇల్లు, ఉత్తరం: 1) గోపాలం శివయ్య యొక్క స్థలం 2) గోపాలం శివాయ్య స్థలం, దక్షిణం: 1) సిమెంట్ రోడ్ 2) సిమెంట్ రోడ్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000058982, సిరిమెల్ల యెహోషువ, సిరిమెల్ల తిరుపతమ్మ | 11-జూన్-25 7,30,703/- రూపాయలు ఏడు లక్షల ముప్పై వేల ఏడు వందల మూడు మాత్రమే 04-జూన్-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా బాపట్ల ఆర్‌డి మార్టూరు మండలం మార్టూరు గ్రామ పంచాయతీ మార్టూరు గ్రామం డి. నెం. 358/3 డోర్ నెం. 4-127-ఎ అసెస్‌మెంట్ నెం. 1092 ఆస్తి సరిహద్దు. సరిహద్దుల లోపల 193.6 చదరపు గజాలు లేదా 161.86 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: చుండు లక్ష్మయ్య ఆస్తి, పశ్చిమం: కలవ నాగేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: బండి నాగయ్య ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000160687, దాసరి కృపారావు, సంబారి శివ అశోక్ భార్గవి | 27-మే-25 5,71,585/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల ఐదు వందల ఎనభై ఐదు మాత్రమే 26-మే-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా బాపట్ల ఆర్.డి. నంబర్‌లో ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం అదంతా - అద్దంకి S.D.- అద్దంకి మండలం - దక్షిణ అద్దంకి గ్రామం D.No. 1112/1A2-డోర్ నెం.38-213 - అసెస్‌మెంట్ నెం.1147006740 - 2000 చదరపు లింకులు లేదా 96.8 చదరపు గజాలు లేదా 80.934 చదరపు మీటర్ల విస్తీర్ణం స్థలం యొక్క సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, పశ్చిమం: కుంచాల అంకమ్మ ఆస్తి, ఉత్తరం: దాసరి సిలోమన్ ఆస్తి, దక్షిణం: మండే వెంకటేశ్వర్లు ఆస్తి

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 24660001604134, పాగల ఆదాము, పాగల సుభాషిని | 08-జూలై-25 5,24,799/- రూపాయలు ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల తొంభై తొమ్మిది మాత్రమే 08-జూలై-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా బాపట్ల ఆర్ డి అద్దంకి ఎస్ డి అద్దంకి మండలం హెచ్/ఓ ధర్మవరం శంకరప్పపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం ధర్మవరం గ్రామం డి. నెం. 106/1ఎ డోర్ నెం. 1-00 వెనుక వైపు అసెస్‌మెంట్ నెం. 222 ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల 121 చదరపు గజాలు లేదా 101.16 చదరపు మీటర్ల స్థలంలో 400 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో, తూర్పు: పంచాయతీ బజార్, పశ్చిమం: గరిగాల యేసురత్నం ఇల్లు, ఉత్తరం: పాగల యల్లమంద ఇల్లు, దక్షిణం: పాగల సుబ్బారావు ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001580549, అనసూరి నాగబాబు, అనసూరి మంగాయమ్మ, అనసూరి లోవరాజు | 17 అక్టోబర్-25 6,92,713/- రూ. ఆరు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల పదమూడు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి బేరింగ్ డోర్ నంబర్ 6-87 తో పాటు 107 చదరపు గజాల స్థలం (పన్ను రసీదు ప్రకారం) తొలగించబడినప్పటి నుండి గడ్డి గుడిసె ఇ నంబర్ 6-87 వెదురుపాక గ్రామం మరియు గ్రామ పంచాయతీ రామచంద్రపురం ఎస్ఆర్ఓ రాయవరం మండలం గతంలో తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా సరిహద్దులో (S నం 698/1) సాధారణ మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో కూడిన ఇంటితో పాటు, తూర్పు: 19 అడుగుల కోనాల సత్తిరెడ్డి గదులు, పశ్చిమం: 28 అడుగుల కాంపౌండ్ వాల్ కాకి వీర వెంకట సత్యనారాయణకు చెందినది, ఉత్తరం: 42 అడుగుల కాంపౌండ్ వాల్ గోలుగురి గోవింద రెడ్డికి చెందినది, దక్షిణం: 40 అడుగుల పంచాయతీ సిమెంట్ రోడ్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000067384, పచ్చిపాల లోవరాజు పచ్చిపాల చంటమ్మ | 24 అక్టోబర్-25 3,25,760/- రూ. మూడు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల అరవై మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
94 చదరపు గజాల స్థలం విస్తీర్ణంలో, అసెస్‌మెంట్ నెం. 746తో కూడిన, D.No.4-15తో కూడిన, Sy.No.328/2 కింద ఉన్న ROC టెర్రస్ ఇంటిని కలిగి ఉంది. గతంలో తూర్పు గోదావరి జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట ఎస్ఆర్ఓ, ప్రస్తుతం కాకినాడ జిల్లా సరిహద్దులుగా ఉన్న కాట్రావులపల్లి గ్రామంలో ఉన్న స్థలం: పైన పేర్కొన్న సరిహద్దుల్లో సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో కూడిన ROC టెర్రస్ ఇంటిని కలిగి ఉన్న స్థలం 94 చదరపు గజాల స్థలం విస్తీర్ణం తూర్పు: 23.3 అడుగులు: ఇల్లు కొత్తపల్లి మునలయ్యకు చెందినది, పశ్చిమం: 23.3 అడుగులు: ఇల్లు తాతపూడి రాంబాబుకు చెందినది, ఉత్తరం: 34.9 అడుగులు: ఇల్లు అయితి సూరిబాబుకు చెందినది, దక్షిణం: 34.6 అడుగులు: పంచాయతీ సిమెంట్ రోడ్డు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000053077, మేడిశెట్టి తాతా రావు, మేడిశెట్టి సత్యవేణి | 31 అక్టోబర్-25 14,02,933/- రూ. పద్నాలుగు లక్షల రెండు వేల తొమ్మిది వందల ముప్పై మూడు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
192 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం, దగ్గరి తలుపు నం. 2-88 2వ బ్లాక్ సర్వే నం. 107/1లో నల్లమిల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న 384 చదరపు గజాల విస్తీర్ణంలో తూర్పు వైపున ఉన్న స్థలం బిక్కవోలు గ్రామం రంగంపేట మండలం పూర్వపు తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుత కాకినాడ జిల్లా పైన పేర్కొన్న సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉంది. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో కూడిన 192 చదరపు గజాల విస్తీర్ణం తూర్పు: 64 అడుగుల ఇంటి స్థలం కోడెపూడి శ్రీనుకు చెందినది, పశ్చిమం: 64 అడుగుల బి షెడ్యూల్ షేర్ హౌస్ స్థలం, ఉత్తరం: 27 అడుగుల రాజవీధి, దక్షిణం: 27 అడుగుల స్థలం కొప్పిరెడ్డి శ్రీనుకు చెందినది కొంత ఇంటి విస్తీర్ణం చింతలపాడు శ్రీనుకు చెందినది ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000077813, మల్లారపు విజయ్‌కుమార్, మల్లారపు కుమారి | 07-నవంబర్-25 4,44,262/- రూ. నాలుగు లక్షల నలభై నాలుగు వేల రెండు వందల అరవై రెండు మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
106.43 చదరపు గజాల విస్తీర్ణం లేదా 88.98 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి స్లాబ్ భవనంతో పాటు, ఇ.నం.4-69, అసెస్‌మెంట్ నెం. 604, రెవెన్యూ వార్డ్ నెం.4. సైట్ నెం.75, రావర్తి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పిఠాపురం మండలం, పిఠాపురం ఎస్ఆర్ఓ గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా సరిహద్దులు: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 106.43 చదరపు గజాలు విస్తీర్ణం. గజాలు లేదా 88.98 చదరపు మీటర్ల స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌకర్యాలతో కూడిన ఆర్‌సిసి స్లాబ్ భవనంతో పాటు తూర్పు: 39.6 అడుగులు: ఇల్లు మల్లారపు అబ్బులుకు చెందినది, పశ్చిమం: 39.6 అడుగులు: స్థలం ముప్పిడి భద్రారెడ్డికి చెందినది, ఉత్తరం: 24.6 అడుగులు: రోడ్డు, దక్షిణం: 23.9 అడుగులు: స్థలం మోర్త పెతూరుకు చెందినది.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000061465, పోలుమూరి దుర్గాప్రసాద్, పోలుమూరి మౌనిక | 25 నవంబర్-25 10,57,942/- రూ. పది లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల నలభై రెండు మాత్రమే 24-నవంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
97 చదరపు గజాలు లేదా 81.48 సు మీటర్ల విస్తీర్ణం 0.02 సెంట్లు ఖాళీ స్థలం 194 చదరపు గజాలలో దక్షిణం వైపున ఉంది -ఇంకా 0.04 సెంట్లు మధ్యలో ఉంది 1.70 సెంట్లు జిరాయితి డ్రై సర్వే నం. 154/1 శ్రీరామ్‌నగర్ జగ్గంపేట గ్రామం జగ్గంపేట గ్రామ పంచాయతీ వద్ద ఉంది జగ్గంపేట గ్రామం తూర్పు గోదావరి జిల్లా పైన పేర్కొన్న సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉంది 97 చదరపు గజాలు లేదా 81.48 చదరపు మీటర్ల విస్తీర్ణం సాధారణ మార్గాలు జలమార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఖాళీ స్థలం తూర్పు: 17.3 అడుగుల రోడ్డు, పశ్చిమం: 16.8 అడుగుల గోడ కట్టోజీ వీరబాబుకు చెందినది, ఉత్తరం: 51.6 అడుగుల స్థలం ఈ రోజు కార్యనిర్వాహకుడు కట్టోజీ వీరబాబుకు విక్రయించాడు, దక్షిణం: 52 అడుగుల స్థలం కరెడ్ల సూర్యారావుకు చెందినది

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002292263, నీలం స్వామి, నీలం నిర్మల కుమారి | 07 నవంబర్-25 5,87,275/- రూ. ఐదు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల డెబ్బై ఐదు మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
127 చదరపు గజాల విస్తీర్ణం లేదా 106.18 చదరపు మీటర్ల స్థలం, ఇంటి బేరింగ్ D నంబర్ 5-43 తో పాటు 251 చదరపు గజాల స్థలంలో దక్షిణం వైపున ఉంది, D నంబర్ 5-74 అసెస్‌మెంట్ నంబర్ 22 కలిగిన మంగళూరు టైల్డ్ హౌస్‌ను పూర్తిగా తొలగించి, రాపర్తి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సైట్ నంబర్ 75లో ఖాళీగా ఉంచారు. పిఠాపురం గ్రామం పిఠాపురం మండలం కాకినాడ జిల్లా తూర్పు సరిహద్దు: 31 అడుగుల పాసేజ్ వే, పశ్చిమం: 28.3 అడుగుల స్థలం పెదపాటి సతీష్‌కు చెందినది, ఉత్తరం: 40 అడుగుల స్థలం నీలం రాఘవకు స్థిరపడింది. ఈ రోజు సెటిల్మెంట్ డీడ్, దక్షిణం: 37 అడుగుల స్థలం బలిపే నూకల్మమ్మకు చెందినది

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001284786, జిగటాల పైదిరాజు, జిగటాల సత్యవతి | 25 నవంబర్-25 5,97,633/- రూ. ఐదు లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల ముప్పై మూడు మాత్రమే 24-నవంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
102.22 చదరపు గజాలు లేదా 85.46 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి స్లాబ్ భవనంతో పాటు D నెం. 1-13 అసెస్‌మెంట్ నెం. 13 ఇన్ సర్వే నెం. 190-1 కొండేవరం గ్రామం U కొత్తపల్లి మండలం కాకినాడ జిల్లా పైన పేర్కొన్న సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉంది 102.22 చదరపు గజాలు లేదా 85.46 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి స్లాబ్ భవనంతో పాటు సాధారణ మార్గాలు జలమార్గాలు మరియు అన్ని సౌకర్యాలతో పాటు కుడి తూర్పున: 40 అడుగుల ఇల్లు జిగతాల దుర్గయ్యకు చెందినది, పశ్చిమాన: 40 అడుగుల ఇల్లు జిగతాల అచ్చిరాజుకు చెందినది, ఉత్తరాన: 23 అడుగుల ఇల్లు జిగతాల సూరిబాబుకు చెందినది, దక్షిణాన: 23 అడుగుల సిమెంట్ రోడ్డు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 21630000003948, మామిదాల శివ, మామిదాల లోకమణి | 25 నవంబర్-25 7,38,250/- రూ. ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల యాభై మాత్రమే 24-నవంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం ఎస్ఆర్ఓ గొల్లప్రోలు మండలం గొల్లప్రోలు గ్రామం మరియు నగర పంచాయతీలో సర్వే నెం 100/1 పాత బ్లాక్ నెం 1 కొత్త బ్లాక్ నెం 8 లో 57.88 చదరపు గజాలు లేదా 48.61 చదరపు మీటర్ల స్థలంతో పాటు RCC టెర్రస్ హౌస్ బేరింగ్ ఇ నెం 12-2-145 (డిమాండ్ నోటీసు ప్రకారం) ఉంది. సమీపంలోని పాత ఇ నెం 1-166 కొత్త D నెం 8-13 కింది సరిహద్దులలో 57.88 చదరపు గజాలు లేదా 48.61 చదరపు మీటర్ల స్థలంతో పాటు RCC టెర్రస్ హౌస్‌తో పాటు అన్ని సౌలభ్య హక్కులతో కూడిన సాధారణ మార్గాలు మొదలైనవి తూర్పు: ఈ ఆస్తి మరియు ఇతర ఆస్తి మధ్య ఉమ్మడి మార్గం యొక్క తూర్పు: 19.2 అడుగులు 4 అడుగుల వెడల్పు, పశ్చిమం: కోసిరెడ్డి గంగా సుబ్బలక్ష్మి యొక్క 20.4 అడుగులు స్థలం, ఉత్తరం: కోసిరెడ్డి నాగ చక్ర లక్ష్మి కొనుగోలు చేసిన 26.9 అడుగులు స్థలం, దక్షిణం: 26 అడుగులు రాజవీధి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001359656, చింతగుంట్ల ప్రసాద్, మేడికొండ షెకేలా | 07 మార్చి-25 5,79,871/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై ఒకటి మాత్రమే 07-మార్చి-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా నెల్లూరు ఆర్‌డి కందుకూరు SD జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామ పంచాయతీ పచ్చవ గ్రామకంఠం S. నం. 320/2 ఆస్తి. సరిహద్దుల లోపల 2146 చదరపు అడుగులు లేదా 29.58 గజాలు లేదా 238.4/9 చదరపు గజాలు అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన స్థలం. తూర్పు: ముల్లమూరి సుబ్బారావు స్థలం ఈ వైపు 37 అడుగులు, పశ్చిమం: గజ్జ వినరసింహం స్థలం ఈ వైపు 37 అడుగులు, ఉత్తరం: చింతగుంట్ల శ్రీను స్థలం ఈ వైపు 58 అడుగులు, దక్షిణం: ఈ వైపు పంచాయతీ రోడ్డు 58 అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000243440 & 22660001351302, చిమిలి వరమ్మ, చిమిలి కృష్ణారావు | 22-ఆగస్టు-25 2,31,406/- రూ. రెండు లక్షల ముప్పై ఒక్క వేల నాలుగు వందల ఆరు మాత్రమే & 7,15,048/- రూ. ఏడు లక్షల పదిహేను వేల నలభై ఎనిమిది మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-నెల్లూరు ఆర్.డి-కందుకూరు ఎస్.డి-పొన్నలూరు మండలం-వెల్లటూరు గ్రామ పంచాయతీ ప్రాంతం-వెల్లటూరు గ్రామకంఠం ఎస్.నం.117-విస్తీర్ణం 8-24 సెంట్లు-ఆస్తి సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 188 చదరపు గజాలు లేదా 157.92 మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: చిమిల్లి కృష్ణారావు స్థలం ఈ వైపు 33 అడుగులు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు-ఈ వైపు 33 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు-ఈ వైపు 53 అడుగులు, దక్షిణం: మున్నెం మాలకొండయ్య ఇల్లు ఈ వైపు 53 అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001582925, టి దురగన్న, తలారి ఈశ్వరమ్మ | 24 అక్టోబర్-25 6,31,265/- రూ. ఆరు లక్షల ముప్పై ఒక్క వేల రెండు వందల అరవై ఐదు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేదీ.05-08-2023 ప్రకారం, డాక్యుమెంట్ నెం. 4007/2023, ఇంటి స్థలం ఉన్న ఇంటి స్థలం 1-852, పలవాయి గ్రామ పొలం మరియు పంచాయతీ, కళ్యాణదుర్గ్ మండలం, అనంతపురం జిల్లా, అనంతపురము ఆర్.డి. మరియు కళ్యాణదుర్గ్ ఎస్.ఆర్.డి. పరిధిలో పలవాయి గ్రామం పరిమితుల్లో ఈ క్రింది వివరణ ఉంది: నేచర్ గవర్నమెంట్ డ్రై-సై.నెం.217-3ఎ పైకి-డి.నెం.1-852 - అసిస్టెంట్ నెం. 54-విస్తీర్ణము 157.66 చదరపు గజాలు-హెచ్‌ఎస్‌సి నెం. 418. కొలతల మధ్య: తూర్పు నుండి పడమర: 33 అడుగులు లేదా 10.06 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం: 43 అడుగులు లేదా 13.11 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 157.66 చదరపు గజాలు. ఇంటి మధ్య గజాలు కొలత: తూర్పు నుండి పడమర: 19 అడుగులు లేదా 5.79 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం: 14 అడుగులు లేదా 4.27 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 266 చదరపు అడుగులు, మొత్తం విస్తీర్ణం 157.66 చదరపు గజాలు తూర్పు: అక్కమ్మ ఇల్లు, పడమర: చిన్న నాగప్ప ఇల్లు, ఉత్తరం: రాస్తా, దక్షిణం: ముదిగంటి శివప్ప బహిరంగ స్థలం

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000003486, బండి నాగభూషణం, బండి రాధిక | 26-సెప్టెంబర్-25 12,60,747/- రూ. పన్నెండు లక్షల అరవై వేల ఏడు వందల నలభై ఏడు మాత్రమే 25-సెప్టెంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గుంటూరు జిల్లా నరసరావుపేట Rd కాకుమాను ఉప జిల్లా కాట్రపాడు పరిమితులు నాగులపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామ సర్వే D నెం 405-1 పాత డోర్ నంబర్ 1-128 కొత్త డోర్ నెం 1-145 విస్తీర్ణం 142 చదరపు గజాల RCC దాబా హౌస్ 3000 చదరపు అడుగుల తూర్పు: పంచాయతీ బజార్ 18.3 అ. పంచాయతీ నడవగల్లి 18-3అడుగులు, ఉత్తరం: కాపు సీతారావమ్మ మరియు ఈ ఇంటి మధ్య ఉమ్మడి శరకత్తు 70 అడుగులు, దక్షిణం: పంచాయతీ బజార్ 70 అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000031191, గోవాద వెంకట రామారావు, గోవాద వనజాక్షి, గోవాద నాగమల్లేశ్వరి | 26-సెప్టెంబర్-25 8,71,361/- రూ. ఎనిమిది లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల అరవై ఒక్కటి మాత్రమే 25-సెప్టెంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ:** గుంటూరు జిల్లా తెనాలి ఆర్డీ పొన్నూరు ఉప జిల్లా పొన్నూరు మునిసిపల్ ప్రాంతం పూనూరు టౌన్ సర్వే డి. నం. 458/4 డోర్ నంబర్ 21-3-20, విస్తీర్ణం 126-96 చదరపు గజాలు ఆర్‌సిసి దాబా ఇల్లు 800 చదరపు అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 21630000002980, మొగల్తూరు శ్రీనివాసరావు, మొగల్తూరు విజయలక్ష్మి | 24 అక్టోబర్-25 5,93,699/- రూ. ఐదు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల తొంభై తొమ్మిది మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గుంటూరు జిల్లా తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా మంతనవారిపాలెం సబ్ డిస్ట్రిక్ట్ నాగారం మండలం ఈదుపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం ఈదుపల్లి గ్రామ డోర్ నెం 1-140 ఈదుపల్లి గ్రామ సర్వే నెం. 341/1 121 చదరపు గజాల స్థలం విస్తీర్ణంలో 410 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నెం. 140 ఎలక్ట్రిక్ ఎస్ సి నెం. 1733142000185 దాని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు సరిహద్దులుగా తూర్పు: 3 గజాల వెడల్పు గల జాయింట్ రోడ్డు, పశ్చిమం: పొగడదండ సుబ్బారావు స్థలం, ఉత్తరం: కొమ్మూరి వెంకటాద్రి స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్డు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002070922, తలారి ఎరన్న, టి. ఓబులమ్మ | 07 నవంబర్-25 4,84,971/- రూ. నాలుగు లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పాలవాయి గ్రామ పోలం మరియు గ్రామ పంచాయతీ కళ్యాణదుర్గం మండలం అనంతపురము రోడ్డు మరియు కళ్యాణదుర్గం ఎస్ఆర్‌డి పరిసరాల్లోని పాలవాయి గ్రామం పరిధిలోని ఇంటి ఆస్తి కలిగిన ఇంటి నం. 1-40 ఈ క్రింది (ప్రకృతి-(ప్రభుత్వ విధికి లోబడి ఉంటుంది. సర్వే నెం-186 పైకి, డోర్ నెం-1-40, అసెస్‌మెంట్ నెం-40, విస్తీర్ణం-116.66 చదరపు గజాలు తూర్పు పడమర 35 అడుగులు లేదా 10.61 మీటర్ల ఉత్తర దక్షిణ 30 అడుగులు లేదా 9. 10 మీటర్లు మొత్తం విస్తీర్ణం 116.66 చదరపు గజాలు ఇంటి మధ్య తూర్పు పడమర 23 అడుగులు లేదా 6.97 మీటర్లు ఉత్తర దక్షిణ 21 అడుగులు లేదా 6.37 మీటర్లు మొత్తం విస్తీర్ణం 483 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 116.66 చదరపు గజాలు తూర్పు: రాస్తా, పశ్చిమం: కార్యనిర్వాహకుల మిగిలిన ఆస్తి ౫. ఊ. ౨. ఓబులమ్మ, ఉత్తరం: కార్యనిర్వాహకుల మిగిలిన ఆస్తి I.E.T. ఓబులమ్మ, దక్షిణం: కార్యనిర్వాహకుల మిగిలిన ఆస్తి I.E.T. ఓబులమ్మ

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001583843, చెరుకూరి శ్రీనివాసులు, చెరుకూరి పవిత్ర | 29-ఏప్రిల్-25 6,49,173/- రూపాయలు ఆరు లక్షల నలభై తొమ్మిది వేల నూట డెబ్బై మూడు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి స్థలం 1-97A, నారాయణపురం గ్రామ పోలం మరియు గ్రామ పంచాయతీ కళ్యాణదుర్గ్ మండలం అనంతపురం జిల్లా అనంతపురం ఆర్‌డి మరియు ఎస్‌డి నారాయణపురం గ్రామం పరిధిలోని ప్రభుత్వ స్థలం 79 పైకి 222 చదరపు గజాలు డి. నం. 1-97A తూర్పు నుండి పడమర వరకు 50 అడుగులు లేదా 15.24 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 40 అడుగులు లేదా 12.19 మీటర్లు మొత్తం విస్తీర్ణం 222 చదరపు గజాలు తూర్పు నుండి పడమర వరకు 33.4 అడుగులు లేదా 10.18 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 20 అడుగులు లేదా 6.09 మీటర్లు మొత్తం విస్తీర్ణం 668 చదరపు అడుగులు తూర్పు: రాస్తా, పశ్చిమం: చెరుకూరి దోన తిమ్మప్ప ఇల్లు, ఉత్తరం: తిమ్మారెడ్డి ఇల్లు, దక్షిణం: పచ్చ వెంకటేసులు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001187949, ఈడిగ చిన్ని, ఈడిగ ఆంజనేయులు | 01-ఫిబ్రవరి-25 6,80,720/- రూపాయలు ఆరు లక్షల ఎనభై వేల ఏడు వందల ఇరవై మాత్రమే 16-జనవరి-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఈ ఆస్తి అనంతపురం ఆర్‌డి మరియు కళ్యాదుర్గం ఎస్ఆర్‌డిల మధ్య ఉంది. లక్ష్మంపల్లి గ్రామ పంచాయతీ సెట్టూరు మండలంలోని 1-82 లో ఉన్న ఇంటిలో ఈ క్రింది వివరణలో ఉంది. నేచ్రే గవర్నమెంట్ డ్రై స.నెం. 17-2 D.నెం. 1-82 అసెస్‌మెంట్ నెం. 82 విస్తీర్ణం 133.22 చదరపు గజాలు తూర్పు నుండి పడమర వరకు 34 అడుగులు లేదా 10.37 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 35 అడుగులు లేదా 10.675 మీటర్లు మొత్తం విస్తీర్ణం 132.22 చదరపు గజాలు. ఇంటి కొలత తూర్పు పడమర 16 అడుగులు లేదా 4.88 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం 21 అడుగులు లేదా 10.675 మీటర్లు మొత్తం విస్తీర్ణం 132.22 చదరపు గజాలు తూర్పు: రోడ్డు, పడమర: నరసింహప్ప ఇంటి తర్వాత రాస్తా, ఉత్తరం: అక్కమ్మ ఇల్లు, దక్షిణం: సన్నయప్ప ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001941421, లేపాక్షి రాధాస్వామి, లేపాక్షి మల్లిక | 01-సెప్టెంబర్-25 10,46,750/- రూ. పది లక్షలు నలభై ఆరు వేల ఏడు వందల యాభై మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఈ ఆస్తి అనంతపురము ఆర్‌డి రోడ్ మరియు కళ్యాదుర్గం ఎస్ఆర్‌డి కుందుర్పి గ్రామం మరియు మండలంలో 7-23వ నంబర్ గల ఇంటి ఆస్తి ఉన్న ఈ క్రింది వివరణలో ప్రకృతి ప్రభుత్వ విధి సర్వే నం. 257/1A1 డోర్ నంబర్ 7-23బి విస్తీర్ణం 119 చదరపు గజాలు తూర్పు పశ్చిమం కొలతల మధ్య 21.5 అడుగులు లేదా 6.55 మీటర్లు ఉత్తర దక్షిణం కొలతల మధ్య 50 అడుగులు లేదా 15.24 మీటర్లు మొత్తం విస్తీర్ణం 119 చదరపు గజాలు తూర్పు పశ్చిమం కొలతల మధ్య 21.5 అడుగులు లేదా 6.55 మీటర్లు ఉత్తర దక్షిణం కొలతల మధ్య 32.5 అడుగులు లేదా 9.90 మీటర్లు మొత్తం విస్తీర్ణం 699 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 119 చదరపు గజాలు తూర్పు: లేపాక్షి సుశీలమ్మ ఇల్లు, పశ్చిమం: లేపాక్షి జయమ్మ బహిరంగ స్థలం, ఉత్తరం: కళ్యాణదుర్గ మలయనూరు రోడ్డు, దక్షిణం: కొండ

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002రి సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ: 24/02/2026 సం/-

స్థలం: ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



## మదనపల్లె కృష్ణాలయంలో చోరీ

### రూ.25 లక్షల నగదు, వెండి కిరీటాలు అపహరణ

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మదనపల్లె పట్టణం అనపగుట్ట వద్ద వెలసిన ప్రసిద్ధ శ్రీకృష్ణుడి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దుండగులు భారీ దోపిడీకి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ సాక్షాత్తూ స్వామివారి ఆభరణాలనే ఎత్తుకెళ్లడం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన దొంగలు, కట్టర్ల సహాయంతో గుడి తలుపులను ధ్వంసం చేశారు. లోపలికి ప్రవేశించి విగ్రహాలపై ఉన్న విలువైన ఆభరణాలను దోచుకున్నారు. పక్కా ప్లాన్‌తో వచ్చిన దుండగులు, తాము దొరికిపోకుండా ఉండేందుకు ఆలయంలోని సీసీటీవీ ఫుటేజ్ బాక్సులను సైతం వెంట తీసుకెళ్లిపోయారు. 3 కేజీల వెండి కిరీటాలు, 20 గ్రాముల బంగారు తాళి బొట్లు, 1 కిలో వెండి శంకు చక్రాలు, స్వామివారికి అలంకరించిన నామాలు, శటారి, శఠగోపం, పూజకు ఉపయోగించే పంచపాత్రలు, హుండీలు పగలగొట్టి అందులోని నగదు తీసుకెళ్లిపోయారు. ఉదయం ఆలయంలోకి వెళ్ళిన అర్చకుడు దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి ఆలయ చైర్మన్ గురుశంకర్ యాదవ్‌కు, రెండో పట్టిన పోలీసులకు సమాచారం ఇచ్చారు. చోరీ విషయం తెలుసుకున్న సిఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబల్లి ఆదేశాల మేరకు క్లూస్ టీంను, పోలీస్ జాగిలాన్ని రప్పించారు. క్లూస్ టీం ఆలయంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలిముద్రలను సేకరించింది. పోలీస్ డాగ్ ఆలయ పరిసరాల్లో గాలించి, కొండ దిగువన ఉన్న ఇళ్ల మధ్యలో నుంచి సంతాన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు వెళ్లి ఆగింది. దీంతో దొంగలు ఆ మార్గంలోనే పరారై ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఆలయంలోని బాక్సులు పోయినప్పటికీ, పరిసర ప్రాంతాల్లోని ప్రైవేట్ సిసి కెమెరాల ఫుటేజీని పోలీసులు జల్లెడ పడుతున్నారు.

## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు

తిరుపతి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలం అటవీప్రాంతం నుండి అక్రమంగా ఎర్రచందనం తరలిస్తూ పట్టుబడిన ముగ్గురు స్మగ్లర్లకు ఐదేళ్ళు జైలుశిక్ష ఖరారు చేస్తూ ఆర్‌ఎస్ఎస్ కోర్టు న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి తీర్పునిచ్చారు. ఒక్కొక్కడికి రూ.3 లక్షలు జరిమానా విధించారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో నమోదైన ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో, జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ ఫలితంగా న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముద్దాయిలు రామచంద్రాపురం మండలం ఎన్.ఆర్. కమ్మపల్లికి చెందిన కొడవాటి కంటి శేఖర్‌నాయుడు (రాజా)(40), తిరుచానూరు రోడ్‌కు చెందిన నక్క గౌతమ్(37), తిరుపతివాసి రఘు వెంకటేష్ (వెంకీ), (35)లపై నేరం రుజువు కావడంతో ముగ్గురుకు ఐదేళ్ళు కారాగార శిక్ష విధించారు.

## దేవాదాయ శాఖ ఎసి కె.శాంతి సస్పెన్షన్‌పై హైకోర్టు కీలకాదేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ (ఎసి) కె.శాంతి తన సుదీర్ఘ సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తన సస్పెన్షన్‌ను ఎత్తివేసి, తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్, ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 22 ప్రకారం నిర్ణయం తీసుకోవాలని దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి కారణం లేకుండా ఒక ఉద్యోగిని ఏడాదికి మించి సస్పెన్షన్‌లో కొనసాగించడం చట్టవిరుద్ధమని పిటిషనర్ తన వాదనలు వినిపించారు. తన సస్పెన్షన్‌ను నిరవధికంగా కొనసాగించాలని కమిషనర్ తీసుకున్న నిర్ణయాన్ని ఆమె సవాల్ చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, 2024 ఫిబ్రవరి 29న సాధారణ పరిపాలన శాఖ జారీ చేసిన జీవో నంబరు 22ను అనుసరించి తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేస్తూ వ్యాజ్యాన్ని పరిష్కరించింది. విశాఖపట్నంలో భూ కుంభకోణాలతోపాటు ఉన్నతాధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై కె.శాంతి గతంలో సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. తాజా ఉత్తర్వులతో ఆమె సస్పెన్షన్‌పై దేవదాయశాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు కీలకపాత్ర



నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శాస్త్రీయ నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు కీలక పాత్ర పోషిస్తున్నారని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బగ్చీ అన్నారు. మంగళవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ అండ్ మూట్ కోర్ట్ కాంపిటీషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నేరాల తీరు మారిపోయిందన్నారు. సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని పోలీస్ కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. నేర నిరూపణకు అవసరమైన సాక్ష్యాలను సేకరించడంలోనూ, వాటిని భద్రపరచడంలోనూ ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు అవసరం ఎంతో ఉందన్నారు. రానున్న కాలంలో ఈ కోర్సు నేర్చుకున్న వారికి మంచి భవిష్యత్ ఉంటుంద న్నారు. ఈ జాతీయ సదస్సును వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. డీన్ ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ జోగయ్య, డాక్టర్ ఆశిష్, డాక్టర్ సౌమ్య పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలిలో మాటలయుద్ధం



- రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందంటూ వైసిపి సభ్యులు
- సోము వీర్రాజుపై బొత్స కామెంట్లు, తప్పుపట్టిన మంత్రి లోకేష్
- ఆధారాల్లేకుండా మాట్లొద్దని మంత్రి అనిత హితవు
- వైసిపి పాలనంతా ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే: అధికార పక్ష ఎమ్మెల్సీలు

సచివాలయం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శాసనమండలి 9వ రోజు మంగళవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన ప్రారంభమైంది. లఘు చర్చలో ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జంగిల్‌రాజ్ పాలన నడుస్తుందని ఆరోపించారు. వైసిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఎపి పోలీసు వెబ్‌సైట్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తెచ్చిన దిశ యాప్ పేరు మార్చి ఇప్పుడు యాప్ అద్భుతంగా ఉందంటున్నారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో శాంతి భద్రతలు క్షీణించాయని, ఫిర్యాదు చేసిన భాదితులపైనే రివర్స్ కేసులు పెడుతున్నారన్నారు. పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలపై ఎన్నికేసుల పెడుతున్నారో లెక్కే తెలియడం లేదన్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2019-24 అరాచక పాలన మరిచిపోలేక ఇప్పుడూ అదే ఉందని వైసిపి సభ్యులు అనుకుంటున్నారన్నారు. జగన్ తన బాబాయ్‌ను వారే చంపి నారాసుర రక్తచరిత్ర అని దుర్మార్గంగా రాశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నంబర్ 1 తెచ్చి సభలు, సమావేశాలు జరగకుండా అప్రజాస్వామికంగా వైసిపి సర్కారు వ్యవహరించిందన్నారు. అంగళ్ళలో చంద్రబాబుపై రాళ్ళదాడి చేసిందన్నారు. 1000మందిపై 307 సెక్షన్ కింద కేసులు పెట్టి 3నెలల పాటు వేధించి, హింసించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. 74ఏళ్ళ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి హింసించి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో మాస్కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి మరీ చంపిన ఘటనను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నారా లోకేష్ తెచ్చిన రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో మద్యం తాగితే చనిపోయేవారు... ఇప్పుడు పాలు తాగితే చనిపోతున్నారన్నారు. ప్రభుత్వ దాడులకు భయపడి ప్రజలు ఊళ్ళు వదిలి పారిపోతున్నారని, పల్నాడు జిల్లాలోని గురజాలలో 3వేల మంది ఊళ్ళు వదలి వెళ్లారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో చంద్రబాబు ఇంటివద్ద ఉన్న ప్రజావేదికను కూలగొట్టి తమ విధానాన్ని రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యేలా చెప్పారన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరినైనా నామినేషన్ వేయనిచ్చారా అంటూ ప్రశ్నించారు. మీరు అమలుచేసింది బ్లూ బుక్ అనాలా, ఎల్లో బుక్ అనాలా.. ఏ రాజ్యాంగమనాలి అని నిలదీశారు. గత ప్రభుత్వంలో శ్రీరామచంద్రుడి శిరచ్ఛేదనం చేసినప్పుడు నేను వెళ్తే నా ఒళ్ళంతా హూనం చేశారనడంతో సభలో నవ్వులు పూశాయి. ఓ తల్లిని పలకరించేందుకు వెళ్తే వైసిపి సర్కారు నాపై కేసు పెట్టిందని, ఆ కేసు వాయిదాలకు ఇప్పటికీ తిరుగుతున్నా అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్యాయులు, దురాగతాలకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించిన బొత్స అనంతరం సభ నుండి వాకౌట్ చేశారు. బొత్స వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ గత సర్కారు హయాంలో చిలకలూరిపేటలో ప్రధాని సభలో కనీస భద్రత కల్పించలేదని, ప్రధాని మాట్లాడే సమయంలో మైకులు కూడా పనిచేయలేదని, భద్రతా పరంగా అనేక లోపాలున్నాయని కేంద్రం నోటీసు జారీ చేసిందని గుర్తుచేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ముడుపులు చేతులు మారుతున్నాయని వైసిపి సభ్యులు మాట్లాడటం సరైంది కాదని, పెద్దల సభలో ఏదేని ఆధారాలు ఉంటే మాట్లాడాలి. అధారాలు లేకుండా మాట్లాడకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను చంపి శిరోముండనం చేసిన వారు ఇవాళ సభలో కూర్చున్నారన్నారు. రెడ్ బుక్ చూపించి ప్రజా నమ్మకాన్ని చూరగొని మరీ అత్యధిక స్థానాలు కూటమి ప్రభుత్వం కైవశం చేసుకుందని గుర్తచేశారు.



## అసెంబ్లీలో దివంగత మాజీ సభ్యులకు నివాళి

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల తొమ్మిదో రోజు మంగళవారం సభా కార్యక్రమాలు ప్రారంభం కాగానే ఇటీవల కన్నుమూసిన మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ రాజకీయ నేతలకు సభ నివాళి అర్పించింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ సభ్యుల మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సభలో సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. ప్రజా జీవితంలో వారు అందించిన విశేష సేవలను స్పీకర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పిడతల రాంభూపాల్ రెడ్డి (గిద్దలూరు), ఆసిఫ్ పాషా (విజయవాడ పశ్చిమ), డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ (రైల్వేకోడూరు), మృతి పట్ల స్పీకర్ సంతాపం తెలిపారు. అలాగే, గంటెల సుమన(పాకరాపేట), గుండ అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం), ఈలి వరలక్ష్మి (తాడేపల్లిగూడెం), ఎల్లవరం (ప్రస్తుత రంపచోడవరం) మాజీ ఎమ్మెల్యే రత్నాబాయి మృతి పట్ల సభ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ దివంగత నేతలందరూ చట్టసభల ద్వారా ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని స్పీకర్ కొనియాడారు. నేతల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ సభలోని సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దుతాం

### - మండలిలో మంత్రి నిమ్మల రామానాయుడు

సచివాలయం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: నీటి పారుదల రంగ సమర్ధ నిర్వహణకు లస్కర్ల వ్యవస్థ చాలా కీలకమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మండలిలో మంగళవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చే నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7224 మంది లస్కర్లకు గాను 1517మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. లస్కర్ల పదవీ విరమణ అనంతరం ఆ పోస్టులు ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడం వల్ల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వేంటనే లస్కర్ల వ్యవస్థ ప్రాధాన్యాన్ని గురించి తక్షణ చర్యలు తీసుకున్నామ న్నారు. 2025-26ఏడాదికి ఆఖరి ఎకరం వరకు నీరు అందించాలనే లక్ష్యంతో 1033మంది లస్కర్లను ఔట్‌సోర్సింగ్‌లో తీసుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం లస్కర్ల భర్తీ మాట అటుంచి, వాళ్ళ జీతాలు బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. ఆ బకాయిలు రూ.9.16 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తుచేశారు. లస్కర్ల రోజువారి జీతం రూ.350నుంచి రూ.550లకు నేడు కూటమి ప్రభుత్వం పెంచిన విషయం సభా దృష్టికి తీసుకొచ్చారు. గతంలో నీటి తీరువా పన్ను వసూలు చేస్తేనే లస్కర్ల జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు బడ్జెట్‌లో లస్కర్ల జీతాల కొరకు నిధులు కేటాయించామన్నారు. ఈ వ్యవస్థను చక్కదిద్దడంతో పాటు లాకులు షట్టర్లు, మరమ్మత్తులు కూడా చేయడం వల్ల ఫలితాలు బాగుంటాయని చైర్మన్ స్థానం లో ఉన్న మోషేన్ రాజు సూచించగా, ఆ సూచనను కూడా పాటిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళలో ఓ అండ్ ఎం పనుల నిమిత్తం రూ.200 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. అందువలనే ఎక్కడి కక్కడ షట్టర్లు లాకులు తుప్పు పట్టిపో యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఓఅ అండ్ ఎం పనుల కోసం రూ.780 కోట్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు.

## వైసిపి పాలనలో అన్ని శాఖలకు తాళాలు: మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని శాఖలకు తాళాలు వేసిన పరిస్థితి నెలకొందని, ముఖ్యంగా పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసి అభివృద్ధిని కుంటుపెట్టారని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైసిపి హయాంలో పశుసంవర్ధక శాఖలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, రైతులు, పశుపాలకులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించలేని దుస్థితి ఏర్పడిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పశువుల చికిత్సకు అవసరమైన మందులు లేవు, ఆధునిక పరికరాలు లేవు, ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉండగా, వాటిని చూసుకునే సిబ్బంది కూడా లేకుండా శాఖను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ ద్వారా మొత్తం 3176 కేంద్రాలు పనిచేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వీటిలో చాలా కేంద్రాలు పేరుకే పరిమితమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. రైతుల విరాళాలతో నిర్మించిన పాత భవనాలను కూడా సంరక్షించలేక, వాటిని శిథిలావస్థకు నెట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు.

## సునీల్ నాయక్ అరెస్ట్‌లో అనూహ్య పరిణామం

### - నాయక్‌ను ఎపి పోలీసులకు ట్రాన్సిట్ రిమాండ్ ఇవ్వడానికి పాట్నా కోర్టు నిరాకరణ



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: బీహార్ క్యాడర్ ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్ అరెస్ట్ విషయంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆయనను ఎపి పోలీసులకు ట్రాన్సిట్ రిమాండ్ ఇవ్వడానికి పాట్నా కోర్టు నిరాకరించింది. సరైన పత్రాలు లేకపోవడం, ప్రక్రియలో లోపాలను కారణంగా చూపుతూ ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. 2024లో ఎపిలో దాఖలైన ఓ ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు ఉండటం ఆయన అరెస్టుకు కారణమైంది. 2005 బ్యాచ్ ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్. ఎపిలో ఇంటర్ కేడర్ డెప్యుటేషన్‌పై పనిచేశారు. ప్రస్తుతం ఆయన పాట్నాలో బీహార్ ఫైర్ అండ్ హోం గార్డ్స్ ఐజిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2021లో తనను అరెస్ట్ చేసి, కస్టడీలో హింసించారని, హత్యాయత్నం చేశారని, అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ సభ్యుడు, ఇప్పటి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆరోపించారు. 2024లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత వారిపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఐపిసి సెక్షన్ 307 కింద సునీల్ నాయక్ సహా మరికొందరు పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం సునీల్ నాయక్ తన మాతృ రాష్ట్రానికి తిరిగివెళ్లారు. ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను అరెస్ట్ చేయడానికి ఎపి పోలీసులు బీహార్ వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో నాయక్‌ను ఆయన అధికారిక నివాసంలో అదుపులోకి తీసుకున్నారు.
అనంతరం ట్రాన్సిట్ రిమాండ్ కోసం పాట్నా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సునీల్ నాయక్‌ను అరెస్ట్ చేసిన పద్ధతిపై హోమ్ గార్డ్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా నాయక్ నివాసం వద్ద నిరసన తెలిపారు. పాట్నా ఈస్ట్ సిటీ ఎస్పీ భానుప్రతాప్ సింగ్ తన బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని వారిని సముదాయించారు. కోర్టుకు సమర్పించిన వివరాల ప్రకారం ఈ సంఘటన గురించి పాట్నా పోలీసులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకపోవడంతో హైకోర్టు దీనిని ప్రక్రియ లోపంగా పరిగణించింది.

## టిప్పర్ లారీ ఢీకొని ఒకరి మృతి

గూడూరు (నెల్లూరు), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్ నుండి నారాయణ మినీ బైపాస్‌కు పోవు దారిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని టిప్పర్ లారీ ఢీ కొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గూడూరు ఒకటవ పట్టణ ఎస్.ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు మృతుడు అంబేద్కర్ నగర్‌కి చెందిన మంద శ్రీనివాసులు(31)గా గుర్తించామన్నారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లగా టిప్పర్ లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడు గతంలో మున్సిపాలిటీ శానిటరీ వర్కర్‌గా పనిచేశారు. ప్రస్తుతం పెయింట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనంతరం మృతదేహాన్ని గూడూరు ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు.


## మార్చి 3న కాణిపాకం ఆలయం మూసివేత

కాణిపాకం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: పాక్షిక కేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయాన్ని మార్చి 3న మూసి వేస్తున్నట్లు ఆలయ ఇఒ కె.పెంచల కిషోర్ తెలిపారు. మార్చి 3న మధ్యాహ్నం 3.20 గంటలకు చంద్ర గ్రహణం సంభవిస్తున్నట్లు తెలిపారు. దీనితో 9 గంటల ముందు ఉదయం 6.20 గంటల నుండి ప్రధాన ఆలయంతోపాటు పరివార ఆలయాలు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, శ్రీమణికంఠేశ్వరాలయం, శ్రీవరదరాజ స్వామి ఆలయంలను మూసివేస్తున్నట్లు తెలిపారు. దర్శనములతో పాటు ఆర్జిత సేవలను పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. తిరిగి గ్రహణానంతరం రాత్రి ఆలయాలు తెరచి సంప్రోక్షణ, ఆలయశుద్ధి, పుణ్యాహావాచనం, గ్రహణ శాంతి అభిషేకం కార్యక్రమాలను ఏకాంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 4న ఉదయం నుండి భక్తులకు స్వామివారి దర్శనాలు వుంటుందని ఇఒ పెంచల కిషోర్ తెలిపారు.

## మెడికల్ మాఫియాపై చర్యలేవీ?

సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సాలూరు పట్టణ ఇంకా రూరల్ ప్రాంతాల్లో అనధికార వైద్య సేవలు నియమ నిబంధనలు దాటుతున్నా, ఆర్ఎంపి ఇంకా పిఎంపి అని చెప్పుకొనే సంచి వైద్యులు, అలాగే మెడికల్ మాఫీయాపై చర్యలు లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో మెడికల్ షాపులను తరుచు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు నిర్వహించి కేసులు ఇంకా మెడికల్ స్టోర్స్ సీజ్ చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. అలాగే డ్రగ్ సర్టిఫికెట్ లేకపోయినా మెడికల్ స్టోర్స్ రన్ చేయడం ఇంకా పెద్ద విచిత్రం. అంతేకాకుండా రూరల్ ఏజెన్సీలో కాకుండా పట్టణంలో కూడా సంచి వైద్యులకు సూదిమందు, మందుబిల్లలు సప్లై చేయడమే కాకుండా మెడికల్ షాప్ ముసుగులో వైద్యం అందించి అమాయక పేషెంట్స్‌ను టార్గెట్ చేస్తు మెడికల్ మాఫీయ లక్షలు ఆర్జిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే మెడికల్ దందాపై జిల్లా డ్రగ్ నియంత్రణ అధికార యంత్రాంగం కొరడా జులిపించడం లేదని, ప్రస్తుతం అలాంటి తనిఖీలు తగ్గి పోయాయని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్ఎంపి అలాగే పిఎంపి అనే సంచి వైద్యులు ప్రతిరోజూ గ్రామాలలో తిరుగుతూ గ్రామస్తులకు ఇంకా గిరిజన రోగులకు చికిత్స పేరుతో మందులు ఇస్తున్నారని పలువురు ఆక్షేపిస్తున్నారు. అలాగే సర్కార్ దవాఖాన పై భరోసా లేక ఇంకా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేని గ్రామస్తులు, గిరిజనులకు సంచి వైద్యులే పెద్ద డాక్టర్లుగా చెలామణి అవ్వడం చాలా విచారకరం. అందువలన వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని అధిక సొమ్ము వసూల్ చేస్తున్నా వీరిపై చర్యలు లేకపోవడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మెడికల్ షాపులు ప్రిస్క్రిప్షన్ లేకుండా రోగులకు మెడిసిన్ ఇవ్వడం నేరమని తెలిసినా దందా సాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అమాయక రోగులకు అధిక మోతాదు మందులు ఇవ్వడంతో ప్రాణాపాయం కలుగుతుందనే ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. ఇలా పేషెంట్లతో చెలగాటం ఆడుతున్న తప్పిదాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.
**డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వార్నింగ్:** సాలూరు టౌన్, ఇంకా గ్రామాల్లో ఉన్న మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెడికల్ స్టోర్స్ నిర్వహించకపోతే మా దృష్టికి తీసుకురావాలని మన్యం జిల్లా ఇన్‌చార్జ్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.యుగంధర్ తెలిపారు. గతంలో టౌన్, రూరల్‌లో కొన్ని మెడికల్ షాపులపై కేసులు నమోదు చేసి యాక్షన్ తీసుకున్నామని క్లారిటీ ఇచ్చారు.

# తిరుమల సమాచారం



## భక్తులకు మరిన్ని సేవలకు కార్యాచరణ

తిరుమల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలతోపాటు తిరుపతిలోని వివిధ విభాగాల్లో కొన్నేళ్ళుగా పేరుకుపోయిన నిరుపయోగమైన వస్తువులను, ఇనుప వస్తువులను ఇతరత్రా వాటిని తొలగించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. ఈ నిరుపయోగ వస్తువులు తరలించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యచౌదరి మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాల్లో ఉన్న నిరుపయోగ వస్తువులను గుర్తించి పదిహేనురోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. ఆరు నెలలకోసారి ప్రతి విభాగంలో ఈ నిరుపయోగ వస్తువులను తొలగించేందుకు షెడ్యూల్ రూపొందించాలన్నారు. వేలంద్వారా ఆ వస్తువులను ఎప్పటికప్పుడు విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అభిప్రాయ సేకరణ (ఫీడ్ బ్యాక్) వ్యవస్థ అద్భుత ఫలితాలనిస్తోందని, దీన్ని ఇదేవిధంగా కొనసాగించాలని తెలిపారు. కళ్యాణకట్ట, లగేజ్ సెంటర్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. భక్తులు విరాళాలు అందించేందుకు వీలుగా తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో కూడా కియోస్క్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన పలు ఇంజినీరింగ్ పనుల పురోగతిపై అదనపు ఇఒ చౌదరి సమీక్షించారు. ఈ సమావేశంలో సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్, రవాణ జిఎం శేషారెడ్డి, పిఆర్ఒ నీలిమ ఇతర విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.




## వేడుకగా తిరుపతి నగర 896వ ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: ఒకప్పుడు చిన్న గ్రామంగా ఉన్న తిరుపతిని పూర్వకాలంలో వెంకటనాథపురం, గోవిందపట్నం అని పిలిచేవారని చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. తిరువెంగడం యాదవ రాజుల పాలనలో తిరుపతి అభివృద్ధి చెందిందని, నగరాన్ని సుసంపన్నంగా తీర్చిదిద్దినట్లు చరిత్ర చెబుతోంది. కాలక్రమేణా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందిన తిరుపతి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని రాయలసీమ రంగస్థలం సంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, మేధావులు తెలిపారు. క్రీస్తుశకం 1118 సంవత్సరంలో తిరుపతి ఆవిర్భవించినట్లు కొన్ని శాసనాలు స్పష్టంగా తెలియజేస్తున్నా, పవిత్రక్షేత్రం తిరుపతి నగర పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాయలసీమ రంగస్థలం కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వందలాది మంది కళాకారులు పురాణ పురుషుల వేషధారణలో తిరు నగర వీధుల్లో గోవింద నామసంకీర్తనలతో భజనలు, కోలా టాలు చేస్తూ విశేష ప్రదర్శనలు ఇచ్చారు. నగరమంతా ఆధ్యాత్మిక ఉత్సా హంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాద రెడ్డి, సంకీర్తన మండలి సభ్యులు వాసుదేవరెడ్డి, మునినాధ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, భాస్కరాచారి, అన్నారెడ్డి రాజశేఖర్, హరినాథ్, మిట్టపల్లి బ్రహ్మానందం, సిద్దవరం వెంకటాద్రి, అరుణ, విగ్రహాల కళ్యాణి పాల్గొన్నారు.

## ఆర్డిటి రక్షణకై పోస్టు కార్డు ఉద్యమం

### - వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి వెల్లడి



అనంతపురం సిటీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఆర్డిటిని రక్షించుకోకపోతే ఆర్డిటికి వచ్చే నష్టమేమీ లేదని, నష్టపోయేది పేదలేనని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లా డుతూ, ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూ వల్ చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి ఉద్యమాలు చేపట్టాయన్నారు. మతాన్ని బూచిగా చూపి ఆర్డిటిని అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆర్డిటి పరిరక్షణ కోసం వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో సేవ్ ఆర్డిటి పేరుతో లక్ష మందితో పోస్టు కార్డులను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి పంపించనున్నట్లు తెలిపారు. తలారి రంగయ్య మాట్లాడుతూ మార్చి 10న కుందుర్పిలో సేవ్ ఆర్డిటి పేరుతో నాలుగు భాషల్లో ప్రధాని మోడీకి లక్ష పోస్టు కార్డులు పంపే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామన్నారు. ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేపట్టాలని, బ్యాంకు ఖాతాల్లో ఉన్న నిధులపై ఫ్రీజ్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి పంపించనున్న పోస్టు కార్డులను విడుదల చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహనరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జడ్పిటిసి నాగరాజు, వైసిపి సీనియర్ నాయకులు ధనుంజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

రామభద్రపురం (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల గోడును అర్థం చేసుకొని తక్షణమే ఆదుకొని వారికి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అసోసియేషన్ అండ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆరికతోట గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న 42ఎకరాల అగ్రిగోల్డ్ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ మాట్లాడుతూ, 2005వ సంవత్సరంలో అగ్రిగోల్డ్ సంస్థ పేరుతో కేవలం రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టి 8 రాష్ట్రాలలో ప్రజల వద్ద నుండి వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారని అన్నారు. ప్రజల వద్ద నుండి దోపిడీ చేసిన సొమ్ముతో 285 బినామి కంపెనీలు పెట్టారని ఆరోపించారు. అలాగే సుమారు 30వేల ఎకరాల వరకు భూములను కూడా వివిధ రాష్ట్రాల్లో కొనుగోలు చేశారని అన్నారు. ఆ భూములలో ఎర్రచందనం, జీడి, మామిడి టేకు తదితర పంటలు ఉన్నాయని తెలిపారు. 2014 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆధ్వర్యంలో 24 ఎకరాల అగ్రిగోల్డ్ భూములను అటాచ్మెంట్ చేసి 10 లక్షల మందికి రూ.20 వేలు చొప్పున అగ్రిగోల్డ్ బాధితులు ఖాతాలలో జమ చేశారని గుర్తుచేశారు. ఇంకా 12 లక్షల మంది వరకూ బాధితులు ఉన్నారని, వారి బాధను కూడా ఈ ప్రభుత్వం అర్థం చేసుకొని వారి ఖాతాలలో కూడా డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వము చొరవ తీసుకొని అగ్రిగోల్డ్ సంస్థ భూములను కోర్టు పరంగా వేలం వేసి భాదితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## విజయవాడలో పాల శాంపిల్స్ సేకరణ

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: రాజమండ్రిలో కల్తీపాల దుర్ఘటన చోటు చేసుకోవటంతో ఎన్టీఆర్ జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు విజయవాడ పట్టణంలో లూజు పాల విక్రేతలపై దాడులు చేసి వారి నుండి పాల శాంపిల్స్ సేకరించి నాణ్యత పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని విమ్టా ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా కృష్ణలంక, కరెన్సీ నగర్, పంటకాలువ రోడ్డు, ప్రసాదంపాడు, గురునానక్ కాలనీ, తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి మొత్తం 7శాంపిల్స్ సేకరించారు. పాలు కల్తీపై అనుమానం ఉంటే ప్రజాసంరక్షకు అధికారులకు, ఫుడ్‌సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**జలజీవన్ మిషన్ పనుల్లో వేగం పెంచండి: కలెక్టర్**

ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జలజీవన్ మిషన్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు.

## బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

చంద్రగిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఏం కష్టం వచ్చిందో తల్లీ కన్నవాళ్ళకు కడుపుకోత మిగిల్చి కడతేరిపోయావంటూ కంటతడి పెట్టించిన విషాదకర దుర్ఘటన తిరుపతి జిల్లా ఏ.రంగంపేట సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మోహన్‌బాబు యూనివర్సిటీలో బి.టెక్ ఈసీఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న భువన(23) యువతి వర్సిటీ సమీపంలోని ప్రైవేటు హాస్టల్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పుంగనూరు నియోజకవర్గంలోని మంగళం గ్రామానికి చెందిన జానకమ్మ, సురేందర్‌రెడ్డి దంపతుల ఇద్దరు కుమార్తెలు భువన బి.టెక్ ఫైనల్ ఇయర్, ఉజ్వల సెకండ్ ఇయర్ మోహన్‌బాబు యూనివర్సిటీలో చదువుతున్నారు. 96శాతం మార్కులతో మెరిట్ విద్యార్థినిగా క్యాంపస్ సెలక్షన్స్‌లో ఇన్ఫోసిస్‌కు ఏడాదికి రూ.17 లక్షల ప్యాకేజీతో కొలువును సాధించింది. ఎదిగిన బిడ్డ చేతికి అందివచ్చిన వేళ అంతా బాగానే వుందని తల్లిదండ్రులు, చెల్లెలు సంతోషపడుతుండగా హఠాత్తుగా ఊహించని రీతిలో భువన ఆత్మహత్యకు పాల్పడటం అనుమానాలను రేకెత్తిస్తున్నది. సోమవారం రాత్రి విద్యార్థినులు భోజనం ముగించుకుని వచ్చాక భువన గది తలుపులను ఎంత కొట్టినా తీయకపోవడంతో హాస్టల్ నిర్వాహకులు తలుపులు పగలగొట్టారు. అప్పటికే భువన ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి వుండటాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ అరుణాచలం సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ అరుణాచలం కేసు నమోదు చేసి భువన మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.


## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త: కర్నూలు నగర పరిధిలోని బెంగళూరు బైపాస్ రోడ్డుపై మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో యువతి అక్కడికక్కడే మృతి చెందగా, యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతురాలు భైరవి(28) స్థానిక ఆశోక ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, సాయంత్రం 7 గంటల తర్వాత తన విద్యార్థులతో కలిసి బయటకు వెళ్లిన భైరవి టీ తాగి తిరిగి రోడ్డును దాటుతున్న సమయంలో డోన్ వైపు నుంచి అతి వేగంగా వచ్చిన బైక్ ఆమెను ఢీకొట్టింది. దాంతో భైరవి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. బైక్ నడిపిన అరవింద్ (23) తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అరవింద్ డోన్ నుంచి కర్నూలు వైపు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మట్టిమిద్దె కూలి.. మహిళ మృతి

నందికొట్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో మట్టిమిద్దె కూలి గ్రంధి లక్ష్మీదేవి (75) అనే వృద్ధురాలు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. గ్రంధి లక్ష్మీదేవి జమాల్ బాష ఇంటిలో జొన్నలు ఆడించే పిండి పట్టించుకునేందుకు వెళ్లగా హఠాత్తుగా మట్టిమిద్దె పైభాగం ఒక్కసారిగా కూలిపోవడంతో వృద్ధురాలు మట్టికింద ఇరుక్కొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అదే సమయంలో జొన్నలు పట్టించుకునేందుకు వచ్చిన కురువ సాలమ్మపై మట్టిమిద్దె పడటంతో ఆమె తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## లోకేష్ పనితీరును ప్రశంసించిన హైకోర్టు



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఎపి పర్యాటక కీర్తి కిరీటంగా విశాఖ

- రూ.8,650 కోట్ల పెట్టుబడులతో ఒప్పందాలు ● యాంకర్ హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అభివృద్ధి ● శాసనసభలో మంత్రి దుర్గేష్



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖపట్నం ఒక కలికితురాయి అని, దానిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు. విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. నూతన పర్యాటక పాలసీ (2024-29)తో విశాఖను యాంకర్ హబ్‌గా చేస్తూ హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో సింహాచలం, బౌద్ధ, బీచ్, ఎకో టూరిజం థీమాటిక్ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సిఐఐ సమ్మిట్ ద్వారా రూ.8,650కోట్ల విలువైన 50 ఒప్పందాలు కుదిరాయని, తద్వారా ఒబెరాయ్, తాజ్, మేఫెర్, అట్మాస్పియర్ కోర్ వంటి ప్రముఖ హోటల్ సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులో 16 ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించిందన్నారు. తద్వారా విశాఖలో 2858 రూమ్‌ల ఏర్పాటుకు రూ.4098 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ ద్వారా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ. 28.87 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, భీమిలి దగ్గర గోస్తనీ బ్యాక్ వాటర్స్ తదితర ప్రాంతాల్లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ప్రారంభమయ్యాయన్నారు. 6 నెలల్లో 25 కంటే ఎక్కువ కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖలో ప్రభుత్వం, ట్రావెల్ మార్ట్‌తో కలిసి తొట్లకొండ, బావికొండ లను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలని ప్లాన్‌చేస్తోందన్నారు. విశాఖ, భువనేశ్వర్, కోల్‌కత్తా, విశాఖపట్నం, చెన్నై ట్యూటికోరన్‌ను సీ క్రూజ్ సర్క్యూట్‌గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశామన్నారు. విశాఖ-అరకు సీ ప్లేన్, హెలీ టూరిజం, విశాఖ- చెన్నై- పుదుచ్చేరి క్రూజ్ సర్వీసులను బలోపేతం చేస్తున్నామన్నారు. హైదరాబాద్- విశాఖపట్నం మధ్యలో క్యారవాన్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో విశాఖ నుండి భీమిలీకి మధ్య ఉన్న సందర్శక ప్రాంతాలన్నీ పర్యాటకుడు సందర్శించేలా ప్రారంభించబడిన హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సుల ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. భారత్ మండపం తరహాలో ఎపిలో ఆంధ్రా మండపాన్ని అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. తద్వారా విశాఖలోని బీచ్‌లను అభివృద్ధి చేయాలని, విశాఖలోని ఎకనమిక్ రీజియన్ క్రింద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఈ రంగానికి ఊతమిచ్చినట్లు అయ్యిందన్నారు. తద్వారా స్థానికులకు ఉపాధి కల్పించేలా హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానం తీసుకొచ్చి 490 హోమ్ స్టేలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

**సిఆర్‌జెడ్ నిబంధనలపై స్పష్టత**

ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు కోరిన విధంగా బీచ్ రోడ్డులో నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న సీఆర్ జెడ్ జోన్ 3 నుండి జోన్ 2కి మార్చే అంశాన్ని అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. 'సిఆర్ జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా తమ ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పర్యాటకులు విదేశాలకు వెళ్లకుండా విశాఖలోనే అంతర్జాతీయ స్థాయి ఎంటర్ టైన్‌మెంట్ హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుదేలైన పర్యాటక రంగాన్ని మళ్లీ పట్టాలెక్కించామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో విశాఖ పట్నం, అమరావతి, తిరుపతిలను మూడు హబ్‌లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర పర్యాటక రంగానికి తాము చేస్తున్న కృషి, ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నా యన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పర్యాటక కార్యక్రమాలు చేపట్టి పర్యాటకాభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## జగన్ వదిలేసిన బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించింది

**- మంత్రి నాదెండ్ల మనోహర్**

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: వైకాపా ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల సంస్థ ద్వారా రూ.40,750 కోట్ల రుణాలు తీసుకుని రూ.18900 కోట్లే తిరిగి చెల్లించారని, మిగిలిన సొమ్మును మళ్లించారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జగన్ ప్రభుత్వం బకాయి పెట్టిన అప్పుల్లో, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.24,296 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. చంద్రబాబు గతంలో సిఎంగా ఉన్నప్పుడు దీపం పథకం కింద 30.80 లక్షల దీపం గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, జగన్ హయాంలో కేవలం 1.72 లక్షల కనెక్షన్లే ఇచ్చారని విమర్శించారు. దీపం-2 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.3100 కోట్లతో 3.70 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని వివరించారు. నాడు ఇంటింటికీ రేషన్ పంపిణీ పేరిట వాహనాలు ఏర్పాటుచేసి రాష్ట్ర ఖజానాకు రూ.3 వేల కోట్ల నష్టం కలిగించారని మంత్రి దుయ్యబట్టారు. ఆహార, పౌరసరఫరాల శాఖ గ్రాంట్లపై శాసనసభలో చర్చ అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడారు.

## పశుగణాభివృద్ధికి తోడ్పాటునివ్వాలి: యార్లగడ్డ



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త: రాష్ట్రంలో రోజురోజుకీ తగ్గిపోతున్న పశుసంపదను కాపాడేందుకు ప్రభుత్వం తరుపున పలు చర్యలు చేపట్టాల్సి ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అసెంబ్లీలో సూచించారు. మంగళ వారం శాసనసభ సమావేశాల్లో యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఒంగోలు ఆవులు, ఎద్దులను అక్రమంగా బంగ్లాదేశ్‌కు తరలించారని ఆరోపించారు. పశుపోషణ భారంగా మారటంతో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. పశుసంపదను పరిరక్షించేందుకు మండల కేంద్రాల్లో అధునాతన వసతులతో పశువైద్యశాలలు నిర్మించాలని, సరిపడ సంఖ్యలో వైద్యులను నియమించాలన సూచించారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పశువుల అక్రమరవాణాను అరికట్టాలని కోరారు. గన్నవరం ఎన్‌టిఆర్ పశు వైద్య కళాశాలకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంబంధిత మంత్రికి విజ్ఞప్తి చేసారు.

**తిరుమల పవిత్రతను కాపాడాలి**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడాలని ఇందుకోసం కఠిన చట్టాలను రూపొందించాలని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకర్లతో గత వైసిపి ప్రభుత్వంలో నెయ్యిలేకుండా కేవలం రసాయనాలతో లడ్డూలు తయారు చేసి మహాపచారం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. లడ్డూ కల్తీ కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గత పాలకమండళ్ళ పాత్రపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రిని కోరారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

**ఎమ్మెల్యే వేమిరెడి ప్రశాంతిరెడ్డి**

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళలు, పిల్లల కోసం ఎంతో కృషి చేస్తున్న అంగన్‌వాడీలకు ఇస్తున్న గౌరవవేతనం సరిపోవడం లేదని, వారికి వేతనాలు పెంచాలని కొవూరు ఎమ్మెల్యే వేమిరెడి ప్రశాంతిరెడ్డి కోరారు. మహిళా శిశు సంక్షేమంపై చర్చలో ఆమె మాట్లాడుతూ ఏడాదిలో 30 రోజులు అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, గౌరవవేతనం పెంచాలని కోరారు. కనీసవేతనాలు ఆధారంగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అలాగే తక్కువ వేతనాలు పొందుతున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని, వారికి అమలు చేయాలని కోరారు. మరో సభ్యురాలు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉత్పత్తులను పూర్తిగా జిసిసి ద్వారా కొనగోలు చేసేలా చూడాలని, జిఓ నెంబరు 3 రద్దయిందని, దీన్ని పునరుద్ధరించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ రేషన్‌కార్డులకు సంబంధించి మరొకసారి హౌస్‌హోల్డ్ సర్వే చేయాలని అన్నారు. పెళ్లయిన తరువాత పిల్లలు వేరే కాపురం పెట్టుకుంటే వారికి వేరే కార్డుఇవ్వడం లేదని, ఔట్‌సోర్సింగ్‌లో చేరిన వారికి కార్డులు ఇవ్వడం లేదని, వారికి తెల్లకార్డులు ఇవ్వాలని కోరారు.

## రూ. 500 కోట్ల సాస్కీ నిధులతో గురుకుల భవనాలు

విజయవాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి: బిసి సంక్షేమ శాఖ గ్రాంట్లపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో 20 బిసి గురుకులాల్లో కొత్త భవనాల నిర్మాణానికి సాస్కీ పథకం కింద రూ. 500 కోట్లు, 10 బిసి గురుకుల పాఠశాలలకు, 6 గురుకుల పాఠశాలన్ని బాలికల జూనియర్ కళాశాలలుగా మార్చుతున్నామని సవిత వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు బిసి విద్యార్థులు చదువుకోవడం ఇష్టం లేదని, అందుకే ఆయన హయాంలో హాస్టళ్ళు, గురుకులాలకు సరిపడా నిధులివ్వలేదని ఆరోపించారు. వైకాపా హయాంలో డైట్‌చార్జీల కింద రూ.110 కోట్ల బకాయిలు పెట్టారని తమ ప్రభుత్వం ఆ మొత్తం చెల్లించిందన్నారు. ఆదరణ 3.0 పథకానికి రూ.1000 కోట్లతో ఆధునిక పరికరాలు ఇస్తున్నాం. ఏప్రిల్ 1 నుంచి మగ్గం నేసే చేనేతలకు 200 యూనిట్లు మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని వివరించారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఇటీవలే రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్ నియమించాం. చట్టసభల్లో బిసిలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపాం. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లకు చర్యలు తీసుకుంటున్నాం అని మంత్రి తెలిపారు.

## నాలుగు వ్యవసాయ వర్సిటీల ప్రొఫెసర్లకు హైకోర్టులో ఊరట!

విజయవాడ, ఫిబ్రవరి24 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలోని నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. తమ పదవీ విరమణ వయసును 62 నుంచి 65 ఏళ్లకు పెంచకపోవడాన్ని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయసు పెంచి, వ్యవసాయ శాఖ పరిధిలోని వారికి పెంచకపోవడం వివక్ష చూపడమేనని, ఇది రాజ్యాంగంలోని అధికరణ 14కు విరుద్ధమని జస్టిస్ బట్టు దేవానంద్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ, ఎపి ఫిషరీస్ యూనివర్శిటీల పరిధిలో పదవీ విరమణ చేయనున్న పిటిషనర్లను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సర్వీసులోనే కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఈ యూనివర్సిటీలలో పదవీ విరమణ వయసు పెంచడానికి వీల్లేదంటూ ఫిబ్రవరి 15న వ్యవసాయశాఖ స్పెషల్ సిఎస్ జారీ చేసిన ఆదేశాలను కూడా హైకోర్టు సస్పెండ్ చేసింది. ప్రభుత్వం దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. గతంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని వర్సిటీల్లో యూజిసి స్కేల్స్ పొందుతున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును ప్రభుత్వం 62 నుంచి 65 ఏళ్లకు పెంచింది. అయితే, వ్యవసాయ శాఖ పరిధిలోని నాలుగు వర్సిటీలకు ఈ ప్రయోజనాన్ని వర్తింపజేయలేదు. దీంతో ప్రొఫెసర్లు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై గతంలో సింగిల్ జడ్జి విచారణ జరిపి, ఇది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొన్నారు. అనంతరం పిటిషనర్లు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా, తాజా విచారణ జరిగింది. విచారణకు హాజరైన వ్యవసాయశాఖ స్పెషల్ సిఎస్, కాంపిటెంట్ అథారిటీ నిర్ణయం మేరకే పదవీ విరమణ వయసు పెంపు ప్రతిపాదనలను తిరస్కరించినట్లు తెలిపారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఈ ప్రభుత్వం ఎందుకు సమర్థిస్తోందని, తిరస్కరించడానికి గల కారణాలను స్పష్టంగా చెప్పలేదని ప్రశ్నించింది. ఉన్నత పదవుల్లో ఉన్నవారి ఆలోచనలు తెలుసుకోకుండా అధికారులు ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ప్రభుత్వాన్ని నిలదీసింది.

## మార్చి 6 నుంచి 8 వరకు ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేకం

**- ఉత్సవాల పటిష్ట ఏర్పాట్లు**



ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: మార్చి 6 నుంచి 8 వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక మహోత్సవం 12 ఏళ్లకోసారి జరిగే కుంభాభిషేకం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడించారు. దేశ విదేశాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని అంచనా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది ఎదురు కాకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవికశక్తి పునరుద్ధరణకు కుంభాభిషేకం మహోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. కుంభాభిషేక మహోత్సవం 2026 నిర్వహణపై ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈవో వీకే శీనా నాయక్ తదితరులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ కంచికామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి చేతులమీదుగా కనక దుర్గమ్మ ప్రధాన ఆలయ శిఖర విమానగోపురానికి అభిమంత్రించిన అనేక పుష్కర మహా జీవనదులు, సముద్రోదకములతో కుంభాభిషేకం జరుగుతుందని వివరించారు. మహోత్సవానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హాజరవుతారన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు సమన్వయ శాఖల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**సామాన్య భక్తులకు పెద్దపీట: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ:** కుంభాభిషేకం హోత్సవాల సమయంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేయనున్నామని, మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అత్యుత్తమ ప్రమాణాలతో భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రోజుకు మూడు లక్షల మంది వచ్చినా ఇబ్బంది లేకుండా పూర్తి సన్నద్ధతతో రాజీలేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**భక్తుల భద్రతకు భరోసా: సిపి ఎస్వీ రాజశేఖరబాబు:** భక్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ పటిష్ట బందోబస్తుకు ఏర్పాట్లు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు తెలిపారు. కుంభాభిషేక మహోత్సవానికి కూడా లక్షలాదిమంది భక్తుల హాజరవుతారని అంచనా వేస్తున్నామని, ఇందుకు తగ్గట్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఆలయ ప్రధాన అర్చకులు లింగంభొట్ల దుర్గాప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు షణ్ముఖ శాస్త్రి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాల గురించి వివరించారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో డయేరియాపై సిఎం చంద్రబాబు సమీక్ష

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీకాకుళంలో కలకలం సృష్టిస్తున్న డయేరియా అంశంపై ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ విషయంపై జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. డయేరియా బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. వారికి స్వస్థత చేకూరేంత వరకు చికిత్సలు జరిపించాలన్నారు.

మంగళవారం ఈ ఘటనపై వేర్వేరుగా రెండుసార్లు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. శ్రీకాకుళం నగరంలో రోడ్డు మరమ్మతుల పనుల కారణంగా డయేరియా వ్యాపించిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఘటనలో మొత్తం 65 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పారు.

చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, ప్రస్తుతం వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని అధికారులు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఏ ఒక్కరికి ప్రాణాపాయ పరిస్థితి తలెత్తకుండా ఎంత ఖర్చయితే అంత పెట్టాలని సీఎం చంద్రబాబు వైద్యులను ఆదేశించారు.



క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా ఉత్సవాలు ప్రారంభిస్తున్న శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు

## ప్రజాప్రతినిధులకు 'ఆట'విడుపు

**- ప్రారంభమైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడాపోటీలు**

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారంలో తలమునకలుగా ఉండే ప్రజాప్రతినిధులకు క్రీడాపోటీలు నిర్వహించటం వల్ల వారికి మానసిక ప్రశాంతత లభిస్తుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వివిధ అంశాల్లో మూడురోజులు పాటు జరిగే క్రీడా ఉత్సవాలు-2026ను మంగళవారం సాయంత్రం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజుతో కలిసి ప్రారంభించారు. ముందుగా క్రీడాజ్యోతిని వెలింగించిన అనంతరం జరిగిన సభలో జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఇది కేవలం ప్రజాప్రతినిధులకు ఆటవిడుపుగా ఉండేందుకు నిర్వహిస్తున్నామని, ఇందులో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేసారు. ఈసారి అసెంబ్లీలో 70శాతం మంది యువ ఎమ్మెల్యేలు ఉన్నారని వారి ఉత్సాహం క్రీడానైపుణ్యం ఈపోటీలకు మరింత ఆహ్లాదాన్నిస్తుందన్నారు. క్రీడల ముగింపు రోజు ఎమ్మెల్యేలు తమ కుటుంబసభ్యులతో కలిసి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని, ఆరోజు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, అనంతరం బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు. మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ పార్టీలు, వ్యక్తుల మధ్య ఉండే చిన్న చిన్న విబేధాలను మర్చిపోయి కలిసిమెలసి ఉండేందుకు ఈ క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు. ప్రజాప్రతినిధులు క్రీడల్లో పాల్గొనటం ద్వారా రాష్ట్రంలోని యువతకు క్రీడలపట్ల ఆసక్తి కలుగుతుందని అభిప్రాయపడ్డారు. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మార్చాలనే ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు, ప్రభుత్వ విప్‌లు జివి.ఆంజనేయులు, పి.అనురాధ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, శాప్ విసి ఎస్.భరణి తదితరులు పాల్గొన్నారు.



టీ20 క్రికెట్ టోర్నమెంట్ విజేత పుదుచ్చేరికి ట్రోఫీ అందిస్తున్న డిజిపి

## ఐపిఎస్‌ల టీ20 క్రికెట్ టోర్నీ విజేత పుదుచ్చేరి

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: అఖిల భారత పోలీస్ క్రీడా నియంత్రణ మండలి (న్యూఢిల్లీ) ఆధర్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 2వ అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ 2025-26 పోటీలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 10 జట్లు టీ 20 క్రికెట్ టోర్నమెంటులో పాల్గొన్నాయి. హోరాహోరీగా జరిగిన టోర్నీ సెమీఫైనల్‌లో పుదుచ్చేరి తమిళనాడును, అండమాన్, తెలంగాణ జట్లను ఓడించి ఫైనల్‌కు చేరాయి. రెండు కేంద్రపాలిత ప్రాంతాల జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో పుదుచ్చేరి పోలీసు జట్టు అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ జట్టును 43 పరుగుల తేడాతో ఓడించి విజేతగా నిలిచింది. అండమాన్ నికోబార్ ఐలాండ్స్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా, మొదట బ్యాటింగ్ చేసిన పుదుచ్చేరి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. జట్టులోని రాజు అత్యధికంగా 51 పరుగులు చేసి జట్టును పటిష్టమైన స్థితిలో నిలిపారు. అండమాన్ జట్టులోని యశ్వంతరావు అత్యద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 51 పరుగులిచ్చి 4 వికెట్లను తీశారు. జట్టులోని మరో బౌలర్ సి.పి. యాదవ్ పొదుపుగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 వికెట్లను తీశారు. 193 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభంచిన అండమాన్ 18.3 ఓవర్లలో 158 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు శుభారంభం ఇచ్చినా ఆ తరువాత వచ్చిన బ్యాట్స్‌మెన్లు తక్కువ స్కోర్లకే వెనుదిరగడంతో అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్ జట్టు రన్నరప్ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పుదుచ్చేరి బౌలర్లలో బి. ప్రభు అత్యద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి హ్యాట్రిక్ సాధించాడు. ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్స్, మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, టీ20 క్రికెట్ టోర్నీ విజేత పుదుచ్చేరి, రన్నరప్‌గా నిలిచిన అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ జట్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు. టోర్నీ ఆసాంతం తన ఆల్ రౌండర్ నైపుణ్యంతో అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్‌లో రాణించిన బి. ప్రభు "మ్యాన్ ఆఫ్ ద సిరీస్", "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్"లుగా ఎంపికయ్యారు. బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా ఏపీకి చెందిన రాఘవ రాహుల్, బెస్ట్ బౌలర్‌గా కే.పి. యాదవ్ అండమాన్, బెస్ట్ ఫీల్డర్‌గా మహమ్మద్ హాసన్ అండమాన్ ఎంపికయ్యారు. విజేతలకు డిజిపి హరీష్ కుమార్ గుప్తా ట్రోఫీని బహూకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిజి మధుసూదనరెడ్డి, ఐజి కె.వి. మోహనరావు, డిఐజి అన్బురాజన్, విజయవాడ నగర కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, ఐజిలు శ్రీకాంత్, బి. రాజకుమారి, రవిప్రకాష్, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదలీ

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వివిధ విభాగాల్లో, హోదాల్లో పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను మంగళవారం ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్రంలో పాలనాపరమైన మార్పులు, చేర్పుల్లో భాగంగానే ఈ బదిలీలు జరిగాయి. రాష్ట్రంలోని అధికారులపై ఎప్పటికప్పుడు వస్తున్న ఫీడ్ బ్యాక్, ఇతర అంశాలు కూడా ఇందుకు కారణమైనట్లు తెలుస్తోంది. దీంతో ఇంత భారీ ఎత్తున బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది. బదిలీ అయిన అధికారులు తక్షణం కొత్త విధుల్లో చేరాల్సి ఉంటుంది. బదిలీ అయిన డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లలో మధుసూదన లంబాడి, జి. సుజాత, ఆర్ శివరాముడు, మడకం సావిత్రి, వై.నరేంద్రనాథ్ రెడ్డి, ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, బొండాడ నీలకంఠరావు, బి.అనురాధ, బి.రజనీకాంత్, వై.సుస్వాగతం, కె.పోశియ్య, ఎంవీఎస్ నారాయణరెడ్డి, డి.ఎలీషా, బొంతు రత్నకుమార్, కె.సాంబశివరావు, కంచరణ రాములు, కె.మాధవ కృష్ణారెడ్డి, ఎం.సూర్యారావు, రాచర్ల అప్పలరాజు, జి.వెంకటేష్, తడ్డి గోవింద, పాత్రుని మధుసూదనరావు, బి.శివరామిరెడ్డి, మరడాన అరుణకుమారి, మహబూబ్ బాషా ఉన్నారు.వడబోయన పద్మావతి, బి.సోమల, కాకర ఆనందరావు, జి.నాగరాజు, జి.విజయలక్ష్మి, కె.సుధారాణి, పెంచల ప్రభాకర్, యల్లారావు, డి.పుష్పమణి, కె.వినాయకం, వి.శైలజ, వి.సుబ్బారావు, రంగాల చంద్రముని, కె.సుబ్బారావు, ఎస్.విజయలక్ష్మి, కె.గీతాంజలి, ఎం.రామకృష్ణ, మాలతీ సుధారాణి, జీవీ సత్యవాణి, ఎం.అనుపమ, సీహెచ్.సత్తిబాబు, ఆర్.రమేష్ బాబు, సి.హరిప్రసాద్, టి.బాపిరెడ్డి, బీకే వెంకటేశ్వర్లు ఉన్నారు. వీరందరిని స్థానచలనం చేస్తూ సిఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



# తిలక్! తొందరపడకు

## ఛేజ్ మాస్టర్ కావాలంటే కోహ్లీలా ఆడు: కైఫ్

*వెస్టిండీస్ చేతిలో జింబాబ్వే చిత్తుగా ఓడింది. కరేబియన్ల నెట్ రన్‌రేట్ 5కు పైగా ఉంది. మరోవైపు టీమిండియాపై నెగ్గిన సౌతాఫ్రికా 3.8 నెట్ రన్‌రేట్ కలిగివుంది. ఈ పరిస్థితుల్లో సూర్యసేన సెమీస్ అవకాశాలు మిణుకుమిణుకు మంటున్నాయి. వెస్టిండీస్, జింబాబ్వేలపై విజయాలు సాధిస్తేనే సెమీస్ ఛాన్స్. ఫస్ట్ డౌన్‌లో వచ్చే తిలక్ వర్మ బాధ్యతగా 20 ఓవర్ల వరకూ ఆడాలని మాజీలు సూచిస్తున్నారు.*

**చెన్నై:** హైదరాబాదీ స్టయిలీష్ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ పొట్టి క్రికెట్‌లో టీమిండియా నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌గా ఎదిగాడు. దుబాయ్‌లో జరిగిన ఫైనల్లో పాకిస్థాన్‌ను ఉతికిఆరేసి ఒంటిచేత్తో ఆసియాకప్‌ను అందించాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ తిలక్ మార్కు ఇన్నింగ్స్‌లను ఫ్యాన్స్ ఆశించారు. దాన్ని నిలబెట్టుకునేలాగా మొదటి నాలుగు మ్యాచ్‌లు ఆడాడు. అమెరికాపై 25 రన్స్, నమీబియాపై 25 రన్స్, పాకిస్థాన్‌పై 25 రన్స్, నెదర్లాండ్స్ పై 31రన్స్.. ఇలా నాలుగు మ్యాచ్‌ల్లో 106 రన్స్ సాధించాడు. ఇవన్నీ కూడా తొలి వికెట్ తొందరగా పడినపుడు టీమిండియా ఇన్నింగ్స్‌ను నిలబెట్టినవే. కాకపోతే వాటిని బిగ్‌స్కోర్లుగా మలచలేకపోయాడు. సౌతాఫ్రికాపై సూపర్8 మ్యాచ్‌లో ఓపెనర్ ఇషాన్ కిషన్ డకౌట్ అయిన పరిస్థితుల్లో తిలక్ ఆడిన షాట్ విమర్శలపాలవుతోంది. ఇదే ఓటమికి నాంది పలికిందన్నది సునీల్ గవాస్కర్‌తో గొంతుకలిపే వారి వాదన.

నిజానికి ఫస్ట్ డౌన్ లో బ్యాటింగ్‌కు వచ్చే తిలక్ వర్మకు సొంత స్టయిల్ ఉంది. కోహ్లీలా ఫైటింగ్ స్పిరిట్ కనబరుస్తుంటాడు. అటాకింగ్ ప్లేతో పలు విజయాలు అందించాడు. సౌతాఫ్రికాపై చక్కని రికార్డు ఉంది. ఏడాదిన్నర కిందట సఫారీ బౌలర్లను వారి సొంతగడ్డపై ఉతికి ఆరేశాడు. సెంచూరియన్, జోహాన్నెస్ బర్గ్ టీ20ల్లో శతకాల మోత మోగించాడు. వరుస ఇన్నింగ్స్‌లో రెండు సెంచరీలు చేసిన ఏకైక ఇండియన్‌గా నిలిచాడు. అందుకేనేమో సౌతాఫ్రికాపై ఆడడాన్ని తిలక్ ఎంజాయ్ చేస్తుంటాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్ అంటే ఓ కాన్ఫిడెన్స్. ఆ కాన్ఫిడెన్స్‌తోనే కాబోలు తొలి ఓవర్లో ఇషాన్ కిషన్ ఔట్ అయినా ముందుకు వచ్చి భారీ షాట్ ఆడే ప్రయత్నం చేశాడు. పొడగరి పేసర్ యాన్సెన్‌ను టార్గెట్ చేయబోయి వికెట్ కీపర్ చేతికి దొరికాడు. వరుసగా విఫలమవుతున్న ఓపెనర్ అభిషేక్ శర్మతో జతకడుతూ తిలక్ వర్మపై వేటు వేసి.. రిజర్వ్ బెంచ్‌లో ఉన్న సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

బాధ్యతగా ఆడాల్సిన తిలక్ వర్మ..ఇలా ఆడడంపై ఒకవైపు విమర్శలు వస్తున్నా..అతని సపోర్ట్ చేసేవారూ లేకపోలేదు. మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. తిలక్‌ను ఆటతీరును సమర్థిస్తూనే ఆలా ఆడాల్సింది కాదన్నాడు. తిలక్ తొందరపడకు.. ఛేజ్ మాస్టర్ కావాలంటే కోహ్లీలా ఆడు అంటూ విలువైన సలహా ఇచ్చాడు. ఛేజ్ మాస్టర్ అవ్వాలంటే.. 20 ఓవర్ల వరకూ ఆడాలన్నాడు. జట్టులో అభిషేక్, ఇషాన్, సూర్యకుమార్, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్ రూపంలో అటాకింగ్ గేమ్ ఆడేవాళ్లు ఉన్నప్పుడు.. చివరివరకూ నిలబడేది ఎవరు? ఈ బాధ్యతను తిలక్ తీసుకోవాలని కైఫ్ వెల్లడించాడు. కైఫ్ సూచనను మిగతా మ్యాచ్‌ల్లో అమల్లోకి తెచ్చి తిలక్ భారీ స్కోర్లు సాధించాలని అతని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



# పాక్ ధమాల్

## హ్యారీ బ్రూక్ సూపర్ సెంచరీ - సెమీస్‌లో ఇంగ్లాండ్



**కొలంబో:** టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌ను మరో ఓటమి వెక్కిరించింది. గెలిస్తేనే నిలిచే మ్యాచ్‌లో ధమాల్‌మంది. ఫర్హాన్ తప్పిస్తే బ్యాటింగ్ దంతా వైఫల్యమే. మరోవైపు హ్యారీ బ్రూక్ సూపర్ సెంచరీతో ఇంగ్లాండ్ రెండు వికెట్లతో నెగ్గింది. వరుస రెండు విజయాలతో సూపర్8 గ్రూప్-2 నుంచి సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది.

పాకిస్థాన్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌ను ఆరంభంలో షహీన్ అఫ్రిది బెంబేలెత్తించాడు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్(0), జాస్ బట్లర్(2), జాకబ్ బెతెల్(8) లను పదునైన బంతులతో అవుట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 35 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయింది. మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ కూడా వస్తూనే టామ్ బాంటన్(2)ను అవుట్ చేశాడు.

### బ్రూక్స్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఒకవైపు వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో హారీ బ్రూక్స్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ధాటిగా ఆడుతూ సామ్ కుర్రాన్ అండగా స్కోరును వంద పరుగులు దాటించాడు. కుర్రాన్(16) కూడా తారీక్ చేతికి చిక్కాడు. మరోవైపు బ్రూక్స్ పాక్ బౌలర్లపై సిక్స్‌లు, ఫోర్లతో చెలరేగుతూ 28 బంతుల్లో హాఫ్‌సెంచరీ, 50 బంతుల్లో సెంచరీ సాధించాడు. టీ20ల్లో బ్రూక్స్ మొదటి శతకం అందుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు ఉన్నాయి. క్రీజ్‌లోకి వచ్చిన విల్ జాక్స్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. బ్రూక్స్‌ను షహీన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. మరో ఎండ్‌లో 28 రన్స్ చేసిన జాక్స్‌ను, ఓవర్టన్‌ను నవాజ్ అవుట్ చేయడంతో మ్యాచ్ ఉత్కంఠ రేపింది. జోఫ్రా అర్చర్ బౌండరీతో ఇంగ్లాండ్ మరో 5 బంతులుండగానే గెలుపొందింది.

అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ ఆరంభంలో తడబడింది. సయీమ్ అయూబ్(7)ను మూడో ఓవర్లో అర్చర్, తరువాతి ఓవర్లో కెప్టెన్ సల్మాన్ ఆఘా(5)ను డాసన్ అవుట్ చేశారు. 27 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ పాక్‌ను ఓపెనర్ షాహిబ్‌జాదా ఫర్హాన్ ఆదుకున్నాడు. బాబర్ ఆజమ్‌తో కలిసి మరో వికెట్ కోల్పోకుండా 50 మార్కు దాటించాడు. పవర్ ప్లేలో కేవలం 46 పరుగులు మాత్రమే వచ్చాయి. క్రీజ్‌లో కుదురుకున్నాక ఇద్దరూ బ్యాట్ ఝుళిపించారు. పది ఓవర్లకు పాక్ స్కోరు 70కు చేరుకుంది. ఆఖరుకు 46పరుగుల మూడో వికెట్ జోడీని ఓవర్టన్ విడదీశాడు. చక్కని బంతితో బాబర్ ఆజమ్(24 బంతుల్లో 25రన్స్)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. మరోవైపు ఫర్హాన్ దాటిగా ఆడుతూ విల్ జాక్స్ బౌలింగ్‌లో ఓ సిక్స్, ఓ సింగిల్‌తో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. జోరు మీదున్న ఫర్హాన్‌ను 16వ ఓవర్లో ఓవర్టన్ యార్కర్ బంతితో బోల్తా కొట్టించాడు. అతను చేసిన 63 పరుగుల్లో రెండు సిక్స్‌లు, 7 బౌండరీలు ఉన్నాయి. ఫకర్ జమాన్ 16 బంతుల్లో 25 రన్స్, షాదబ్ ఖాన్ 11 బంతుల్లో 23 రన్స్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుటయ్యారు. స్లాగ్ ఓవర్లలో పాక్ మరిన్ని వికెట్లు కోల్పోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 164 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో డాసన్ మూడు వికెట్లు.. జోఫ్రా అర్చర్, ఓవర్టన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఈ ఓటమితో పాక్ సెమీస్ ఆశలు దాదాపు గల్లంతయ్యాయి. చివరి మ్యాచ్ శ్రీలంకతో ఆడనుంది.

# తొలి వన్డేలో భారత్ విమెన్స్‌కు షాక్

**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత అమ్మాయిలు ఓటమితో ఆరంభించారు. టీ20 సిరీస్ నెగ్గిన జోష్‌ను తొలి వన్డేలో కొనసాగించలేకపోయారు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 6 వికెట్లతో ఆస్ట్రేలియా నెగ్గింది. 3 వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ విమెన్స్ టీమ్ ఆరంభంలో తడబడింది. ప్రతిక రావల్ (0), షెఫాలీ వర్మ(4) వరుస బంతుల్లో పెవిలియన్‌కు చేరారు. జేమీ రోడ్రిగ్(9) కూడా తొందరగానే అవుట్ కావడంతో భారత్ 52 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో స్మృతి మంధాన (58), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (53) బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీలతో జట్టును ఆదుకున్నారు. వీరిద్దరి అవుట్ తర్వాత మరోసారి భారత్ వేగంగా వికెట్లు కోల్పయింది. లోయర్ ఆర్డర్‌లో కాశ్వీ గౌతమ్(43) 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో 200 మార్కు దాటింది. 48.3 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత భారత్ మళ్లీ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆఖర్లో కశ్వీ గౌతమ్ (43) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 200 పరుగుల మార్కును దాటగలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో



యాష్ గార్డనర్ 3 వికెట్లతో రాణించింది.

215 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 38.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఓపెనర్లు అలిస్సా హీలీ (50), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (32) అద్భుత ఆరంభాన్నిచ్చారు. అనంతరం బెత్ మూనీ (76 నాటౌట్) అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టును గెలుపు తీరాలకు చేర్చింది. భారత బౌలర్లలో శ్రీ చరణి రెండు వికెట్లు, దీప్తి శర్మ, క్రాంతి తలా వికెట్ సాధించారు.

## రంజీట్రోఫీ ఫైనల్ : పటిష్ట స్థితిలో జమ్ము కశ్మీర్


# శుభమ్ అజేయ సెంచరీ

**హుబ్లీ:** తొలిసారి రంజీ ఫైనల్ చేరి చరిత్ర సృష్టించిన జమ్ముకశ్మీర్ అదే జోరు కనసాగిస్తోంది. హుబ్లీలో ఆరంభమైన రంజీ ట్రోఫీ ఫైనల్లో 8సార్లు ఛాపియన్‌ను సమర్థంగా ఎదుర్కొంది. శుభమ్ పండిర్ అజేయ శతకంతో తొలి రోజు ఆటముగిసేసరికి జమ్ము కశ్మీర్ 2 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన జమ్ము కశ్మీర్ ఆరంభంలోనే కమ్రాన్ ఇక్బాల్ వికెట్ కోల్పోయింది. ఈ వికెట్ ప్రసిధ్ కృష్ణ పడగొట్టాడు. మరో ఓపెనర్ యావర్ హసన్, శుభమ్ పండిర్ సమర్థంగా కర్ణాటక బౌలర్లను ఎదుర్కొన్నారు. ఇద్దరూ చెరో అర్ధసెంచరీతో జమ్ము కశ్మీర్ స్కోరును 150 మార్కు దాటించారు. అయితే 139 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి మరోసారి ప్రసిధ్ కృష్ణ తెరదించాడు. యావర్‌హసన్ 150బంతుల్లో 88రన్స్ చేశాడు. అతని స్థానంలో క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ పరాస్ డోగ్రా(9) కొద్దిసేపటికే గాయంతో రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. అబ్దుల్ సమద్ అండగా మరో వికెట్ పడకుండా శుభమ్ పండిర్ స్కోరును ముందుకు నడిపాడు. ఈ క్రమంలో శుభమ్(221



బంతుల్లో 117) సూపర్ శతకంతో ఆకట్టుకోగా, సమద్(67 బంతుల్లో 52) అర్ధశతకంతో క్రీజ్‌లో కొనసాగుతున్నాడు. జమ్ము కశ్మీర్ కోల్పోయిన రెండు వికెట్లు కూడా ప్రసిధ్ కృష్ణ పడగొట్టాడు.



# పసిడి తాకట్టురుణాలు రూ.162.7 లక్షలకోట్లు!

**ముంబయి, ఫిబ్రవరి 24:** భారతీయుల్లో బంగారం తాకట్టురుణాలవైపు ఎక్కువ మొగ్గుచూపిస్తున్నారు. సాంప్రదాయంగా లాకర్లలో నిక్షిప్తంచేసుకోవడం మానివేసారు. ఇపుడు బంగారం ధరలు శరవేగంగాపెరగడంతో తాకట్టుపై రుణాలు తీసుకోడానికే ఆసక్తిచూపుతున్నారు. తక్షణమే రుణసదుపాయం చేతిలోకి నగదు వచ్చిపడుతుండటం నెలవారీ వాయిదాల్లోకూడా చెల్లించుకుంటుండటంతో బంగారంరుణాల మార్కెట్ భారీగా పెరిగింది. మూడోత్రైమాసికంలో బంగారం తాకట్టురుణాలు రివ్వున పైకి ఎగిసాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 90.3శాతం పెరిగినట్లు క్రిఫ్ హైమార్క్ సర్వేలో తేలింది. గోల్డ్‌రష్‌గా మారుతున్న ఈరుణాలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ రుణ పోర్టుఫోలియో ఈ ఏడాది 162.7 లక్షలకోట్లుగా ఉంది. కుటుంబీకులవద్ద ఉన్న ఆభరణాలనుంచి కొత్త ఆన్వేషణలకు కూడా తాకట్టురుణాలే తీసుకుంటున్నారు. దీనికితోడు బ్యాంకులు కూడా రక్షిత భద్రత ఉన్న రుణాలకే ప్రాధాన్యం ఇస్తుండటంతో ఇవి భారీగాపెరిగాయి. జిఎస్టీ హేతుబద్ధీకరణతోపాటు పండగలసీజన్ కూడా ఇందుకు తోడయింది. అలాగే వాహనఫైనాన్సింగ్‌కూడా భారీగా పెరుగుతోంది. టూవీలర్ ఫైనాన్సింగ్ 46.7శాతంపెరిగినట్లు తెలుస్తోంది. ఆటోరుణాలు త్రైమాసికం వారీగాచూస్తే 22.1శాతంపెరిగాయి. పండగలసీజన్‌లోనే 14.7శాతంపెరిగింది. ఐదులక్షలకుపైబడిన రుణాలు మొత్తం బంగారంతాకట్టురుణాల్లో 36.5శాతంగా ఉనానయి. గత ఏడాదికంటే 24శాతంపెరిగాయి. ఇకగృహరుణాలపరంగాచూస్తే సగటు రుణం 33 లక్షలుగా ఉంది. హైఎండ్ ఆస్తులకోసం అయితే రూ.75 లక్షలవరకూ ఉన్నాయి. హోమ్‌లోన్‌పరంగా అయితే ప్రైవేటు బ్యాంకులే ఎక్కువ వాటా ఉన్నాయి. బిగ్‌హౌస్ లోన్ కేటగిరీలో ప్రైవేటు బ్యాంకులు 50.3శాతం గా ఉన్నాయి. గోల్డ్ రుణాల్లోకూడా 45.8శాతం వాటాతో ఉన్నట్లు తేలింది.

## ప్రభుత్వరంగ సంస్థల ఐపిఒలద్వారా రూ.1.79 లక్షలకోట్లు టార్గెట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను ఐపిఒ ద్వారా విక్రయించి 2030 నాటికి మొత్తం రూ.1.79 లక్షలకోట్లు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవెటీకరణ వ్యవస్థనుంచి పక్కకు తొలగి ఇపుడు తాజాగా ఐపిఒలు జారీచేయాలనినిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వసంస్థల్లోని ఆస్తులను మానిటైజ్‌చేయడంద్వారా వచ్చే నాలుగేళ్లలో 183.7 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నీతి ఆయోగ్ ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం కొన్ని ప్రభుత్వశాఖలను కూడా ఎంపికచేసింది. రైల్వేలు, విద్యుత్, పెట్రోలియం, సహజవాయువు, ఏవియేషన్, బొగ్గురంగాల్లో ముందు ఐపిఒలు తీసుకువచ్చేందుకు నీతి ఆయోగ్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్రమోడీ రెండో విడతగా ప్రతిపాదించినన ఆలుగేళ్లప్రణాళికలో భాగమే ఈ ఐపిఒలని చెపుతోంది. తొలివిడతగా 2024-25లో 5.3 లక్షలకోట్లు సమీకరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఆరులక్షలకోట్ల లక్ష్యంలో 90శాతం సాధించింది. అతకుముందు ప్రైవేటీకరణద్వారా నిధుల సమీకరణలో ప్రభుత్వం సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంది. అందుకోసం ఇటీవలే నగదీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినా అనుబంధసంస్థల్లో మాత్రమే చేయగలిగింది. ఇపుడు ఐపిఒ రూటులో అయితే నిధుల సమీకరణ లక్ష్యం నెరవేరుతుందన్న భావనతో ఐపిఒమార్గాన్ని అనుసరిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రభుత్వం వాయిదా వేసింది. కొత్తప్లాన్‌ప్రకారం ఏడు రైల్వే కంపెనీల్లో ఐపిఒలద్వారా 2030 నాటికి రూ.83,700 నిధులు సమీకరించుకోగలుగుతామని ధీమాగా ఉంది స్టాక్ మార్కెట్ లిస్టింగ్స్‌ద్వారా కూడా ఈ ఆర్థికసంవత్సరంలో రూ.17 వేలకోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. విద్యుత్‌సంస్థల అనుబంధ సంస్థలు కూడా రూ.31 వేల కోట్లు వచ్చేనాలుగేళ్లలో సమీకరించాలి.




## అసలు, వడ్డీ సహా కుంభకోణం మొత్తం చెల్లించిన ఐడిఎఫ్‌సి బ్యాంకు

### రూ.583 కోట్లు జమచేసామని బ్యాంకు ప్రకటన

**ముంబయి,ఫిబ్రవరి 24:** ఐడిఎఫ్‌సిలోని ఛండీగర్ శాఖల్లో ప్రభుత్వ విభాగాలఖాతాల్లో జరిగిన రూ.590 కోట్ల మోసానికి సంబంధించి బ్యాంకు ముందు ప్రిన్సిపల్ మొత్తం, వడ్డీతో సహా రూ.583 కోట్లు చెల్లించినట్లుప్రకటించింది. హర్యానా ప్రభుత్వశాఖల ఖాతాలన్నింటినీ ఉపసంహరించుకునేందుకు నిర్ణయించడంతో బ్యాంకు ముందు తనవంతు బాధ్యతగా తమ వద్ద జరిగిన మోసానికి సంబంధించిన మొత్తంతోపాటు వడ్డీనికూడా ఆయా ఖాతాలకు జమచేసింది. బ్యాంకు షేర్లు ఈ రీఫండ్‌తో కొంతమే రికవరీ అయ్యాయి. ముందురోజు 16శాతం క్షీణించిన షేర్లు రికవరీ వార్త వెలువడటంతో వెంటనే రికవరీ అయ్యాయి. బ్యాంకు పరంగా మొత్తం 100శాతం ప్రిన్సిపల్, వడ్డీ మొత్తాలను చెల్లించామని తెలిపారు. హర్యానా ప్రభుత్వం అంచనావేసిన 583 కోట్లు వెంటనే చెల్లించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజికి ఇచ్చిన ఫైలింగ్‌తో తెలిపింది. ఈ వారాంతంలోనే రూ.590 కోట్లు ఛండీఘర్‌బ్రాంచ్‌లోజరిగిందని గుర్తించింది. హర్యానా ప్రభుత్వ ఖాతాల్లోనే ఈమోసం జరిగింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నివేదికలు, బ్యాంకు ఖాతాల్లో మొత్తాలు పొంతన లేకపోవడంతో వెంటనే సంబంధిత నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసింది.

## దేశంలో నాలుగు దశాబ్దాల్లో పదిరెట్లు పెరిగిన తలసరి ఆదాయం

**ముంబయి, ఫిబ్రవరి 24:** దేశంలోప్రజల తలసరి ఆదాయం గడచిన నాలుగు దశాబ్దాల్లో పదిరెట్లుపెరిగింది. 1981లో 274 డాలర్లు మాత్రమే ఉన్న తలసరి ఆదాయం 2024 నాటికి 2700 డాలర్లకు పెరిగిందని ఆర్‌బిఐ డిప్యూటి గవర్నర్ పూనమ్ గుప్తా తెలిపారు. జిడిపికంటే వేగంగా తలసరి ఆదాయం పెరుగుతోంది. స్వల్పస్థాయినుంచి 1991నాటికి 306 డాలర్లుగాచేరిందని, ఆ తర్వాత 2024 నాటికి ఒక్కసారిగా పదిరెట్లుపెరిగి 2700 డాలర్లుగా నమోదయిందని గుప్తా వెల్లడించారు. అభివృద్ధి అధ్యయనకేంద్రం (సిడిఎస్)లో జరిగిన 14వ వ్యవస్థాపక దినోత్సవం ప్రసంగంలో పూనమ్ గుప్తా పాల్గొని ప్రసంగించారు. సంస్థ సిడిఎస్‌ను 1970లో కెఎన్‌రాజ్ అనే ప్రొఫెసర్ ఏర్పాటుచేసారు. 1981నుంచి చూస్తే తలసరి ఆదాయం వృద్ధికి 23 ఏళ్లుపట్టిందని, 22 ఏళ్లకాలంలోచూస్తే ఐదురెట్లుపెరిగిందని, చివరకు ఒక్కసారిగా 2700 డాలర్లకు చేరుకుని పదిరెట్లకుపెరిగిందని గుప్తా వెల్లడించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రకటించిన ఆర్థిక నివేదికలో తలసరి ఆదాయం 2025 నాటికి 2818డాలర్లు.

## రూ.4 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి భారీ నష్టాల్లోముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, ఫిబ్రవరి 24:** అమెరికా వాణిజ్య విధానాలపై తాజాగా తలెత్తిన ఆందోళనలతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. గత నాలుగు రోజుల్లో ఎన్నడూ లేనంతగా అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు కుప్పకూలాయి. బ్యాంకింగ్, ఇన్‌ఫ్రా, ఐటీ రంగ షేర్లలో భారీ అమ్మకాలు జరగడంతో సెన్సెక్స్ 1,068.74 పాయింట్లు నష్టపోయి 82,225.92 వద్ద ముగిసింది. మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంపద రూ.4 లక్షలకోట్లకు క్షీణించింది. మెటల్స్, ఎఫ్ఎంసిజి రంగాలు మాత్రమే సానుకూలంగాముగిసాయి. నిఫ్టీ 288.35 పాయింట్లు తగ్గి 25,424.65 వద్ద స్థిరపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా 15 శాతం తాత్కాలిక టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించడంతో ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకునే ప్రమాదం ఉందని ఇన్వెస్టర్లు గమనించారు. గతంలో ఆయన విధించిన టారిఫ్‌లు చట్ట విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, ట్రంప్ తాజా హెచ్చరికలు



చేయడంతో అంతర్జాతీయ మార్కెట్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీని ప్రభావం భారత మార్కెట్లపై కూడా ప్రతికూలంగా పడింది. ఈ అమ్మకాల ఒత్తిడిలో ఐటీ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. అమెరికా టెక్నాలజీ వ్యయంపై ఆందోళనలు, బలహీనమైన గ్లోబల్ సంకేతాలతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 4.74 శాతం పతనమై 30,053.50 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఈ సూచీ రెండేళ్ల కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఐటీ తర్వాత రియాల్టీ రంగం 2.54 శాతం నష్టపోయింది.

అయితే, మెటల్ ఇండెక్స్ మాత్రం మార్కెట్ పతనంలోనూ కాస్త మెరుగ్గా నిలిచింది. విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 25,500-25,600 స్థాయి కీలక నిరోధకంగా ఉంది. దీనిపైన నిలదొక్కుకుంటేనే మార్కెట్ పుంజుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ 25,300 స్థాయికి దిగువకు పడిపోతే, అమ్మకాల ఒత్తిడి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, ఏఐ టెక్నాలజీపై ఆందోళనల కారణంగా మార్కెట్లు సమీప భవిష్యత్తులో అస్థిరంగానే కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేసారు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.21శాతం క్షీణిస్తే

స్మాల్‌క్యాప్ సూచీ 0.51శాతం పెరిగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా 90.95 రూపాయలుగా కొనసాగింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఏప్రిల్ సెటిల్‌మెంట్‌వి 0.48శాతం దిగజారి రూ.160,810గా కొనసాగింది. కమోడిటీ మారెనకట్లలో బ్రెంట్ ముడిచమురు 16 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 71.65 డాలర్లుగా కొనసాగింది.

# వాణిజ్యం

## బోర్డు ఛైర్మన్ ఎంపికపై నోయెల్‌టాటా అభ్యంతరం!



**ముంబయి, ఫిబ్రవరి 24:** టాటాసన్స్ బోర్డు మంగళవారం నాటి కీలక సమావేశంలో ప్రస్తుత ఛైర్మన్న టరాజన్ చంద్రశేఖరన్‌కు మూడోసారి పగ్గాలు అప్పగించడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. టాటాసన్స్ వైస్‌ఛైర్మన్, టాటా ట్రస్టుల ఛైర్మన్ నోయిల్ టాటాస స్వయంగా అభ్యంతరం వ్యక్తంచేసినట్లు తేలింది. 120 బిలియన్ డాలర్ల గ్రూపులో టాటాట్రస్టులే 66.4శాతం వాటాలతో ఉన్న సంగతి తెలిసిందే. లవణం నుంచి సాఫ్ట్‌వేర్, సెమికండక్టర్స్, ఎయిర్‌లైన్స్ ఆటోమొబైల్స్ సర్వస్వం విస్తరించిన ఈగ్రూపులో ఇపుడు అత్యున్నత పదవిపై అంతర్గత పోరాటం పెరిగింది. సహజసాంప్రదాయం ప్రకారం టాటాసన్స్ వాటాదారులు, బోర్డు ఉన్నతస్థాయిలో ఉన్న ఛైర్మన్ వంటి వారికి పునర్నియామకం, లేదా పదవీకాలం పొడిగింపు వంటివి ఏడాదికి ముందే ప్రకటిస్తాయి. ఎందుకంటే గ్రూపు సుస్థిరత నిరంతరాకంగా కొనసాగేందుకు వీలుగా ముందుగానే ప్రకటిస్తారు. అంతేకాకుండా వచ్చే కొత్తవారికి స్థిరపడేందుకు ఆయన వ్యూహాలు అమలుచేసేందుకు వీలుగా తగినంత వ్యవధి ఉంటుంది. ఇపుడు తాజాగా నోయల్ టాటా అభ్యంతరం అనూహ్యమలును తిప్పింది. బోర్డు ఇందుక సంబంధించి సవరణ క్లాజ్‌లను ఉపయోగిస్తోంది. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 65 కే రిటైర్‌మెంట్ వయసు అని చెపుతోంది. చంద్రశేఖరన్‌కు ఒకవేళ మూడోసారి వస్తే 2032వరకూ కొనసాగుతారు. అప్పటికి ఆయన వయసు 70 ఏళ్లు పూర్తవుతాయి.

ఇపుడు గతంలో రతన్ టాటాకు ఎదురయిన సవాళ్లే ఇపుడు ఎదురవుతున్నాయి. సైరస్‌మిస్త్రీని తొలగించిన తర్వాత రతన్‌టాటా తప్పనిసరిగా బోర్డులోకి వచ్చారు. ఇపుడు తాజాగా మళ్లీ అదేపరిస్థితి వచ్చింది. కీలకం నిర్ణయం తీసుకునేందుకు మరికొంత వ్యవది పట్టే అవకాశం ఉందని బోర్డు సభ్యుల అంచనా. టాటాసన్స్ నికర ఆదాయం కూడా క్షీణించింది. రూ.43,893 కోట్లనుంచి 2025లో రూ.26,231.74 కోట్లకు తగ్గింది. డివిడెండ్ ఆదాయం ఎక్కువగా టిసిఎస్‌నుంచే వస్తోంది. 36,149.05 కోట్లకు పెరిగింది.

బోర్డు ఈసారి ఎక్కువ డివిడెండ్‌ను కూడాప్రకటించింది. ప్రతి వాటాకు రూ.64,900 ప్రకటించింది. అంతకుముందు ఏడాది రూ.35 వేలుగా మాత్రమే ఉంది. ఈనిర్ణయాలు కూడా ఇపుడు బోర్డు ఛైర్మన్ పదవి ఎంపికలో కీలకం అవుతున్నట్లు అంచనా.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఏసిబికి పట్టుబడ్డ ఫారెస్ట్ అధికారి



భీమవరం టౌన్, ఫిబ్రవరి 24 : ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో పెద్ద మొత్తంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు ఓ అధికారి. వివరాల్లోకెళితే అటవీ శాఖలో భీమవరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సురేష్ ఒక పని నిమిత్తం వచ్చిన బాధితుడి నుంచి 4 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో అధికారులు బృందం దాడులు నిర్వహించింది. సురేష్ తన కార్యాలయంలో బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి నిందితుడి వద్ద నుంచి రూ. 4 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుని నివాసంలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు.

# రీ-సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ వేగవంతం చెయ్యాలి

## -జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



ఏలూరు, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త: జిల్లాలో రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ వేగవంతం చేయాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరు జలవనరులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో భూ హక్కులు ధృవీకరణ, రైతులకు భద్రత కల్పించడం, రీ సర్వే సంబంధిత లోపాలను సరిదిద్దడం లక్ష్యంగా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లకు వివరించారు. జయలక్ష్మి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ రెవెన్యూ క్లినిక్లు ముటేషన్స్, ఐవీఆర్ఎస్ సేకరణ రెవెన్యూ డిజిటల్ రికార్డుల రూపకల్పన పురోగతి అంశాలపై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో రీసర్వే పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రక్రియను పూర్తి చెయ్యాలని సూచించారు. ఆశిస్తేనే పూర్తి చెయ్యాలని ప్రతి రెండు రోజులకు సంబంధించిన ప్రతి నివేదికలను జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రీసర్వే, మ్యుటేషన్, 1బి నమోదు తదితర అంశాలపై వివరించారు. జిల్లాలో రీసర్వే పూర్తయిన 182 గ్రామాల్లో 79,500 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చెయ్యడం జరిగిందని వివరించారు. మార్చి నెలలో మరో పది గ్రామాల్లో పంపిణీ చేస్తామని, ఇప్పటివరకు ప్రతి నెల నియోజకవర్గంలో రెండు గ్రామాలు చొప్పున ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నామని అన్నారు. రానున్న ఏప్రిల్ మాసం నుండి నియోజక వర్గాల్లో వారి మరిన్ని గ్రామాలలో పంపిణీ చేసేందుకు కార్యచరణను రూపొందించటం జరిగిందన్నారు. మ్యూటేషన్, డెత్ వంటి కారణాలు వల్ల సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. లబ్దిదారులకు బయోమెట్రిక్ విధానంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 24 మండలాలకు సంబంధించి 248 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను ప్రారంభించామని ఫేజ్-1లో 24 గ్రామాలు, ఫేజ్ -2 లో 30 గ్రామాలు, ఫేజ్-3 లో 59 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఫేజ్-4 లో జరుగుతున్న 40 గ్రామాల్లో రీ సర్వే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. ఏప్రిల్ 02వ తేదీ నాటికి పూర్తి చెయ్యడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో నూజివీడు ఇంచార్జ్ సబ్ కలెక్టరు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి, జిల్లా సర్వే సహాయ సంచాలకులు అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సత్ఫలితాలనిస్తున్న రెవిన్యూ క్లినిక్ లు

## -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యలపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్ లు సత్ఫలితాలను నిస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్ తో పాటు సమాంతరంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ లను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. డిసెంబర్ 29,2025న రెవెన్యూ క్లినిక్ లు ప్రారంభం నాటి నుండి ఫిబ్రవరి 23, 2026 వరకు ఏడు దఫాలుగా రెవెన్యూ క్లినిక్ లను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 394 దరఖాస్తులు అందగా 65 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, ఏడు దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా 322 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. జిల్లాలోని డివిజన్ ల వారీగా భీమవరం డివిజన్ ఏడు మండలాల్లో 155 దరఖాస్తులు అందగా వీటిలో 29 పరిష్కరించడం జరిగిందని, నాలుగు తిరస్కరించడం జరిగిందని, ఇంకా 122 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నాయన్నారు. నరసాపురం డివిజన్ ఎనిమిది మండలాల్లో 161 దరఖాస్తులు అందగా 24 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, రెండు దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా 134 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నాయన్నారు. తాడేపల్లిగూడెం డివిజన్ లోని ఐదు మండలాల్లో 78 దరఖాస్తులు అందగా 12 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, ఒక దరఖాస్తును తిరస్కరించడం జరిగిందని ఇంకా 65 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. పరిష్కారానికి మిగిలిన దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువు లోపుగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. సదరు ఫిర్యాదులపై విచారణకు ఎక్కువ సమయం ఉండటం వలన వాటిని పూర్తిగా అవగాహన చేసుకుని నాణ్యతతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ క్లినికల్ ద్వారా భూ సమస్యలకు చక్కటి పరిష్కారం లభించిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.


# పంచాయతీలు ఆదాయ మార్గాలను అన్వేషించుకోవాలి

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖరం



తాడేపల్లిగూడెం టౌన్, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త ): పంచాయతీలు ఆదాయ మార్గాలను అన్వేషించుకోవాలని తాడేపల్లిగూడెం ఎంపీడీవో వి.చంద్రశేఖరం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు సొంత ఆదాయం వనరులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశం పురోగతిలో పయనిస్తుందని తెలిపారు. ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని వివరించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీలు ఆదాయాన్ని పెంచుకోవడానికి గల అవకాశాలపై చంద్రశేఖరం అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ సెక్రటరీలు రావిపాటి వీరబ్రహ్మం, బి. శ్రీనివాస చంద్రరాజు, బచ్చు ఫణి కుమార్, డి. నాగదేవి, ఇంకా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు తగ్గడంపై వైద్యాధికారులు, డాక్టర్లపై కలెక్టర్ ఆగ్రహం



భీమవరం ఫిబ్రవరి 24ప్రభాతవార్త : కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల మెడికల్ అధికారులు, ఏరియా ఆసుపత్రుల వైద్యాధికారులు, సూపరింటెండెంట్స్, పిహెచ్సి డాక్టర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందుతున్న సేవలు, వివిధ ఆరోగ్య అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల ప్రసవాలు తగ్గడం పట్ల వైద్యాధికారులు, డాక్టర్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల ప్రసవాలు పెరిగే విధంగా గైనకాలజిస్టు, వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితులలో ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఎటువంటి డేటా, వివరాల కోసం ఆలస్యం చేయకుండా తక్షణమే వైద్యులు వైద్య సహాయం అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. సాధ్యమైనంత వరకు ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, సిజేరియన్ల శాతం తగ్గే విధంగా డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు అందించే సేవలపై రోగులు సంతృప్తి స్థాయి పెరిగే విధంగా వైద్యాధికారులు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల ఆప్యాయంగా వ్యవహరించాలని, పరిశుభ్రమైన వాతావరణ ఉండాలని, వార్డులలో బెడ్ షీట్స్ ఎప్పటికప్పుడు మార్చే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని, ఆస్పత్రులలో ప్రసవాలు పెరిగే విధంగా చూడాలని ఆసుపత్రి సూపరిండెంట్లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందుతున్న మెరుగైన సేవలపై గత మూడు నెలల నుండి మన జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండటం పట్ల కలెక్టర్ వైద్య సిబ్బందిని అభినందించారు.

**డాక్టర్లు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి:**

రోగుల వైద్య సేవలో వైద్యులు నిరంతరం కష్టపడి పనిచేస్తారని, కొంతమంది వైద్యులు పని ఒత్తిడి వల్ల తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ముఖ్యంగా వైద్యులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని ఎప్పటికప్పుడు వారు కూడా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ డాక్టర్లకు హితవు పలికారు. ఇటీవల ఆర్ ఎం ఓ డాక్టర్ తాతారావు ఆకస్మికంగా మరణించడం పట్ల జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తన ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎం అండ్ హెచ్ ఓ జి.గీతాబాయి, డిసిహెచ్ఎస్ డా.పీ.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ దేవసుధ, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ కీర్తి, వివిధ విభాగాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజ్ లో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్

## -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే భీమవరం శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజ్ నందు ఈ నెల 27వ తారీఖున మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 21 ప్రముఖ కంపెనీలతో పాటు, మరికొన్ని ఇతర కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీలలో మొత్తం 2 వేలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, 18 - 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ లింక్ నందు https://naipunyam.ap.gov.in రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్ల నందు 9492885556 సంప్రదించాలనన్నారు

# దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి పార్థసారథి రూ.1.50.కోట్లతో

## సిలువగట్టు రహదారి నిర్మించి క్రైస్తవ సోదరుల కల నెరవేర్చిన మంత్రి



పెద్దలు, బోధకులు రహదారి గూర్చి అడుగగా వచ్చే ఏడాదికి పూర్తిచేసి

నూజివీడు ,ఫిబ్రవరి24 ప్రభాతవార్త: అవును ఆయన మాట ఇచ్చారంటే నెరవేరుస్తారు.అంతే ఆయనే మంత్రి పార్థసారథి నూజివీడు పట్టణంలో క్రైస్తవుల ఆరాధ్య దైవం క్రీస్తు తల్లి అయిన మరియమ్మ పుణ్యక్షేత్రం , సిలువ గట్టు పుణ్యక్షేత్రానికి వేలాది భక్తులు వచ్చి పూజలు చేసుకుంటారు. ఏడాదికి ఒక్క సారి 3 రోజులు తిరునాళ్ళు రంగ రంగ వైభవంగా జరుపుకుంటారు. అయినా సరైన రహదారి లేదు. గత సంవత్సరం తిరునాళ్ళలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కి క్రైస్తవ క్రైస్తవ సోదరులకు బహుమతిగా ఇస్తానని, భక్తులంతా మరింత సౌకర్యంగా ఉత్సవాలు చేసుకోవచ్చని చెప్పిన మాట ప్రకారం, ఏడాది గడవక ముందే మాట నిలబెట్టుకుని తన సహృదయం, సేవా తత్వం, ప్రజా సేవలో మాట నిలబెట్టుకునే తత్వం చూసి నూజివీడు నియోజకవర్గ క్రైస్తవ సోదరులు అంతా తమ కృతజ్ఞతను,ఆనందాన్ని సంతోషాన్ని, వ్యక్తం చేస్తున్నారు. ప్రజా నాయకుడు, ప్రజా ప్రతినిధి అంటే కొలుసు పార్థసారథి లాగానే ఉండాలని క్రైస్తవ సోదరులంతా ముక్తకంఠంతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జిల పనులు వేగవంతం చేయాలి :జె.సి. రాహుకుమార్ రెడ్డి



భీమవరం ఫిబ్రవరి 24ప్రభాతవార్త :జిల్లాలో చేపట్టనున్న రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన పనులను వేగవతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి లెవిల్ క్రాసింగ్స్ లో ఆర్ యు బి లకు సంబంధించి రైల్వే కన్స్ట్రక్షన్స్ డిప్యూటీ సీఈఓ, ఆర్ అండ్ బి, రెవిన్యూ శాఖ ల అధికారులతో మంగళవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం నుండి అనుమతులు లభించిన నవాబ్ పాలెం 378, పత్తిపాడు 376, ఆరుగొలను 379 తదితర లెవిల్ క్రాసింగ్ గేట్లకు సంబంధించి చేపట్టనున్న రైల్వే అండర్ బ్రిడ్జిలు నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ సర్వేలు, సరిహద్దులు గుర్తింపు, తదితర ప్రక్రియలలో ఎటువంటి జాప్యం లేకుండా పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ గూగుల్ మీట్ లో ఆర్డీవోలు కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖతీబ్ కౌసర్ భానో, రైల్వే కన్స్ట్రక్షన్స్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి ఇంజనీర్, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ భాను కుమార్, డిటి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల అధిక దిగుబడి

## -జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె.షాజా నాయక్



ఏలూరు, ఫిబ్రవరి 24, (ప్రభాత వార్త ): సమగ్ర పంట సంరక్షణపై వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకున్నట్లయితే దిగుబడి నష్టాన్ని తగ్గించవచ్చునని జిల్లా ఉద్యాన శాఖ అధికారి కే షాజా నాయక్ అన్నారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పిస్తామని మంగళవారం ప్రకటనలో తెలిపారు. రైతులు పంటలో ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. దెందులూరు మండలం విజయరాయి కొండల రావుపాలెం గ్రామాలలోని దశరథ రామయ్య, పాలడుగు సాంబ శివరావు వారి కోకో తోటలను జిల్లా ఉద్యాన అధికారి జిల్లా కె.షాజా నాయక్ నేతృత్వంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఏపీఎంఐపీ యస్.రామమోహన్, శాస్త్రవేత్త సుశీల, ఐఐఓపీఆర్ విశ్రాంత శాస్త్రవేత్త కాలిదాస్ కోకో పంటలో కోలెటోట్రైకమ్, అంట్రాక్నోజ్ వ్యాధి మరియు పాడ్ బోరర్ పురుగు మందులు ప్రభావాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కోకో పంటలపై నలుపు/ గోధుమ రంగు మచ్చలు, పండ్లు కుళ్ళి పోవడం, పూతలు ఎండిపోవడం వంటి లక్షణాలు కనిపించినట్లు తెలిపారు. వ్యాధి మరియు పురుగు నివారణ కోసం క్రింది జాగ్రత్తలు పాటించాలని శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.తోటలో గాలి, వెలుతురు సరిగా ప్రసరించేలా క్రమం తప్పకుండా కొమ్మలు కత్తిరింపు చేయాలన్నారు. పాడైన కొమ్మలు, పండ్లను తొలగించటం వలన పూర్తిస్థాయిలో సంరక్షించ గలమని తెలిపారు. వ్యాధి నివారణ కొరకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు/ లీటరు లేదా రెడోమిల్ 3 గ్రాములు / లీటరు లేదా కార్బెండాజిమ్ 1 గ్రాము/లీటరు నీటిలో కలిపి 10--15 రోజులు వ్యవధిలో పిచికారీ చెయ్యాలని సూచించారు. తోటలో నీరు నిల్వలు లేకుండా సరైన డ్రైనేజీ సదుపాయం కల్పించాలని అన్నారు. పాడ్ బోరర్ నియంత్రణ దెబ్బతిన్న పండ్లను వెంటనే తొలగించి పూడ్చిపెట్టాలని, ఫెరోమోన్ ట్రాప్స్‌ను ఎకరాకు 4--5 ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే స్పైనోసాడ్ 0.5 మిల్లీ/లీటర్ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు/లీటర్ లేదా సూపర్ 2మీల్లి లీటర్ / నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని అన్నారు. సమగ్ర పురుగు నివారణ పద్ధతులు పాటించాలని, పూత రాలడాన్ని తగ్గించడానికి కాల్షియం క్లోరైడ్ 200 -- 250 గ్రాములు / మొక్కకు చొప్పున వేసుకోవాలన్నారు. రైతులు పంటలో ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని రైతులను ఉద్యానవన శాఖ అధికారి కె.షాజా నాయక్ తెలిపారు.

# 26న ఏలూరులో జాబ్ మేళా



కైకలూరు ఫిబ్రవరి 24(ప్రభాతవార్త) ఈనెల 26వ తేదీన ఏలూరు టిటిడిసి సత్రంపాడు వెలుగు కార్యాలయం నందు నిర్వహించబోయే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సీడాప్ కైకలూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ మారగాని గణపతి మంగళవారం ఓ ప్రకటన ద్వారా కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీడాప్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు గురువారం ఉదయం నేరుగా ఏలూరు టిటిడిసి సత్రంపాడు వెలుగు కార్యాలయం వద్ద హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలని వివరించారు.

# శాఖా గ్రంథాలయానికి అద్దె భవనం కోసం పర్యవేక్షణ



నరసాపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :నరసాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంథాలయం ను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేఖర్ బాబు మంగళవారం సందర్శన చేసి రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశాడు . గ్రంథాలయ పాఠకులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్వంత గ్రంథాలయ భవన నిర్మాణం ఆగి పోయిన కారణంగా.. ప్రస్తుత గ్రంథాలయ భవనమును భవన యజమాని తక్షణమే ఖాళీ చేయమని కోరి నందున... పౌర గ్రంథాలయ సంచాలకుల వారి మౌఖిక ఆదేశముల ప్రకారం నరసాపురం గ్రంథాలయ అద్దె భవనమును మరొక అద్దె భవనంలోనికి మార్చవలసి ఉన్నందున నరసాపురం పట్టణ గ్రంథాలయ పాఠకులకు అనుకూలమైన ఉచిత వసతి కొరకు శాసనసభ్యులు వారిని మున్సిపల్ కమిషనర్ ను కలిసారు. తదనంతరం కొన్ని అద్దె భవనములను కార్యదర్శి శేఖర్ బాబు పరిశీలించారు.గ్రంథాలయ పాఠకులకు అనుకూలమైన అద్దె భవనంలోనికి సాధ్యమైనంత త్వరగా మారాలని మరియు గ్రంథాలయ సెస్ వసూలుకు కృషి చేయాలని కే జే ఎస్ ఎల్ కుమారి కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ సభ్యులు శాస్త్రవేత్త సుబ్బారావు ,సుధీర్ మోహన్, సూర్యం బాబు,మల్లి బాబు,జాన్ వెస్లీ, సూర్యావతి, కిరణ్ ,గీతా వాణి ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వాలు విశేషంగా చేయించండి

## కార్యకర్తలకు నాయకర్ పిలుపు



నరసాపురం ప్రభాతవార్త : ఈ ఏడాది జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వలను భారీగా చేయించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఉద్యమి సాధిక్ పేర్లతో ఈ సభ్యత్వం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుండి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించామని తెలిపారు. జనసేన సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని జనసేన సభ్యత్వం ప్రతి వ్యక్తిలోనే వ్యక్తిత్వాన్ని ఔన్నత్యాన్ని పెంచగలుగుతుందన్నారు. అందుకు కారణం పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ అని ఆయన చూపించిన మార్గం ద్వారా సభ్యత్వలను విశేషంగా చేయించాలని నాయకర్ కోరారు.

# పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావు మృతి

## తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సంతాపం



తణుకు, ఫిబ్రవరి 24(ప్రభాత వార్త): తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, గౌతమి సాల్వెంట్స్ అధినేత మల్లిన రామచంద్రరరావు (93) మంగళవారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించగా తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సంతాపం తెలిపారు. పారిశ్రామికవేత్తగా ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించిన రామచంద్రరావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. రామచంద్రరావు మృతికి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ఎమ్మెల్సీ వంక సంతాపం...**

ప్రముఖ పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావు మృతి పట్ల ఎమ్మెల్సీ వంక రవీంద్రన్యాద్ సంతాపం తెలిపారు. రామచంద్రరావు భౌతికకాయాన్ని సందర్శించిన ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. రామచంద్రరరావు సేవలను కొనియాడారు.

## ఉద్యోగానికి కుటుంబ బాధ్యత అడ్డంకి కాదు, స్ఫూర్తి నింపిన బొడ్డు హనీషా



పెనుమంట్ర, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :ఉద్యోగానికి కుటుంబ బాధ్యత ఏమాత్రం అడ్డంకి కాదని బొడ్డు హనీషా అనే ఫార్మా ఉద్యోగి నిరూపించారు. వర్క్ ఫ్రం హోం ద్వారా తన విధులను నిర్వహిస్తూ, కుటుంబాన్ని సమర్థంగా చూసుకుంటున్నారు. తన నాలుగేళ్ల కుమార్తె ఎప్పుడూ తనను వదిలి ఉండని పరిస్థితిలో, రెండు రోజుల పాటు తండ్రితో నానమ్మ ఇంటికి పంపినప్పుడు కలిగిన భావోద్వేగాన్ని ఆమె ఒక చిత్రంగా ఆవిష్కరించి తన హృదయాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి, మార్టేరు గ్రామానికి చెందిన నార్కెడిమిల్లి సతీష్ వెల్లడించారు. ప్రస్తుత కాలంలో ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేసేవారు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## చిన్నారి అభిషిక్త్‌కు అండగా భాష్యం చిన్నారులు

పెనుమంట్ర, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త): ప్రాణాంతక అనారోగ్యంతో బాధపడుతున్న చిరంజీవి అభిషిక్త్ వైద్య చికిత్స కోసం సహాయం చేయాలని కోరుతూ కొనసాగుతున్న ప్రయత్నాలకు పెనుగొండలోని భాష్యం పాఠశాల విద్యార్థులు తమ వంతు సహకారం అందించారు. పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ద్వారంపూడి సిరి, ఆరో తరగతి చదువుతున్న ద్వారంపూడి హిమ మణికంఠ రెడ్డి తమ తల్లి ద్వారంపూడి లీలారాణికి అభిషిక్త్ పరిస్థితిని తెలియజేశారు. దీనిపై స్పందించిన లీలారాణి పేకేరు, ఏలేటిపాడు గ్రామాల యువకుల సహకారంతో రూ. 30 వేల విరాళాన్ని సేకరించారు. సేకరించిన మొత్తాన్ని మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.వి. అప్పారావుకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల విశాల హృదయాన్ని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. చిన్న వయస్సులోనే సహానుభూతి, సేవాభావంతో ముందుకు వచ్చిన విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని పలువురు ప్రశంసించారు. అభిషిక్త్ వైద్యానికి వేంద్ర పూర్ణ చంద్రశేఖర్ ఆర్థిక **సహాయం:–**



ప్రాణాంతక అనారోగ్యంతో బాధపడుతున్న అభిషిక్త్ వైద్యానికి సహాయం కోరగా, పెనుగొండ వ్యవసాయ సొసైటీ కమిటీ డైరెక్టర్ వేంద్ర మురళి కుమారుడు వేంద్ర పూర్ణ చంద్రశేఖర్ రూ. 55 వేల చెక్కును బాలుడి తల్లి పేరిట అందజేశారు. ఈ కార్యక్రమం పెనుగొండ భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.వి. అప్పారావు, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ సమక్షంలో జరిగింది. సహాయం అందించిన వారికి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

### - ఏఐటియుసి ఆధ్వర్యంలో రెండో రోజు కొనసాగిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

వేలేరుపాడు, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) : స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఐదు రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అంగన్వాడి సెంటర్లను ప్రస్తుతం ఆయాలతో నడుపుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23 వ తేది నుండి 27వ తేదీ వరకు నిరాహార దీక్షలు చేయనున్నారు. ఈ దీక్షలకి సంఘీభావం తెలుపుతూ సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము ఏఐటీయూసీ జిల్లా నాయకులు కారం దారయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న 1810మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని అంగన్వాడీల పూర్తి డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలోవున్న




అంగన్వాడీలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌలురి సైదా,పిట్టా రమ, కమ్మచిచ్చు రమాదేవి, పత్రా లీలావతి, జి వెంకటేశ్వరి, నూప వెంకమ్మ, కుంజా వెంకటలక్ష్మి, కరక లక్ష్మి దార్ల నిర్మల ధర్మల కమల కౌలూరి నాగమణి తదితర అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ బస్సులు ప్రైవేటు సంస్థకు అప్పగించడం పట్ల నిరసన

తణుకు,ఫిబ్రవరి 24( ప్రభాతవార్త) రాష్ట్రం లో 12 డిపో ల ఎలక్ట్రికల్ బస్సు ల నిర్వహణ బాధ్యత లు పినాకిల్ సంస్థ కు అప్పచెప్పడం, 4 డిపో ల షెడ్యూల్స్ తో పాటు సిబ్బంది ని వేరే డిపో లకు బదిలీ చేసే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ విధానాన్ని వ్యతిరేకి స్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తణుకు డిపో లో నేషనల్ మజదూర్ యూనిటీ సభ్యులు మొదటి సర్వీస్ నుండి ఎర్ర బ్యాడ్జీలు ధరించి, గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి బయ్య వెంకట సుబ్బారావు, అధ్యక్షులు సరిదే ఏసుబాబు, ములగాల వెంకట రత్నం , గారేజ్ సెక్రటరీ దుర్గారావు, సభ్యులు పాల్గొన్నారు.



## సుబ్బారాయుడు విగ్రహం కోసం కొనసాగుతున్న నగర సంకీర్తన



అత్తిలి ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త )సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నగర సంకీర్తన కార్యక్రమం పోలేరమ్మ ఆలయం , పడవల రేవు వినాయక స్వామి ఆలయం,దుర్గమ్మ తాడి ఆలయం నుండి నిర్వహించారు. అత్తిలి అంటేనే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అని నినాదాలు ఇచ్చారు. మహిళా భక్తులు,హనుమాన్ శక్తి జాగరణ సమితి సభ్యులు కాషాయ జెండాలను పట్టుకుని గ్రామం అంతట ఊరేగారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 113 మంది హాజరు

అత్తిలి,ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త )ఎస్వీఎస్ఎస్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తెలుగు, జి ఎఫ్ సి పరీక్షకు 123 మంది హాజరు కావాల్సి ఉండగా 113 మంది హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపర్నెంట్ డి .శ్రీనివాసన్,డిపార్ట్మెంట్ ఆఫీసర్ వై శ్రీనివాసరావు తెలిపారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని తెలిపారు. ఈ కళాశాలలో అత్తిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ జూనియర్ కళాశాల, మంచిలి ఒకేషనల్ కళాశాల, ఆరవల్లి హైస్కూల్ ప్లస్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

కామవరపుకోట, ఫిబ్రవరి 24(ప్రభాత వార్త): స్థానిక శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిశాయి. చీఫ్ సూపరింటెండెంట్ వి. ఆంజనేయులు మాట్లాడుతూ..మంగళవారం జరిగిన తెలుగు, సంస్కృతం మరియు వొకేషనల్ జనరల్ ఫౌండేషన్ కోర్సు పరీక్షలకు మొత్తం 216 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, వారిలో 210 మంది హాజరయ్యారని, ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు. నిబంధనల మేరకు పరీక్షా కేంద్రం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించామని ఆయన వెల్లడించారు.

# ప్రకాశంచౌక్ లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

భీమవరం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే సెంటర్ అయిన ప్రకాశం చౌక్ లో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించకుండా, వేగంగా వెళ్లే వాహనాలు, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర అనుమానిత తనిఖీలు జరిపారు. నిబంధనలు పాటించకుంటే జరిమానాలు చట్ట ప్రకారం శిక్షలు లైసెన్స్ రద్దు తదితర చర్యలు తీసుకోబడతాయని వాహన చోదకులకు హెచ్చరికలు చేశారు. ఈ తనిఖీలు స్పెషల్ డ్రైవ్ ఏమీ కాదని రోజువారి చర్యలలో భాగమేనని ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ కోనేటిరావు తెలిపారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ సిహెచ్ నాగరాజు, ఎం వాసు పాల్గొన్నారు.




## శ్రీవీరాంజనేయ స్వామివారి అన్న సమారాధన



భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : భీమవరం మండలం రాయలం గ్రామంలో శ్రీవీరాంజనేయ స్వామి వారి 8వ వార్షిక మహోత్సవంలో భాగంగా అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ కోళ్ల రామచంద్రరావు, వెంకటేశ్వరీ దంపతులచే శ్రీవీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహా నివేదన చేసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నిదానల కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, సాంప్రదాయ బద్ధంగా ప్రతి ఏడాది రెండురోజులపాటు వార్షిక వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం 3 వేల మంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## తీరం సమస్యలపై కలెక్టర్ ను కలిసిన రామరాజు



నరసాపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మంగళవారం ఉదయం భీమవరం పట్టణంలో, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగారాణి ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలను నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పి రామరాజు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, నర్సాపురం నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు , ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ నర్సాపురం మండల పార్టీ అధ్యక్షులు వాతడి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం తన భర్త కుటుంబ సభ్యులపై కేసు

అత్తిలి ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) అదనపు కట్నం తేవాలంటే వేధిస్తున్న భర్త, అత్త, ఆడపడుచులపై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ పి ప్రేమ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మొయ్యేరు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి మధుకు బల్లిపాడు గ్రామానికి చెందిన శివ తో ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహం అయిన నెల రోజులకే భర్త కువైట్ వెళ్ళిపోయాడు. భార్యను కూడా కువైట్ తీసుకెళ్తానని చెప్పి తీసుకెళ్లలేదన్నారు. మధు అత్తవారింట ఉండడంతో అత్త నాగమణి,ఆడపడుచులు ఊరదళ్ళ సత్యవతి,తిరుమల శెట్టి దేవి మధును శారీరకంగాను,మానసికంగానూ వేధిస్తున్నారని తెలిపారు. కువైట్ నుంచి వచ్చిన భర్త శివ సైతం భార్యను శారీరకంగాను,మానసికంగా వేధిస్తూ అదనపు కట్నం కోసం పుట్టింటికి పంపినట్లు తెలిపారు. భార్య మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమ రాజు తెలిపారు.

## శర వేగంగా జరుగుతున్న సత్యనారాయణ స్వామి దేవాలయం పునః నిర్మాణం



చాట్రాయి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : మండలంలోని చనుబండ గ్రామంలో శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వారి దేవాలయం పునః నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్ళ క్రితం చనుబండ సెంటర్ లో నిర్మాణం చేయగా శిథిలావస్థకు చేరగా పునః నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు జల్లేపల్లి సుబ్బారావు, పరమేశ్వరరావులు శ్రీకారం చుట్టగా దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడ సత్యనారాయణ స్వామి దేవాలయం లేకపోవడంతో ప్రతి ఏడాది ఈ ఆలయంలో భక్తులు విరివిగా తరలివచ్చి సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం అనువాయితీగా వస్తోంది. ఆలయ నిర్మాణం పూర్తి అవుతున్నందున త్వరలోనే ప్రతిష్ఠా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు జల్లేపల్లి పరమేశ్వరరావు తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో

### ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ స్కిల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్.



నరసాపురం రూరల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలోని స్థానిక స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఇండో–యూరో సింక్రొనైజేషన్ ఆధ్వర్యంలో "ఎంటర్‌ప్రెన్యూర్షిప్–కమ్–స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్" (E-SDP) ప్రారంభమైంది. ప్రారంభమైన 14 రోజుల డేటా సైన్స్ శిక్షణా సదస్సులో మొదటి రోజున విద్యార్థులకు డేటా సైన్స్ పరిచయం, ఎక్సెల్ బేసిక్స్ మరియు పైవోట్ టేబుల్స్ వంటి అంశాలపై రిసోర్స్ పర్సన్ కొప్పర్తి వంశీ మణి తేజ హ్యాండ్సన్ శిక్షణ ఇచ్చారు. రాబోయే రోజుల్లో వీరికి స్టాటిస్టిక్స్, పైథాన్ , మరియు ఆర్ ప్రోగ్రామింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె. వి. సత్యనారాయణ, ట్రెజరర్ కె. వేంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా. ఎస్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ. గోపిచంద్, ఏఐ అండ్ ఎమ్ ఎల్ విభాగాధిపతి డా. బొమ్మ రామ కృష్ణ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



నరసాపురం అంబేద్కర్ సెంటర్లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీరుని ఎండ కొడుతూ జిల్లా అధ్యక్షురాలు గన్నబత్తుల సత్యవతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.
నరసాపురం ప్రభాతవార్త :

## అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 65 కు పెంచాలి



భీమవరం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :పోలవరం జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి డైట్ కళాశాలలో బోధన మరియు బోధనేతర పోస్టులు మంజూరు చేసి ఆ కళాశాలలో పనిచేసే సిబ్బందికి జీతాల ఇబ్బందులు తొలగిం చాలని మంగళవారం శాసన మండలి లో జరిగిన ప్రశ్నోత్తరాలలో పి డి ఎఫ్ ఎం ఎల్ సి బొర్రా గోపి మూర్తి విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ ని కోరారు. స్పెషల్ మెన్షన్ లో ప్రభుత్వ జూనియర్,డిగ్రీ, పాలిటెక్నిక్ మరియు వివిధ యూనివర్సిటీ లలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అధ్యాప కులు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీ కరించాలని కాంట్రాక్ట్ లెక్చరర్ల పదవీ విర మణ వయస్సును 62 సంవత్సరాల కు అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయ సును 65 సంవత్సరాలకు పెంచాలని రెగ్యులర్ నియామకాల వలన డిస్టర్బ్ అయిన కాంట్రాక్ట్ పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అదేవిధంగా జూనియర్ కళాశాలలో పని చేస్తున్నటు వంటి అతిథి అధ్యాపకులు మాదిరిగానే డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకు లకు కూడా వారి జీతం పెంచాలని ఈ ఇరు వురికి గంటల ప్రాతిపదికన కాకుండా కన్సాలిడేటెడ్ పే ఇస్తూ ప్రతి ఒకటో తారీ ఖున జీతాలు చెల్లించాలని అదేవిధంగా ఎయిడెడ్ కళాశాలల్లో పని చేస్తున్న అన్ ఎయిడెడ్ సిబ్బంది తమను రెగ్యులర్ చెయ్యాలని హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అదే కోర్టు కేసులో ఉన్న డిగ్రీ ఎయిడెడ్ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులను కూడా రెగ్యులర్ చెయ్యాలని అదే అర్హతలు ఉండి కోర్టుకి వెళ్లని వారిని కూడా రెగ్యులర్ చెయ్యాలని మిగిలిన వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని పిడిఎఫ్ ఎంఎల్ సి బొర్రా గోపీ మూర్తి ప్రభుత్వాని కోరారు

## బుట్టాయిగూడెం తాహసిల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

### భూపతిరాజు రవీంద్రరాజు



పెనుమంట్ర, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :బుట్టాయిగూడెం జి జెన్నిఫర్ మృతికి మండల తాసిల్దార్ పీవీ చలపతిరావు చలపతిరావుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జేఏసీ చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు డిమాండ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న వీఆర్ఏ, వీఆర్వో, పెరిగిపోయాయి అన్నారు. రెడ్డి గణపవరం వీఆర్వో లో చూపించుకోవడానికి సెలవు ఇవ్వకుండా అన్ని మానసికంగా వేధించడంతో విఆర్ఓ జి జెన్నిఫర్ బుట్టాయిగూడెం మండల వీఆర్వోలు బుట్టాయిగూడెం మండలం గణపవరం గ్రామ రెవెన్యూ అధికారి వేధింపులే కారణమని, తక్షణం తాహసిల్దార్ ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ చేశారు. మంగళవారం ఒక ప్రకటనలో ఆయన సర్వేర్లు, రెవిన్యూ సిబ్బందిపై అధికారుల ఒత్తిడిలు జెన్నిఫర్ అనారోగ్యంతో బాధపడుతున్న హాస్పిటల్ పనులు ఒకేసారి చేయాలని ఒత్తిడి చేయడం, అనారోగ్యంతో మృతి చెందారని అన్నారు. తాహ సిల్దార్ చలపతిరావును బదిలీ చేయాలని, ఏలూరు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ అనేకసార్లు రెవిన్యూ మంత్రికి, రాష్ట్ర, జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి సమస్యలు గురించి పని ఒత్తిడి గురించి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 16వ తేదీ నుండి 19 తేదీ వరకు తాహసిల్దార్ కార్యాలయల వద్ద లంచ్ అవర్ లో నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందని అన్నారు. గ్రామ రెవిన్యూ అధికారులు పని ఒత్తిడితో బలైపోతూ ఉంటే చూస్తూ ఊరుకోలేమని అవసరమైతే ఏ క్షణమైనా ఏ నిర్ణయమైనా తీసుకోవడానికి కూడా వెనుకాడమని భూపతిరాజు రవీంద్రరాజు హెచ్చరించారు.

## డీఎస్ఎస్ ఆధ్వర్యంలో ద్వారకాతిరుమలలో

### మెగా షటిల్ టోర్నమెంట్ విజయవంతం

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో ద్వారకా స్పోర్ట్స్ స్టార్స్ (డీఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా షటిల్ టోర్నమెంట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగిన ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పోస్టర్ ఆవిష్కరించి ప్రారంభించారు. 23వ తేదీన సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లతో టోర్నమెంట్‌కు ముగింపు పలికారు. మొత్తం 160కు పైగా జట్లు పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పోటీల నిర్వహణకు పలువురు దాతలు ఆర్థిక సహకారం అందించారు. టిడిపి యువ నాయకుడు ఓం ప్రకాష్ రూ. 1 లక్ష, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రూపేష్ కుమార్, నాయకులు గువ్వల మావుళ్ళరావు, గోరింట్ల చంద్రం సంయుక్తంగా రూ. 50 వేలు, మలిపెద్ది రాజేంద్ర రూ. 25 వేలు, మహంకాళి గంగాధర్ రూ. 10 వేలు, ఇమ్మడి శ్రీనివాస్ రూ. 10 వేలు అందజేశారు. ఇతరులు కూడా క్రీడాకారుల వసతి, నిర్వహణ ఖర్చులకు సహకరించినట్లు డీఎస్ఎస్ కమిటీ పేర్కొంది. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడలు మానసిక ప్రశాంతతను అందిస్తాయని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు. పోటీల నిర్వహణపై క్రీడాకారులు సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి, రిసీవింగ్, ఆతిథ్యం, ఎంపైరింగ్ నిర్ణయాలు పారదర్శకంగా జరిగాయని అభినందించారు. డబుల్స్ విభాగంలో కాకినాడకు చెందిన ప్రవీణ్––నాని జట్టు మొదటి బహుమతిని గెలుచుకోగా, సింగిల్స్ విభాగంలో భీమవరానికి చెందిన విజయ్ విజేతగా నిలిచారు. ఈ పోటీలకు పట్టణ కూటమి నాయకులు కూడా హాజరయ్యారు. టిడిపి తరఫున పి. శేషుబాబు, జనసేన పార్టీ నుంచి కే. అంజిబాబు, బిజెపి నుంచి ఎం. మాణిక్యాలరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జగదంబ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

జీలుగుమిల్లి, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసియున్న శ్రీ జగదాంబ అమ్మవారి 69వ వార్షికోత్సవ సంబరాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో ఆలయం ఉందని, ఈ ఆలయాన్ని భక్తుల మనోభావాలు ప్రతిబింబించేలా మరోచోట జాతీయ రహదారి పక్కనే నిర్మించి అందరి మన్ననలు పొందుతామన్నారు. అదేవిధంగా ఆరు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ నిర్వహించనుంది. ప్రతిరోజు సాయంత్రం ఉత్సవాలు సందర్భంగా వివిధ సాంస్కృతి



కార్యక్రమాలతో పాటు, వినోదాత్మక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ ఆరు రోజులపాటు అమ్మవారికి సుప్రభాత సేవ, కుంకుమ పూజలు ఆలయ కమిటీ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సుంకపల్లి సాయి కృష్ణ, పసుపులేటి రాము, నాలి శ్రీను, ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులుగా రెడ్డి రాధికాలి

కైకలూరు ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) : బిజెపి ఏలూరు జిల్లా ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామానికి చెందిన రెడ్డి రాధిక ను నియమించినట్లు జిల్లా ఓబీసీ అధ్యక్షులు అగ్రహారపు వెంకటేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.గతంలో జిల్లా మహిళా మోర్చాఉపాధ్యక్షురాలుగా,ముదినేపల్లి మండల మహిళా కార్యదర్శిగా,మండల సభ్యత్వ ప్రముఖ్ గా, 11 సంవత్సరాల మోదీ సుపరిపాలన నూజివీడు నియోజకవర్గ ఇంఛార్జ్ గా, పని చేసియున్నారు. ఆమె పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అగ్రహారపు వెంకటేశ్వరరావు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షురాలు గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా బీజేపీ నాయకులు, కైకలూరు నియోజకవర్గ కూటమి నాయకులు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రాధిక మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించటంలో సహకరించిన గౌరవ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ , జోనల్ ఇంచార్జ్ బాలకృష్ణ, జిల్లా ఇంచార్జ్ కొండపల్లి రామకృష్ణ మరియు ఓ.బి.సి.మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీ అగ్రహారపు వేంకటేశ్వర రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్లకు ధన్యవాదములు తెలియజేస్తూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు, వెనుక బడిన వర్గాల హక్కుల పరిరక్షణ మరియు స్థిరమైన అభ్యున్నతికి , మహిళా సంక్షేమం మరియు మహిళా సాధికారతకు కట్టుబడి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.



## రైతులకు అందుబాటులో వ్యవసాయ శాఖ యాప్

ఆగిరిపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :మండల పరిధిలోని అడవినెక్కలం, కనసానపల్లి గ్రామములలో మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యములో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారిణి ఆర్ హేమ పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలను వినియోగించుకొనుటకు వ్యవసాయ శాఖ యాప్ ను అందుబాటులోనికి తెచ్చినట్లు తెలియచేసారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి యూబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ అనే పేరుతొ రైతులు డౌన్లోడ్ చేసుకొని డ్రోన్ సేవలను వినియోగించుకోవచ్చు అని అన్నారు. ఈ యాప్ ద్వారా ఎవరి ప్రాంతం లో వారే అనేక సేవలను సులభంగా పొందవచ్చునని. డ్రోన్ ద్వారా పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు పొలానికి చల్లుకోవచ్చును. డ్రోన్ వలన సమయం కూలీ ల ఆదా చేసుకోవచ్చన్నారు మామిడి తోటలకు సంబంధించి మామిడికాయ కవర్లకు సబ్సిడీ ఉందని తెలిపారు. ఐదు ఎకరాలకు 30,000 కవర్లు ఇస్తామని, ఖర్చు 60000 అవుతుందని, వీటికి రాయితీ 30 వేల రూపాయలు వస్తుందని తెలిపారు. కూరగాయ శాశ్వత పందిర్లు ఎకరాకు, లక్ష రూపాయలు రాయితీ ఉందని తెలిపారు. కనసనపల్లి, అడవినెక్కలంలో ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయాధికారి జె. భవాని గ్రామ ఉద్యాన సహాయకులు మరియు గ్రామ రైతులు తదితరులుపాల్గొన్నారు.

## నూజివీడు ట్రిబుల్ ఐటీ లో "లింగ్విస్టిక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్" కార్యశాల

నూజివీడు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ట్రిబుల్ ఐటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో 2 రోజుల కార్యశాల జరగనుంది. లింగ్విస్టిక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ అనే అంశంపై ఫిబ్రవరి 25,26 తేదీ లలో నిర్వహించే ఈ వర్క్ షాప్ ద్వారా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, కథలు రాయడం, అనువాదం చేయడం లాంటి పనుల్ని చాలా సులభంగా చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి , తెలుగు ఆచార్యులు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, రహిమునిద్దీన్ డైరెక్టర్, గ్నోరెక్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ , ప్రత్యక్ష ప్రసంగాలు ఇవ్వనున్నారు. డా. తొట్టెంపూడి గణేష్ ఆచార్యులు, హెడెల్బర్గ్ యూనివర్సిటీ, జర్మనీ , డా. ఎర్రా చిరంజీవి అసిస్టెంట్ ప్రొఫెసర్, సి.ఎస్.ఈ డిపార్ట్మెంట్, ఐఐఐటీ హైదరాబాద్ ఆన్లైన్ ద్వారా ప్రసంగించనున్నారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, అకడమిక్ డీన్ డా. సాదు చిరంజీవి, పరిపాలనాధికారి డా. బి. లక్ష్మణరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. ఈ రెండు రోజుల కార్యశాలకు తెలుగుశాఖ విభాగాధిపతి డా. ఉడుము ఝాన్సీ కన్వీనరుగా, డా. శ్రీహరి, డా. సీతాపతిరావు, డా. లక్ష్మణరావు కో–కన్వీనర్లుగా వ్యవహరిస్తారు.